RNI NO.APTEL / 2013 /50370




తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 11.06.2024 | సంపుటి : 10 సంచిక : 332 | పేజీలు : 12 వెల: రూ. 4/-
Follow :




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




# సర్కారు బడుల దశ,దిశ మారుస్తాం

## రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తాం • త్వరలోనే విద్యాకమిషన్

**ఏకోపాధ్యాయ పాఠశాలను మూసివేయం • రూ.2 వేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ**

- మెగా డీఎస్సీతో టీచర్ల నియామక ప్రక్రియ
- ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను ప్రోత్సహించాలి
- ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాల నుంచి వచ్చినవారే
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభాపురస్కారాల ప్రధానోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- టెన్త్‌లో పది గ్రేడ్ సాధించిన విద్యార్థులకు సన్మానం

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రతీ గ్రామం, ప్రతీ తండాకు విద్యను అందించేలా తమ ప్రభుత్వం ముం దుకెళ్తుందని సీఎంరేవంత్‌రెడ్డి ఆద్ఘాటించారు. శిథిలావస్థకు చేరిన అన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలను పునర్నిర్మిం చేందుకు రూ. 2వేల కోట్లతో పనులు ప్రారంభించామని వెల్లడించారు. విద్యార్థులను బడిలో చేర్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం నిర్వహిస్తోందని ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించామని తెలిపారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులు రావట్లేదని సింగిల్ టీచర్ ఉన్న పాఠశాలలను మూసివేయొద్దని సంబంధిత అధికారులను

మిగతా 2లో..

## విభజన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**తెలంగాణ, ఆంధ్రా కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు**

**హైదరాబాద్(జనంసాక్షి):** కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేసిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్(ట్విటర్) వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ నుంచి మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్న రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస్‌వర్మకు అభినందనలు తెలియజేశారు. విభజన చట్టం అమలు, కేంద్రం నుంచి ఇరు రాష్ట్రాలకు రావాల్సిన నిధుల

మిగతా 10లో..



# కీలకశాఖలు భాజపా నేతలకు.. కొసరు శాఖలు మిత్రపక్షాలకు

## కేంద్రమంత్రులకు శాఖల కేటాయింపు • పాతవారికి తిరిగి అవే శాఖలు

**హోంమంత్రిగా అమిత్‌షా.. రాజ్‌నాథ్‌కు రక్షణశాఖ.. నిర్మలకు ఆర్థికం.. జైశంకర్‌కు విదేశాంగ శాఖ**

**నితిన్ గడ్కరీకి రోడ్డురవాణా...అశ్వినీ వైష్ణవ్‌కు రైల్వే.. రామ్మోహన్ నాయుడుకు పౌరవిమానయానం**

**కిషన్‌రెడ్డికి గనుల శాఖ..బండికి సంజయ్‌కు హోం శాఖ సహాయం కేటాయింపు**

**దక్షిణాది మంత్రులకు అప్రధాన శాఖలు... ఉత్తరాది వారికే పెద్దపీట వేసిన ప్రధాని నరేంద్ర మోడీ**



- బాధ్యతలు స్వీకరించిన ప్రధాని మోడీ
- స్వాగతించిన కార్యాలయ సిబ్బంది
- పీఎం కిసాన్ నిధి విడుదల దస్త్రంపై తొలిసంతకం
- రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామన్న ప్రధాని

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ప్రధాన పోర్టుఫోలియోలను ప్రధాని బిజెపి నేతలకే కేటాయించారు. దక్షిణాది రాష్ట్రాలకు అప్రధాన కేటాయింపులు చేశారు. కేవలం ఉత్తరాది వారికే ప్రధాన శాఖలు కేటాయించడం గమనించవచ్చు. అలాగే పాతవారికి పాతశాఖలనే కేటాయించడం విశేషం. అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, నితన్ గడ్కరీలకు గతంలో

మిగతా 2లో..



## పేదలకు పెద్దపీట

**వారికోసం 3కోట్ల ఇళ్ల నిర్మాణం.. తొలి కేబినేట్‌లో ప్రధాని మోడీ నిర్ణయం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ ప్రభుత్వం పేదల కోసం 3 కోట్ల ఇళ్లను నిర్మించనున్నది. ప్రధాని మోదీ నివాసంలో సోమవారం సాయంత్రం జరిగిన తొలి కేబినెట్ సమావేశంలో ఈ మేరకు తొలి నిర్ణయం తీసుకున్నది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గ్రామీణ, పట్టణాల్లో మరో

మిగతా 2లో..

## తెలంగాణ భాజపా అధ్యక్షుడిగా ఈటల?

**కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు కేంద్ర మంత్రివర్గంలో స్థానం దక్కడంతో అవకాశం**



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ కు చెందిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు కేంద్ర మంత్రివర్గంలో స్థానం దక్కడంతో రాష్ట్ర పార్టీలో కూడా భాజపా జాతీయ నాయకత్వం కీలక మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. కిషన్‌రెడ్డి ఇప్పటికే రాష్ట్రఅధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. భాజ పాలో ఒకరికి రెండు పదవులు అనే ది చాలా తక్కువ సందర్భాల్లోనే ఉం టుందని, కిషన్‌రెడ్డి స్థానంలో పార్టీకి కొత్త అధ్యక్షుడిని నియమించవచ్చని తెలుస్తోంది. ఈ పదవిలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను నియమించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కొత్త పేర్లు కూడా పరిశీలించే వీలుందని పలువురు నేతలు విశ్లేషిస్తున్నారు. బండి సంజయ్ ఇప్పటికే జాతీయ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తుండటం.. తాజాగా కేంద్ర మంత్రి

మిగతా 2లో..

# రుణమాఫీ దిశగా రాష్ట్ర సర్కారు

- పథకంపై సీఎం రేవంత్ సమీక్ష
- విధివిధానాలు రూపొందించాలి
- ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం

**హైదరాబాద్(జనంసాక్షి):** పంట రుణమాఫీకి విధి విధానాలు రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆగస్టు 15వ తేదీ లోపు రుణమాఫీ చేసి తీరాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. పూర్తి వివారలు సేకరించి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పంట రుణమాఫీ, ఇతర అంశాలపై వ్యవసాయ, సహకార శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖా అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను

మిగతా 2లో..




## నితీశ్, బాబులను రెచ్చగొడుతున్న ఇండియాకూటమి

**బీజేపీలో సంస్థాగతంగా కీలక మార్పులు జరగబోతున్నాయి : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** బీజేపీలో సంస్థాగతంగా కీలక మార్పులు జరగబోతున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇంతకాలం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డాను మంత్రివర్గంలోకి తీసుకోవటంతో ఆయన స్థానంలో మరొకరిని తీసుకుంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాఖకూ కొత్త సారథి నియామకం జరగబోతుందన్నారు. మంత్రివర్గ ప్రమాణస్వీకారం పూర్తయిన నేపథ్యంలో పార్టీ సంస్థాగత మార్పులపై త్వరలోనే కసరత్తు చేసి కొత్తవారిని నియమిస్తారని స్పష్టం చేశారు. ఇండియా కూటమిది దివాళాకోరు రాజకీయమని విమర్శించారు. ప్రధాని ప్రమాణస్వీకారానికి ప్రతిపక్షం రాకపోవడం ఇదే మొదటిసారి అన్నారు. చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్‌ను ఇండియా కూటమి రెచ్చగొడు తుందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికలకు ముందే చంద్రబాబు,

మిగతా 10లో..



## రాష్ట్రమంతటా విస్తరించిన నైరుతి రుతుపవనాలు

**తెలంగాణలో పలు జిల్లాల్లో రానున్న రోజుల్లో భారీ వర్షాలు**

**హైదాబాద్(జనంసాక్షి):** తెలంగాణలోని పలు ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఉత్తర అరేబియా సముద్రం, మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాల్లో రుతుపవనాలు విస్తరించనున్నాయి. నాసిక్, నిజామాబాద్, సుకుమా, విజయనగరం, ఇస్లాంపూర్ వరకు విస్తరించనున్నాయి రుతుపవనాలు. నైరుతి రుతుపవనాల విస్తరణ నేపథ్యంలో తెలంగాణలో రానున్న మూడు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురు గాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నల్లగొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే దేశవ్యాప్తంగా నైరుతి

మిగతా 2లో..

## ప్రజ్వల్ రేవణ్ణ కస్టడీ 24 వరకు పొడిగింపు

**బెంగళూరు(జనంసాక్షి):** రేవణ్ణ లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్ణాటక హసన్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణ కస్టడీని పొడిగించారు. ఇతన్ని మే 31న కర్ణాటక పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసును కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందానికి అప్పగించింది. అయితే ఈ కేసులో బెంగళూరు ప్రజ్వల్ రేవణ్ణకి కస్టడీని పొడిగించింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి సోమవారం బెంగళూరు కోర్టు ప్రజ్వల్‌కి జ్యుడిషియల్ కస్టడీ 24 వరకూ పొడిగిస్తూ సోమవారం తీర్పు ఇచ్చింది. అయితే ఈ కేసులో

మిగతా 2లో..



## గొర్రెల పంపిణీ స్కామ్‌లో ఏసీబీ దూకుడు

**కస్టడీలోకి మాజీ ఎండి, తలసాని ఓఎస్డీలు**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో గొర్రెల స్కామ్ దర్యాప్తులో ఏసీబీ అధికారులుదూకుడు పెంచారు. నిందితులను ఏసీబీ కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. సోమవారం మాజీ పశు సంవర్ధక శాఖ ఎండీ రాంచందర్ నాయక్, తలసాని ఓఎస్డీ కళ్యాణ్‌లను కస్టడీకి తీసుకున్నారు. కాగా జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న పశు సంవర్ధక శాఖ మాజీ ఎండీ రామ్ చందర్ నాయక్.. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఓఎస్డీ కళ్యాణ్ కుమార్‌లను మూడు రోజులపాటు ఏసీబీ కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో ఏసీబీ అధికారులు సోమవారం నుంచి మూడు రోజుల పాటు రామ్ చందర్ నాయక్, కళ్యాణ్‌లను కస్టడీ విచారణ చేయనున్నారు. గొర్రెల స్కామ్‌లో ఇప్పటికే

మిగతా 2లో..

## సిక్కిం సీఎంగా తమాంగ్ ప్రమాణం



**గ్యాంగ్‌టెక్(జనంసాక్షి):** సిక్కిం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రేమ సింగ్ తమాంగ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజధాని గంగ్‌టాక్‌లోని పల్జోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో తమాంగ్ చేత ఆ రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ ప్రసాద్ ఆచార్య ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. దీంతో


మిగతా 2లో..

**కాళేశ్వరంపై పూర్తి నిర్ధారణకు వచ్చాకే**

# నివేదిక ఇస్తాం

**పలువురికి నోటీసులు ఇచ్చిన చంద్ర ఘోష్ కమిటీ**

**విచారణకు రావాలని నిర్మాణ సంస్థలకు ఆదేశాలు**



**హైదరాబాద్(జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై చంద్ర ఘోష్ కమిటీ విచారణ చేపట్టింది. తాజాగా ఈ విచారణను వేగవంతం చేసింది. ప్రాజెక్టును ఇప్పటికే చంద్ర ఘోష్ కమిటీ సందర్శించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పలు కీలక విషయాలపై ఈ కమిటీ దృష్టి సారించింది. కమిటీకి ఈ ప్రాజెక్టుపై పలు ఫిర్యాదులు అందడంతో విచారణను ముమ్మరం చేసింది, విచారణకు సంబంధించిన పలు విషయాలనుసోమవారం మీడియాకు కాళేశ్వరం కమిషన్ చీఫ్ చంద్ర ఘోష్ వెల్లడించారు. విచారణ వేగవంతం చేసినట్లు తెలిపారు. సోమవారం 7 మందికి విచారణకు రావాలని నోటీసులు ఇచ్చామని అన్నారు. మంగళవారం 18 మంది విచారణకు రావాలని నోటీసులు ఇచ్చామని చెప్పారు. మొన్నటి వరకు తెలంగాణలో ఎలక్షన్ కోడ్ ఉందని.. అందుకే కొంత ఆలస్యం అవుతుందని అన్నారు. అన్ని విషయాలు రానున్న రోజుల్లో బయటకు వస్తాయని స్పష్టం చేశారు. విచారణకు వచ్చే అధికారులకు నోటీస్ ఇచ్చామన్నారు. ప్రాజెక్ట్ అవకతవకలపై 54 ఫిర్యాదులు

మిగతా 2లో..

## ప్రాంగణానికి వెళితే
# బతుకు 'బస్టాండే'

- ఖమ్మం కొత్త బస్టాండ్ లో రెచ్చిపోతున్న దొంగలు
- చేష్టలుడిగి చూస్తున్న పోలీసులు, ఆర్టీసీ అధికారులు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూన్ 10 (జనం సాక్షి) :** ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం, సుఖవంతం, శుభప్రదం... అబ్బా..! ఈ కొటేషన్ చూస్తే ఎవరికైనా భలే అనిపిస్తుంది కదూ... ఇది ఆర్టీసీ నిత్యం చెప్పే నీతి సూక్తి... అయితే ఖమ్మం కొత్త బస్టాండ్ లో మాత్రం ఇది ఎంత మాత్రం ఆచరణ దాల్చడం లేదు. ఎంతో నమ్మకంతో ఆర్టీసీలో ప్రయాణం చేసేందుకు ఖమ్మం కొత్త బస్టాండుకు చేరుకున్న ప్రయాణికులకు చేదు అనుభవం ఎదురవుతుంది. ఇటీవల బస్టాండ్ ప్రాంగణంలో జరుగుతున్న వరుస దొంగతనాలు దీనికి అద్దం పడుతున్నాయి. ఖమ్మం కొత్త బస్టాండ్ అంటే నిత్యం వేలాదిమంది ప్రయాణికులు రాకపోకలు సాగించే రద్దీ ప్రాంతం. ఇలాంటి రద్దీ ప్రాంతంలో ఆర్టీసీ అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో పనిచేసి దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉంది. అయితే ఇక్కడ పనిచేసే కొంతమంది సిబ్బంది ఇందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. విధులను కూడా ఏదో మొక్కుబడిగా వెలగబెడుతూ ప్రతినెల జీతాలు తీసుకుంటున్నారే తప్ప ప్రయాణికుల రక్షణ పై ఎంతమాత్రం దృష్టి సారించడం లేదని ఈ వరుస దొంగతనాలు తెలియజేస్తున్నాయి. సోమవారం ఉదయం ఒక మహిళా ప్రయాణికురాలు ప్రయాణ ప్రాంగణంలో సుమారు ఆరు లక్షల విలువైన బంగారం పోగొట్టుకుంది. ఆ సమయంలో ఆర్టీసీ సిబ్బంది, అక్కడ పనిచేసే పోలీసు సిబ్బంది ఏం చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ఒక మధ్య తరగతి కుటుంబానికి ఈ దొంగతనం జరగడం జీవితాన్ని కోల్పోయినంత విలువ. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఈ ప్రయాణ ప్రాంగణంలో గతంలోనూ అనేక దొంగతనాలు జరిగాయి. అయినప్పటికీ పోలీసులు పటిష్ట నిఘాను ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని చెప్పవచ్చు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆర్టీసీ పై ప్రజలకు ఉన్న నమ్మకం మరింత సన్నగిల్లే అవకాశం ఉంది. దీనిపై ఆర్టీసీ అధికారులు, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేసే ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## తెలంగాణ రాష్ట్రంలో
# రైతు భరోసా అమలు చేయాలి

- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ.విజయరాఘవన్




**హైదరాబాద్, జూన్ 10 (జనంసాక్షి) :** తెలంగాణలో రైతు భరోసా అమలు చేయాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ.విజయరాఘవన్ డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం సోమవారం టి.జ్యోతి అధ్యక్షతన జరిగింది. పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ విజయరాఘవన్, బివి రాఘవులు పాల్గొని, పార్లమెంట్ ఎన్నికలు, దేశ రాజకీయ పరిణామాలు వివరించారు. సమావేశం క్రింది తీర్మానం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ ప్రకారం కౌలు రైతులకు ఈ వానాకాలం నుండే రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 20లక్షల మందికి పైగా కౌలు రైతులు 30 శాతానికి పైగా వ్యవసాయం చేస్తున్నారని, రైతుల ఆత్మహత్యల్లో సగం మంది కౌలు రైతులేనని, రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో పంటల బీమా సౌకర్యం లేదని, ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లించేవిధంగా పంటల బీమా అమలు చేయాలని కోరుతున్నదని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రు.2లక్షల వరకు రుణాన్ని ఏకకాలంలో మాఫీ చేయాలని, రుణమాఫీ వెంటనే అమలుచేయగలిగితే వానాకాలం సాగు పెట్టుబడికి రైతులకు ఉపయోగం జరుగుతుందని, లేనిఎడల రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకోవాల్సి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి. గత బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉద్యోగుల సప్లిమెంటరీ బిల్లులు, గ్రాట్యుటీ, ప్రభుత్వ జీవిత బీమా, జిపిఎఫ్, సరెండర్ లీవ్స్, కమ్యూటేషన్ వంటి బిల్లులు దీర్ఘకాలంగా పెండిరగ్‌లో ఉన్నాయని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు 6 నుండి 9నెలల వేతనం, మున్సిపల్ కార్మికులకు 3 నెలలు, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు 5 నెలల బకాయిలు, వైద్య రంగంలో 104 ఉద్యోగులకు 8 నెలల బకాయిలున్నాయని, షెడ్యూల్డ్ ఎంప్లాయిస్ పరిశ్రమల్లో పని చేసే కార్మికుల వేతనాల సమస్య తీవ్రంగా ఉందని, ప్రభుత్వం తక్షణమే వేతనాలు చెల్లించి, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనాల డ్రాఫ్ట్ జారీలో జరిగిన లోపాలను సరిదిద్ది, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలను సవరించాలని డిమాండ్ చేశారు.

## నీట్ యూజీ ఫలితాల అవకతవకలపై
# సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలి

- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్



**హైదరాబాద్, జూన్ 10 (జనంసాక్షి) :** వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యుజి ఫలితాల అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని, ఇంటర్మీడియట్ మార్కుల ఆధారితంగా వైద్య కళాశాలల్లో సీట్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్య నారాయణరెడ్డి భవన్ నుంచి వై జంక్షన్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, నీట్ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రస్తుతం ఎన్డీఏలో ప్రభుత్వం లో కీలకంగా ఉన్న చంద్రబాబు నాయుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో 1.40లక్షల మంది నీట్ పరీక్షను రాసి, ఉతీర్ణత పొందిన విద్యార్థుల పక్షాన నిలబడి, కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని వారు డిమాండ్ చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్లక్ష్యంతో విద్యా భవిష్యత్‌ను కోల్పోయే విద్యార్థులకు బాసటగా నిలబడి కేంద్ర ప్రభుత్వం నుండి వైదొలగాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ 720 మార్కులకు గానూ నీట్ యుజి పరీక్షను పెన్, పేపర్ విధానంలో నిర్వహించారని, ఈ పరీక్షలో నెగెటివ్ మార్కులు ఉన్నాయన్నారు ప్రతి ప్రశ్నకు సరైన సమాధానానికి నాలుగు మార్కులు, తప్పు సమాధానానికి ఒక నెగెటివ్ మార్కు ఉంటుందని, ఎవరైనా అన్ని ప్రశ్నలకు సరైన సమాధానం రాస్తే వారికి 720 మార్కులు వస్తాయని అన్నారు. ఎవరైనా ఒక ప్రశ్నను వదిలివేస్తే, 4 మార్కులు తగ్గి 716 మార్కులు వస్తాయి. ఎవరైనా ఒక ప్రశ్నకు తప్పుగా సమాధానం ఇస్తే అతనికి 4 మార్కులతో పాటు తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గి అంటే మొత్తం 5 మార్కులు తగ్గి 715 మార్కులు వస్తాయని, ఈసారీ నీట్ యూజీ పరీక్షలు కొంతమంది విద్యార్థులకు 718, 719 మార్కులు రావడం పట్ల అనేక సందేహాలు తమకు వ్యక్తమవుతున్నాయన్నారు. నీట్ యుజి పరీక్ష రాసిన విద్యార్థుల సందేహాలు ఎన్టిఎ నివృత్తి చేయాలని, అప్పుడే పరీక్ష పారదర్శకంగా జరిగినట్లుగా అందరూ భావిస్తారని వారు డిమాండ్ చేశారు. ఈ సారి నీట్ పరీక్షలో పేపర్ లీక్ అయ్యిందని, భారీ స్కామ్ జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ పరీక్షలో కొన్ని కేంద్రాలలో మాస్ కాపీయింగ్ జరిగినట్లు అనుమానం వ్యక్తం అయిందన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థలు నీట్ యుజి పరీక్షలో అవకతవకలకు పాల్పడినట్లు సందేహాలు వ్యక్తమవు తున్నాయన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, నిపుణులు డిమాండ్ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహ మూద్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్, కళ్యాణ్, అనీల్, షబీనా, పూజా, కిరణ్మయి,నేహా, ప్రమోద్, కిరణ్, తన్మయి, మురహరి తదితరులు పాల్గొన్నారు.

# భైరాన్‌పల్లిలో పురాతన శిలా విగ్రహం గుర్తింపు




**సిద్దిపేట, జూన్10 (జనంసాక్షి) :** దూల్మిట్ట మండలంలోని భైరాన్ పల్లిలో పురాతన శిల బయటపడింది. గ్రామంలోని పురాతన జైన ఆలయం ఆవరణలో గ్రామస్థులు ఈ శిలను గుర్తించారు. స్థానికంగా అంగడి వీరన్న శివాలయంగా పిలిచే ఈ ఆలయం ఆవరణలో ఇటీవలి వర్షాలకు చిన్న గుంత ఏర్పడింది. అందులో ఈ శిలను గుర్తించి బయటకు తీసినట్లు గ్రామస్థులు తెలిపారు. దీనిపై పురావస్తు శాఖకు సమాచారం ఇవ్వగా.. గ్రామానికి చేరుకున్న అధికారులు ఆ శిలను పరిశీలించి అది చాళుక్యుల కాలం నాటిదని వెల్లడించారు. పురావస్తు శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ తాజాగా బయటపడ్డ ఈ శిల జైన చౌముఖి శిల్పం అని, 5 అడుగుల ఎత్తుతో చెక్కారని చెప్పారు. నలువైపులా ఉన్న శిల్పాలు 24వ జైన తీర్థంకరుడు మహ వీరుడి ధ్యానం చేస్తున్న చిత్రాలని వివరించారు. గతంలో ఈ తరహా శిల్పాలను కొలనుపాక, వేములవాడలో గుర్తించామని చెప్పారు. జైనులు వీటిని 'సర్వతోభద్ర' అంటూ వ్యవహరిస్తారని తెలిపారు. ఈ శిల్పాలు లభించిన ప్రాంతాలు గతంలో జైనధర్మ కేంద్రాలుగా విరాజిల్లాయని వివరించారు. బౌద్ధుల తరహాలోనే జైనులు కూడా స్తూపాలు, చైత్యాలు నిర్మించుకునేవారని, గ్రామంలోని అంగడి వీరన్న శివాలయం ముందున్న శాసనాల ద్వారా తెలుస్తోందని శ్రీనివాస్ చెప్పారు.

# నాడు సాగర్‌జీ.. నేడు బండి సంజయ్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 10 (జనం సాక్షి) :** కరీంనగర్ పార్లమెంట్ ఎంపీగా 1999 లో గెలిచి వాజుపెయి ప్రభుత్వంలో నాడు చెన్నమనేని విద్యాసాగర్ రావు కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వహించగా, నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంత్రివర్గంలో ఆ అవకాశం బండి సంజయ్ కుమార్ కు దక్కింది. కేంద్ర మంత్రిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేసిన మంత్రులకు సోమవారం శాఖలను కేటాయించారు. కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా హెూం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు కేటాయించారు. 1999 లో కరీంనగర్ ఎంపీగా గెలిచిన చెన్నమనేని విధ్యాసాగర్ రావు 2004 వరకు కేంద్ర హెూం శాఖ సహాయమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. మోదీ నాయకత్వంలో బండి సంజయ్ కు కీలకమైన హెూం శాఖ సహాయ మంత్రి బాధ్యతలు కేటాయించడం పట్ల సంజయ్ అభిమానులు,భాజాపా నాయకులు సంబరాలు నిర్వహించుకున్నారు.

## భోజన కార్మికులకు గౌరవ వేతనం ఇవ్వాలి

**ఆదిలాబాద్, జూన్ 10 (జనంసాక్షి) :** మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రతినెల గౌరవ వేతనం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భోజన పథకం యూనియన్ జిల్లా కార్యదర్శి లింగాల చిన్నన్న అన్నారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో యూనియన్ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు యూనిఫామ్స్ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కోడి గుడ్లుకు ప్రత్యేక బ్జడెట్ కేటాయించాలన్నారు. సబ్సిడీపై వంటగ్యాస్‌ను సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల కార్మికులు పాల్గొన్నారు.

## తప్పుడు ధృవపత్రాలతో ప్లాట్ల కబ్జా

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాలనీవాసులు

**ఆదిలాబాద్, జూన్ 10 (జనంసాక్షి) :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కైలాష్ నగర్ 38వ వార్డులో సొసైటీకీ సంబంధించిన 8 ప్లాట్లలో 2 ప్లాట్లని తప్పుడు ధ్రువ పత్రాలతో కబ్జా చేసేందుకు యత్నిస్తున్న కబ్జాదారులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కాలనీ డెవలప్ మెంట్ కమిటీ అధ్యక్షుడు లోక ప్రవీన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు దుర్గం శేఖర్ కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ రాజర్షి షాను కలిసి వారు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ అక్కడే ఉన్న మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌ను పిలవగా.. ఆయనే కబ్జాదారులకు సహకరిస్తున్నట్లు కాలనీ వాసులు ఆరోపించారు. దీంతో మంగళవారం ఆర్డీఓ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ స్థలాన్ని సందర్శించి విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. కబ్జా చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. కాలనీ వాసులు ముత్యాల చిట్టీ బాబు, రాంకిషన్, రాంకుమార్, రాంరెడ్డి, కొండల్ రావ్, బాబురావు, రాకేష్, త్రినాధ్, ప్రవీణ్ అగర్వాల్ తదితరులు ఉన్నారు.

## 5కోట్ల భూమికి ఉద్యోగుల ఎసరు

- ప్రైవేట్ వ్యక్తులకు పట్టాలు చేసిన ఘనులు
- పోలీసులకు ఫిర్యాదుతో వెలుగులోకి ఘటన

**హైదరాబాద్, జూన్10 (జనంసాక్షి) :** మణికొండ పోకలవాడలో భారీ భూదందా వెలుగలోకి వచ్చింది. ధరణి పోర్టల్?లో గోల్మాల్ చేసి కోట్లు విలువ చేసే ల్యాండ్ ను కబ్జా చేశారు. కలెక్టర్లు ఎలక్షన్ హడావిడిలో ఉండగా ధరణిలో పాస్ బుక్కులు జారీ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇద్దరు కలెక్టర్ల సంతకాలతో పాస్ బుక్కులు జారీ అయ్యాయి. 5 ఎకరాలు ల్యాండ్ కోసం 3 కోట్లు డీల్ చేశారు. ఉద్యోగులు కొంత డబ్బు తీసుకున్న తర్వాత కలెక్టర్ల సంతకాలతో పాస్ బుక్కులు జారీ అయ్యాయి. బ్లాక్ లిస్టులో ఉన్న ల్యాండ్ కు పాసు బుక్కులు జారీ కావడంతో ఎమ్మార్వో కంగుతున్నారు. దీనిపై పోలీసులకు ఎమ్మార్వో ఫిర్యాదు చేయడంతో ఈ దందా వెలుగులోకి వచ్చింది. ఇద్దరు ధరణి ఉద్యోగులతో పాటు మరో 8 మందిని సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. అంతేకాకుండా ల్యాండ్ ను తమ పేరుపై రిజిస్టర్ చేసుకున్న ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉన్నతాధికారుల పాత్రపై సైబరాబాద్ పోలీసులు ఆరా తీస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల
# సంఖ్యను పెంచాలి



- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ బ్యూరో, జూన్ 10(జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి, బడుల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను ప్రజలకు తెలియజేసేందుకు ఉద్దేశించిన బడిబాట కార్యక్రమం పై రాసి, పాడిన పాటను కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గానుగపహాడ్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు రవీందర్, యశ్వంతాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు వసంత కలిసి ఈ పాట పాడి రికార్డింగ్ చేయించారని డీఈఓ రాము, కలెక్టర్ కు వివరించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వారిని అభినందిస్తూ ఈ పాటను బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో వినిపించాలని, విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వారి తల్లితండ్రులకు తెలియజేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ కార్యకర్త కుటుంబానికి 2లక్షల ఇన్సూరెన్స్


- కార్యకర్తలకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి




**సిద్దిపేట, జూన్ 10 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వారిని కడుపులో పెట్టుకొని చూస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మిరుదొడ్డి టౌన్‌కు చెందిన కాస కల్యాణ్ బీఆర్ఎస్‌లో కీలక కార్యకర్తగా పార్టీకి సేవలు అందిస్తూ ఇటీవలేరోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కల్యాణ్‌కు బీఆర్ఎస్ పార్టీలో పార్టీ సభ్యత్వం ఉండడంతో రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును సోమవారం ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకునేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. గ్రామాల్లోని ప్రజలు అధైర్య పడకుండా ఉంటూ పార్టీకి వెన్నుదన్నుగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్లు వల్లాల తస్యనారాయణ, నంట బాపురెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సల్లూరి మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాస కిష్టయ్య, కాస నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి తలసాని ఇంట్లో విషాదం

- అనారోగ్యంతో సోదరుడు శంకర్ యాదవ్ మృతి




**హైదరాబాద్, జూన్10 (జనంసాక్షి) :** మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంట్లో విషాదం నెలకొంది. తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు తలసాని శంకర్ యాదవ్ సోమవారం ఉదయం మృతి చెందారు. శంకర్ యాదవ్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆరోజు తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, తలసాని శంకర్ యాదవ్ మరణం పట్ల బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బోయిన్ పల్లి మార్కెట్ అధ్యక్షుడిగా శంకర్ యాదవ్ కూడా పని చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధువులు, స్నేహితులు ఆయనను పరామర్శిస్తున్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీలో కీలక నేత. సనత్ నగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గతంలో బిఆర్ఏ పార్టీలో రెండుసార్లు మంత్రిగా పనిచేశారు. 2014లో కెసిఆర్ తొలి మంత్రివర్గంలో పశు సంవర్ధక, మత్స్యశాఖ, డెయిరీ డెవలప్‌మెంట్, సినిమాటోగ్రఫీ శాఖల బాధ్యతలు నిర్వర్తించారు. రెండో మంత్రివర్గంలో మంత్రిగా కూడా పనిచేశారు. శ్రీనివాస్ యాదవ్ స్వర్ణను వివాహం చేసుకున్నారు. వీరికి కుమారుడు తలసాని సాయి కిరణ్ యాదవ్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గతంలో బోయిన్ పల్లి మార్కెట్ అధ్యక్షుడిగా తలసాని శంకర్ యాదవ్ పనిచేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
11 జూన్ 2024

# ధీర యోధుడు, దేశభక్తుడు కవి రామ్ ప్రసాద్ భిస్మిల్

*బ్రిటిష్ సామ్రాజ్యంపై విప్లవ శంఖం మోగించిన ధీరుడు. కలం, తుపాకీ, రెండింటిని ఆయుధాలుగా చేసుకొని దేశభక్తి కవితలు రాసి, ప్రజలను చైతన్యం చేసిన గాయకుడు, అమర గాథగా మారిన, స్వతంత్ర సమరయోధుడు, రాంప్రసాద్ బిస్మిల్. ధైర్యానికి నిబద్ధతికి మరియు త్యాగానికి ప్రతిరూపం.రామ్ ప్రసాద్ భిస్మిల్ 1897 జూన్ 11న ఉత్తర ప్రదేశ్ లోని షాజహాన్‌పూర్ లో జన్మించారు. భిస్మిల్ చిన్నతనంలోనే తల్లిని కోల్పోయి, తండ్రి శ్రద్ధలో పెరిగారు. ఆయన ఆర్య సమాజంలో చురుగ్గా పాల్గొన్నారు. అక్కడే దేశభక్తి, విప్లవ భావాలు ఆయనలో మొదలయ్యాయి.*




భారత స్వాతంత్ర్య పోరాటంలో భిస్మిల్ ఒక ముఖ్యమైన పాత్ర పోషించారు. 1918లో మణిపురీ కుట్ర, 1925లో కాకోరీ రైలు దోపిడీ వంటి పలు విప్లవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. "హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్" అనే విప్లవ సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారు. భిస్మిల్ ఒక ప్రముఖ కవి, రచయిత కూడా. "రామ్", "ఆగ్యాత్" అనే కలం పేర్లతో హిందీ, ఉర్దూ భాషల్లో దేశభక్తి కవితలు, విప్లవ గీతాలు రాశారు. "సర్ఫరోషీ కీ తమన్నా", "మేరా రంగ్ దే బసంతి చోళా" వంటి పాటలు ఈనాటికీ ప్రజలను స్ఫూర్తిపరుస్తూనే ఉన్నాయి. భారత స్వాతంత్ర పోరాటంలో ఒక ముఖ్యమైన విప్లవకారుడుగా గుర్తించబడ్డాడు. తన ధైర్యం త్యాగంతో భారత యువతకు స్ఫూర్తినిచ్చారు."షహీద్ బిస్మిల్"గా పిలువబడే భారతదేశంలోని అనేక ప్రదేశాలకు ఆయన పేరు పెట్టబడండి.1926లో కాకోరీ కుట్ర కేసులో భిస్మిల్ అరెస్ట్ అయ్యారు. ఆయనపై విచారణ జరిపి, ఉరిశిక్ష విధించారు. 1927 డిసెంబర్ 19న గోరఖ్‌పూర్ జైలులో ఆయన ఉరితీయబడ్డారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో రామ్ ప్రసాద్ భిస్మిల్ ఒక ధీర యోధుడు, దేశభక్త కవిగా గుర్తుంచుకోబడతారు. ఆయన జ్ఞాపకార్థం షాజహాన్‌పూర్ లో ఒక స్మారక చిహ్నం స్థాపించబడింది. భారతీయ యువతకు స్ఫూర్తిగా నిలచిన రాంప్రసాద్ బిస్మిల్ ఆయన త్యాగం ధైర్యం ఎప్పటికీ మర్చిపోలేనివి. నేటి యువత ఇలాంటి స్వాతంత్ర సమరయోధుల రచనలను అధ్యయనం చేస్తూ వారి జీవితాలను ఆదర్శంగా తీసుకుంటూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావలసిన అవసరము ఆవశ్యకత ఎంతైనా ఉంది

**(జూన్ 11 రాంప్రసాద్ బిస్మిల్ జయంతి సందర్భంగా)**



**పూసపాటి వేదాద్రి**
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

# సీఎస్‌డీఎస్ సర్వేలో రాహుల్ టాప్!

*మొన్న పార్లమెంట్ ఎన్నికల కన్నా ఒక ఆరునెలలు ముందు దాకా దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నంబర్ వన్ నేతగా ఉన్నారు. 2014 నుంచి మోడీకి తిరుగు లేదు!బీజేపీ వెనక్కు మోడీ పేరు ముందుకు అయిపోయింది. మోడీ ఉంటే ఏమైనా, ఏదైనా సాధ్యమే అనే పరిస్థితి, అయనను ఆయన ఒక విష్ణు అవతారంగా చెప్పకనే చెప్పించుకున్నారు. దేవుడు పంపిన దూతను అని చెప్పుకున్నారు. గత ఆరు నెలల క్రితం తర్వాత పీఎం మోడీ గ్రాఫ్ పడుతూ వచ్చింది.తాజాగా పార్లమెంట్ ఎన్నికల తర్వాత సిఎస్డిఎస్( సెంటర్ ఫర్ స్టడీ అఫ్ డెవోలపింగ్ సొసైటిస్) ఉత్తరప్రదేశ్ లో సర్వే నిర్వహించడం జరిగింది. అందులో పీఎం మోడీకి 32 శాతం ఓట్లు రాగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కి 36 శాతం ఓట్లు వచ్చాయి. లోకప్రియ నేతలకు సంబందించిన ఈ సర్వే లో రాహుల్ గాంధీ టాప్ లో నిలిచారు. గతంలో మోడీకి 70 శాతం ఉన్న లోక ప్రియత ఇప్పుడు 32 శాతంకు పడిపోవడం ఆశ్చర్యం ఏమి కాదు.*



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పీఎం నరేంద్ర మోడీ చాలా దిగజారుడు గా, ప్రధాన మంత్రి హోదాకు తగ్గే విధంగా మాట్లాడారు. ఒక వర్గం ప్రజల విరోధి గా ప్రొజెక్ట్ అయ్యారు. ముస్లిమ్స్ పట్ల ఆగౌరవంగా మాట్లాడారు. వారిని అవమానాలకు గురి చేశారు. హిందువుల తాళి బొట్లు లాక్కెళ్లి ఇండియా కూటమి వాళ్ళు ముస్లింలకు ఇచ్చేస్తారని, దారుణంగా పీఎం మాట్లాడారు. ముస్లిం విరోధ రాజకీయం చేశారు. ఈ విషయాలు ఏవీ జాతీయ మీడియాలో చూపలేదు. పైగా పీఎం మాటలకు వత్తాసు పలికారు. విద్వేశాల మాటలకు మీడియా ఆద్యం పోసింది. 99 శాతం మంది ఇండ్లకు చేరే మీడియా వ్యవహారం తీవ్ర విమర్శలకు గురి అయ్యింది.ఇంత జరిగినా యూపీ లో బీజేపీ ని ఇండియా కూటమి చిత్తు చేసింది. నిజం తెలుసుకున్న యూపీ ఓటర్లు పీఎం మోడీ కి బనారస్ లో కేవలం లక్షా 50 వేల మెజారిటీ మాత్రమే ఇచ్చారు. 41 శాతం కాంగ్రెస్ పార్టీ కి మోడీ మాటలవల్ల ప్రయోజనం జరిగింది. రాహుల్ గాంధీ భారత్ జోడో, భారత్ జోడో న్యాయ్ యాత్ర లో దాదాపు 10 వేల కిలోమీటర్ ల రేంజ్ లో వివిధ రాష్ట్రాల్లో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ దాకా, మణిపూర్ నుంచి ముంబై దాకా పర్యటించి సామాన్య, బడుగు, బలహీన వర్గాల ప్రజలను, నిరుద్యోగులను, రైతులను, రైతు కూలీలను, ఉపాధిహామి కూలీలను, విద్యార్థి లోకాన్ని, మహిళలను కలిశారు.

**దేశం చుట్టిన నేత రాహుల్!**

లారీ, బస్సు, ట్రైన్, స్కూటర్, ఆటో, రిక్షా ఎక్కారు. పొలం లో దిగి నాట్లు వేశారు. కూలీల భోజనం పంచుకుతిన్నారు. ఇదంతా రాహుల్ పట్ల ప్రజల్లో నమ్మకం, గౌరవాన్ని పెంచింది. రాహుల్ ను ఒక ఉక్కుసంకల్పం గల బలమైన, ప్రజా పక్షం గల మనిషిని చేసింది. అయనలోని ఒక తాత నెహ్రూ, నానమ్మ ఇందిరాగాంధీ, నాన్న రాజీవ్ గాంధీ లోని పట్టుదల, దేశం, దేశ ప్రజల పట్ల ఏమాత్రం స్వార్థం లేని పట్టుదల, చిత్త శుద్ధి ని, సంకల్ప బలాన్ని రాహుల్ లో ఆవిష్కరించింది అనక తప్పదు! రాహుల్ ఇప్పుడు ఒక పాపులర్ లీడర్, ఇండియా కూటమి కి 235 పార్లమెంట్ స్థానాలు సాధించడంలో ఆయనది ప్రధాన భూమిక ఉన్నది.

**ధీశాలి రాహుల్!**

మోడీ ని ఢీ కొనగల ధీశాలి రాహుల్ అయ్యాడు. గట్టి విపక్ష నేత రాహుల్, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అన్నట్లు రాహుల్ జంకు, బొంకు లేని, ఎవ్వరికి భయపడని, ప్రేమగల మనిషి!మై ఓహ్ పర్వానా హూన్ ఫత్తర్ కో మో మ్ కర్ దూన్! నఫ్ రత్ కర్నె వాలోంకే సీనేమే ప్యార్ భర్దూన్!( రాయిని కూడ కరుగదీసే మనిషిని, విద్వేశా లకు పాల్పడే వారి గుండెల్లో ప్రేమను నింపేస్తాను )ఇదే ఇప్పుడు దేశానికీ అవసరం! విద్వేషం కాదు, విద్వేషపు మనుషులు కాదు! మోడీ కాదు రాహుల్ కావాలి! అయనలాంటి, ఆయన సోదరి ప్రియాంకా గాంధీ లాంటి వాళ్ళు కావాలి! ప్రియాంకా పాత్ర కూడ యూపీ లో బీజేపీ మట్టి కరువడానికి అద్భుతమైనది! మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ ముందు వరుసలో ఉంటారు. బెంగాల్ లో అక్కడి సీఎం మమతా బెనర్జీ అయితే సింగిల్ గా బీజేపీ ని దెబ్బ తీశారు. భవిష్యత్తు లోనూ మోడీ ని ఢీ కొట్టే శక్తి రాహుల్ ఒక్కడికే ఉంది!2029 దాకా అయితే నేమి ఇండియా కూటమి కలిసే ఉండాలి! ఉంటుందని ఆశిద్దాం!

# ధిక్కార గొంతుక గిరీష్ కర్నాడ్



కళాకారుడు, నాటక రచయిత, సినీనటుడు, సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తి, గిరీష్ కర్నాడ్ జూన్ 10, 2019లో అనారోగ్యంతో మరణించారు. ఈ జూన్ 10 నాటికి అతను మరణించి సరిగ్గా మూడేళ్ళు పూర్తవుతున్నది. అతని మరణం నిజంగా అకాల మరణమే. మరణం ఎంత సహజమైనా మనుషుల అవసరం సమాజానికి ఇంకా మిగిలి ఉన్నంత వరకు దాన్ని అకాల మరణంగానే మనందరం భావించాలి. ఒక ధిక్కార గొంతుకగా గిరీష్ కర్నాడ్ను ఎందుకు మనం భావించాలంటే, సమాజాన్ని భయ పెడుతున్న మత ద్వేషాలకు వ్యతిరేకంగా గొంతు విప్పాడు, వ్యతిరేక ఆందోళనలో, ఆచరణలో భాగమయ్యాడు. మనోన్మాధం బలంగా కొనసాగుతున్న కాలంలో వేగుచుక్కగా మిగిలిపోయాడు. గౌరీలంకేష్ ఒక జర్నలిస్ట్. ఆమెను ఒక మైలురాయిగా మనందరం గుర్తు పెట్టుకోవాలి. సమాజంలో జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా గొంతు విప్పింది, న్యాయస్థానంలో కూడా పోరాడింది. న్యాయస్థానాలను కూడా విశ్వసించని వారే ఆమెను హత్య చేశారు. గౌరీలంకేష్ హత్యను ఆయన తీవ్రంగా ఖండించాడు. ఆమె హత్యా నిందితులను కఠినంగా శిక్షించాలని బహిరంగ ఆందోళనకు సిద్ధమైనవాడు. గౌరీలంకేశ్ హంతకులు, సమాజానికి సర్కార్కు తెలుసు అని మనందరికి తెలిపినవాడు. కానీ శిక్షించలేని, అరెస్టు చేయలేని న్యాయ వ్యవస్థను చూసి ఆ దౌర్భాగ్యపు పరిస్థితులను చూసి చాలా చెలించిపోయేవాడు. సమాజంలో ఇలాంటి హత్యా విధ్వంస రచనల వెనక ఎవరెవరు ఉంటున్నారో, దానికి సూత్రారులెవరని అతనికి స్పష్టంగా అర్థమయ్యేది. ఈ స్థితిలో తను అనారోగ్యంగా ఉన్నప్పటికి, ఆరోగ్యం ఏ మాత్రం సహకరించకుండా ఉన్నప్పటికి, శక్తి కూడదీసుకొని ప్రాణవాయువును వెంట బెట్టుకొని అన్యాయానికి వ్యతిరేకంగా దేశమంతగా తన ధిక్కార గొంతుకను వినిపిస్తూ ఉండేవాడు. అన్యాయానికి వ్యతిరేకంగా తానూ తన సామాజిక బాధ్యతను నిత్యం నిర్వర్తించేవాడు. ఒక నాయకుడిగా సమాజంలో నిలబడ్డాడు. ఫాసిజం ఎంత బలమైనదైనా ప్రజాబలం ముందు మోకరిల్లవలసిందేనని ఒక సామాజిక సత్యాన్ని ప్రజలకు అర్థం చేపించాడు. నాటకాలు రాస్తాడు, నాటకాలలో జీవిస్తాడు, నాటకాలకే పరిమితం కాకుండా నిజ జీవితంలో కూడా జీవించాలని ప్రయత్నం చేశాడు. ఆ జీవించడమే తాను నిశ్శబ్దంగా ఎప్పుడూ ఉండకుండా సమాజంలో జరుగుతున్న అన్యాయాల పట్ల ఒక సృజనాత్మక ధిక్కారంగా ప్రజా ఆందోళనలలో పాల్గొనేవాడు. ఇతను 1961లో యయచి, 1972 హయవదన, 1988లో నాగమండాల నాటకాలను రచించాడు. 1970లో కన్నడ సినిమా సంస్కారలో నటించాడు. అంతేకాక పలు హిందీ సినిమాలో కూడా నటించాడు. 1976లో మంథాన్, 2000లో పుకార్, 2005 ఇక్బాల్, 2012లో ఎటైన్. 2017లో టైగర్ జిందా హై అనే సినిమాలో నటించాడు. అనేక సినిమాలలో కూడా నటించాడు. నాటకరంగం, సినిమా రంగం ఏదైనా అతని వ్యాపార విలువల్లో నిమగ్నం చేసుకోలేకపోయింది. తనది బాధ్యతగల జీవితం అని ఒక ప్రత్యేక దృష్టితోనే తన జీవితాన్ని కొనసాగించాడు. సమాజంలో అలజడులను, ఆందోళనలను, నిరంతరం శాస్త్రీయ దృష్టితో ఆలోచించేవాడు. అందులో భాగమే 300 భీమా కొరేగాం యుద్ధ విజయదివస్ ఆ తరువాత ప్రభుత్వం కొనసాగించిన కుట్ర కేసు నిర్బంధ కాండను బహిరంగంగా విమర్శించి బుద్ధిజీవులపై కొనసాగిన అక్రమ నిర్బంధాన్ని తూర్పారాపట్టినవాడు. భీమాకొరెగావ్ కుట్ర కేసులో అరెస్ట కాబడిన వాళ్ళలో నాలుగేళ్ళుగా బెయిల్ రాకుండా ఇప్పటికి నిర్బంధంలోనే మగ్గిపోతున్నారు. ఫాదర్ స్టాన్ స్వామి లాంటి వాళ్ళైతే తన జీవించే హక్కును బాంబేలోని తళోజా జైళ్ళో కోల్పోయాడు. వీరందరిపై అర్బన్ నక్సల్ అనే బ్రాండుతో నిర్బంధం కొనసాగించినందున తానూ అర్బన్ నక్సల్ని మెడలో ప్లేకార్డు ధరించి ప్రపంచానికి పరిచయమవుతూ ప్రభుత్వాలు కొనసాగిస్తున్న ఈ నిర్బంధ కాండను నిలువరించాల్సిన అవసరం ఉందని మేధావి వర్గానికి సూచన కూడా చేశాడు.

సమాజంలో చాలా మంది నిర్లిప్తంగా బ్రతుకుతూ ఉంటారు. సామాజిక అంశాల పట్ల స్పందనే లేకుండా పట్టనట్టుగా బ్రతికేస్తుంటారు. దానికి పూర్తి వ్యతిరేకంగా తను ఎంత నటనా జీవితంలో లీనమైనప్పటికి సామాజిక అంశాల పట్ల తన స్పందనను నిత్యం ఏదోరకంగా తెలియపరుస్తూనే ఉంటాడు. సమాజంలో మనిషి ఒంటరితనం ఒక నిర్లిప్తతకు దారి తీస్తుంది. సంఘటితమే ఒక ఘర్షణ వైపు నిలబెడుతుంది. ఆ ఘర్షనే ప్రజాస్వామిక విజయంగా మారి, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని పూర్తిగా విశ్వసించేవారు. వ్యవస్థను బలపేతం చేయకుండా, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోలేమనే మౌలిక సూత్రాన్ని నమ్మిన గిరీష్ కర్నాడ్ మరియు అనంత మూర్తి లాంటి మేధావులు సామాజిక అంశాల పట్ల చర్చల్లో ప్రజాస్వామ్యం వైపు నిలబడి అప్రజాస్వామిక పరిపాలనను నిత్యం వ్యతిరేకించినవాళ్ళే.

ఒక జర్నలిస్టు గౌరీలంకేష్ హత్య అవసరం ఎందుకు వచ్చింది, కొద్ది మంది నిరాయుధురాలైన ఒక మహిళా జర్నలిస్టును ఆయుధంతో దాడిచేసి ఎందుకు చంపారు. వాళ్ళు చట్టాన్ని, న్యాయాన్ని ప్రధానంగా ప్రజాస్వామిక వ్యవస్థను నమ్ముతున్నవాళు ్ళగానే ప్రకటనలు చేస్తుంటారు. కాని తమ అక్రమాలు, అన్యాయాలు బయటికి వచ్చి అబాసుపాలవుతామనే భావనతో నిజమైన జర్నలిస్టులపై ఈ రకంగా దాడులకు పాల్పడుతున్నారు. దేశంలో జర్నలిస్టులే కాదు, ఆర్టిఐ యాక్ట్ క్రింద పని చేసిన 86 మంది సామాజిక కార్యకర్తలను కూడా ప్రభుత్వం మాఫియాలు హత్య చేసాయి. వీటన్నింటి గురించి మనందరం ఆలోచించాలని చెప్పి గౌరీలంకేష్ హత్యను తను ప్రధానంగా ఎత్తుకొని తానూ గౌరీనవుతానని, వేలాది గౌరీలను తయారు చేస్తానని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చిన ధీశాలి గిరీష్ కర్నాడ్.

మత విద్వేశాలను రెచ్చగొడుతున్న ప్రభుత్వాల పనితీరును నియంత్రించడం కోసం దేశంలో పేరెన్నిక గన్న 39 మంది ప్రముఖులు కలిసి మత విద్వేశాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం తన పాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు. దానికన్న ముందు దేశంలో జరుగుతున్న విద్వేశ దాడులకు వ్యతిరేకంగా అవార్డు వాపసీని కూడా బుద్ధిజీవులు కొనసాగించారు. వీటన్నిటితో పాటు గిరీష్ కర్నాడ ఆచరణ కొనసాగిందని మనం అర్థం చేసుకోవాలి.

పూణేలోని ఎల్గార్ పరిషత్ ఏర్పడి భీమా కోరేగాంలో దళితులు తమ యొక్క ఉద్యమ ఆకాంక్షను ప్రకటిస్తే దాన్ని అణచివేయడం కోసం హిందూ మతోన్మాద శక్తులు దాడిచేసి, హింసకు పాల్పడి, ఇద్దరి దళితులను కూడా హత్య చేశారు. హిందుత్వ శక్తులపై చట్టబద్ద చర్యలు తీసుకోలేని హిందూ మతోన్మాద ప్రభుత్వం దోషులను విడిచిపెట్టి, ప్రజాస్వామిక వాదులైటువంటి మేధావులను, ప్రొఫెసర్స్ను, న్యాయవాదులను ఇప్పటికి తలోజి జైళ్ళలో నిర్బందించి ఉంచారు. ప్రొ.సోమాసేన్, ప్రజాన్యాయవాదులు సుధాభరద్వాజ్, సురేంద్ర గార్లింగ్, అరుణ్ ఫెరెరా, వెర్నాన్ గొంజెల్వతో పాటు దళిత పోరాట యోధుడు, విద్రోహి పత్రికా సంపాదకుడు సుధీర్ ధావులే, విస్తాపన్ విరోధ్ మంచ్ కు చెందిన మహేష్ రావలతో రాజకీయ ఖైదీల విడుదల కమిటీకి చెందిన రోనావిల్సన్ పాటు హక్కుల కార్యకర్త గౌతమ్ నవలాక, ప్రొ.ఆనంద్ టెల్టుంబేలను, మన తెలుగు సమాజానికి చెందిన విప్లవ రచయిత, పలు సంఘాలకు వ్యవస్థాపక సభ్యుడు వరవరరావును జైలులో నిర్బంధించి ఉంచారు. ఈ నిర్బంధాలకు వెనక ప్రధాన కారణంగా అర్బన్ నక్సల్ అనే పదాన్ని తీసుకువచ్చి అందరిమీద క్రూరనిర్బంధ చట్టమైనటువంటి ఉపా చట్టాన్ని అమలుచేస్తూ వారి వయస్సుతో, ఆరోగ్యాలతో సంబంధం లేకుండా ప్రభుత్వం క్రూర నిర్బంధాన్ని అమలుచేస్తుంది. చట్టాన్ని ఉల్లంఘిస్తూ వారికి బెయిల్ రాకుండా అనేక కుట్రలకు పాల్పడుతున్నది. కుట్ర కేసును ప్రచారం చేస్తుంది. ఊపా నిర్బంధాన్ని కొనసాగిస్తుంది. నేరం జరగని చోట ప్రభుత్వమే కుట్ర చేసి మేధావులను నిర్బంధించే కుట్రను గిరీష్ కర్నాడ్ తీవ్రంగా వ్యతిరేకించాడు.

పౌర ప్రజాస్వామిక హక్కుల కోసం జరిగే ప్రజా ఉద్యమాలను సమర్ధించడంతో పాటు ప్రజాస్వామికవాదులపై జరుగుతున్న హిందూ మతోన్మాద దాడులను నిలదీయడంలో తనవంతు బాధ్యతను నిర్వహించిన గిరీష్ కర్నాడ్ జీవితం విలువైనదని, హక్కుల కోసం పోరాడే ఏ ప్రజాస్వామిక గొంతులకైన మద్దతుగా పౌరహక్కుల సంఘం నిలబడుతుందని తెలియజేస్తూ గిరీష్ కర్నాడ్ గా పౌర ప్రజాస్వామిక హక్కుల కోసం మేధావులు, ప్రజాస్వామిక వాదులు ఆయన స్ఫూర్తితో ఉ ద్యమించాలని విజ్ఞప్తి చేస్తూనే ఉద్యమాలపై నిర్బంధం వెన్నంటే ఉంటుందని నిర్బంధాలకు తట్టుకొని ఉద్యమించడం ద్వారానే హక్కులను సాధించుకుంటామని, సాధించుకున్న హక్కులను అమలు చేసుకోగలుగుతామని తెలియజేస్తూ హక్కులు పోరాటాల ద్వారానే సాధించబడతాయనే వాస్తవాన్ని మీ ముందుకు తీసుకొస్తూ, దేశాన్ని రాజ్యాంగం కన్న హిందూ మతోన్మాద శకుల, మనువాద దాడుల్లో విఫలమవుతున్న హక్కుల్ని నిలబెట్టడం కోసమైన సరే మనం ముందు వరుసలో అవసరం ఉ ందని గిరీష్ కర్నాడ్ వర్ధంతి సందర్భంగా గుర్తు చేస్తున్నాం. అతడు పౌరహక్కుల సంఘం అమరుడు పురుషోత్తం ఎలాగైతే ఒక ధిక్కారమో, అదే స్థాయిలో గిరీష్ కర్నాడ్ ఒక సృజనాత్మక ధిక్కార గొంతుక. ఆయన ధైర్యసాహసాలు, విశ్వాసాలు, ఆయన శాస్త్రీయ అవగాహన కన్నడ జాతికి కే కాక దేశానికి చాలా అవసరమైన స్థితిలో మన వెంట మనతోపాటు లేకుండా పోవడం చాలా బాధాకరం.

కర్నాడ్ నటజీవితం, సాహిత్యం, తనలోని ప్రజాస్వామిక భావాలను అతన్ని చివరి వరకు ప్రజలవైపు నిలబెట్టాయి. అతని గొంతుక ప్రజల వైపునుండే నినదిందించింది. రాజ్యం ఎంతటి క్రూరమైనదైనప్పటికి అన్యాయానికి వ్యతిరేకంగా "యుద్దాన్నే" ప్రకటించినవాడు గిరీష్ రఘునాధ్ కర్నాడ్. ప్రజలపై ప్రభుత్వ యుద్ధాన్ని తీవ్రంగా ప్రతిఘటించినవాడు. ప్రజాస్వామ్య విలువలను ప్రభుత్వాలే కాపాడాలని కనీస బాధ్యత అని నిరంతరం తెలియజేసినవాడు. బుద్ధిజీవి మేధావి, అయిన యు.ఆర్. అనంత మూర్తి నవల ఆధారంగా మన తెలుగు కవి పట్టాభి నిర్మించిన 'సంస్కార' సినిమాలో తొలిసారిగా గిరీష్ కర్నాడ్ నటించాడు. గిరీష్ మంచి నాటక రచయితతో పాటు అనేక కళాత్మక చిత్రాలలోను ప్రయోజనాత్మక చిత్రాలలోను, తన నటన ప్రదర్శించినవాడు. సినిమాలలోనూ నటించాడు కాని చాలా మంది జీవితాలలో జరగని విషయంగా తన జీవితంలో తన జీవితాన్ని జీవించాడు. అనంత మూర్తి ఆలోచనలతో నిలబడడం అంటేనే ప్రజాస్వామికంగా జీవించడం. ప్రజాస్వామికతను అర్థం చేసుకోలేని వారు అనంత మూర్తిని గౌరీలంకేష్న పగబట్టినందుకు బాధపడ్డాడు. ప్రజల తరపున చివరి వరకు తన ఆచరణను కొనసాగించాడు.

సినిమారంగంలో వి.వి.కారక్తో కలసి 'వంశవృక్ష' సినిమాకు సహ దర్శకత్వం వహించగా అలా మొదలైన అతని అడుగులు శ్యాంబెనగల్, మృనాల్సన్ లాంటి వారితో అడుగులు కలిపింది. అతను 200లకు పైగా సినిమాలలో నటించాడు. మృత్యకటికం ఆధారంగా హిందీలో నిర్మించిన అద్భుత కళాత్మక చిత్రం ఉత్సవ్ దర్శకుడు మన గిరీష్,. నాటకరంగంతో పాటు ప్రజల జీవితాన్ని అద్దంలా చూపెట్టి ఆ వైపుగా సమాజం పయనించాలని అనే కీలకమైన విచారణను అర్థం చేపించడం కోసం ముందుండేవాడు. కన్నడలోని నవ్య సాహిత్యోత్తమంతో కలిసి నడిచిన కర్ణాడ్ కళాత్మకతను ప్రగతిశీలతను అద్భుతంగా పెనవేసేవాడు. కన్నడ సమాజంలో లౌకిక భావనలు, శాస్త్రీయ దృష్టి కల్పించడానికి అవసరమైన ఇతివృత్తాలను ఆచరణను ఎంచుకునేవాడు. నిర్ధేశించుకున్న సామాజిక ఆచరణనే అతన్ని సమాజానికి కావల్సిన వ్యక్తిగా మలిచాయి. పుట్టుక మరణం ఎంతో సహజమైన ఈ సమాజంలో ప్రజల కోసం సామాజిక బాధ్యత కోసం జీవితాన్ని నిలబెట్టడం ప్రధానంగా ప్రజాస్వామ్యం కోసం నిలబడాలనుకోవడం అతని జీవితాచరణగా మారిన సమయంలో అలాంటి వారు బ్రతికి ఉండడం సమాజానికి ఎంతో అవసరం.

ఫాసిజం పాదముద్రలను పసిగట్టిన అనంతమూర్తి, కర్నాడ్లు ప్రశ్నించే గొంతులపై నిర్బంధం ఫాసిజంలో భాగమేనని ఎలుగెత్తి నినదించారు. నినదించడంతో దేశం విడిచిపెట్టాలనే షరతుతో కూడిన నిర్బంధంను అనంతమూర్తి లాంటి మేధావిని మన సమాజం కోల్పోయింది. మేధావుల ఆలోచన, ఆచరణ సమాజానికి చాలా అవసరమనే కనీస ప్రజాస్వామ్య అంశాన్ని పక్కకు నెట్టేసిన రాజ్యానికి, పాలించే నైతికత లేదంటూ మనందరం ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. అనేక కుట్ర కేసులతో దేశాన్ని కాన్సన్ ట్రేషన్ క్యాంపులుగా మారుస్తున్న నిర్బంధ పరిస్థితిలో నిర్బందించబడ్డ బుద్ధి జీవులు నాలుగేళ్ళు దాటుతున్నా బెయిలు రాకుండా ఉంచి, కనుచూపు మెరలో వస్తుందో లేదో అనే అనుమానం ఏర్పడి ఉన్న ఈ స్థితిని ప్రశ్నించడానికి గిరీష్ కర్నాడ్ లాంటి వ్యక్తుల అవసరం సమాజానికి ఎంతైనా ఉంది.

ఒక రచయితకు, కళాకారుడికి తన చుట్టూ ఉన్న సమాజంలో ఎటువంటి సంబంధాల్లో ఉండాలో ఆచరణలో నిరూపించాడు. సమాజంలో లౌకికత్వాన్ని, ప్రజాస్వామికతను బలంగా కోరుకునే వాడు. అదే స్థాయిలో అప్రజాస్వామికతపై తన గళమెత్తాడు. కళలు, సాహిత్యం, కళాకారులే మార్కెట్లో సరుకుగా అమ్ముడైపోతున్న ప్రస్తుత స్థితిలో కళాకారుడు ప్రాముఖ్యతను, అతని ఆచరణలో మనం చూడగలిగితే గిరిష్ కర్నాన్ని మనం బాగా అర్థం చేసుకోగలం. కళలు సాహిత్యం ప్రజలకు ఉ పయోగపడాలనే కనీసం ధర్మాన్ని గిరిష్ కర్నాడ్ చివరి వరకు పాటించాడు. సాహిత్యం, కళలే ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పుకు పునాది రాళ్ళుగా మారుతాయని విశ్వసించినవాడు. అతను జూన్ 10, 2019న మన నుంచి దూరమైనప్పటికి అతని భావాలు, ఆయన ధిక్కారత మనతో పాటు కొనసాగాలని మనందరం భావించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**(జూన్ 10 గిరీష్ కర్నాడ్ వర్ధంతి సందర్భంగా)**

**ఎన్. నారాయణ రావు**
**ప్రధాన కార్యదర్శి, పౌర హక్కుల సంఘం**

# ఓ మాట

మళ్లి ప్రయాణం
జనసంక్షేమ యాత్ర
సాగేనా తేరు
నేత గణితం
అంకెల అధికారం
ద్రోహచింతన

కీర్తి వ్యామోహం
గద్దెకు నానా పాట్లు
ప్రజకు చేటు

**రేడియమ్**
**9291527757**

# బాలకార్మికుల వ్యవస్థ అంతమెప్పుడు?


రష్యా ఉక్రెయిన్, పాలస్తీనా ఇజ్రాయిల్ యుద్ధాల వలన అయా దేశాలలో యెన్నో పాఠశాలలు మూతబడ్డాయి. ఎంతో మంది స్థానభ్రంశం చెందారు. అధిక సంఖ్యలో పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయారు. వీరందరూ బ్రతుకుతెరువుకు తప్పకుండా యేదో ఒక పని చెయ్యవలసిందే. వీళ్ళందరూ రేపటి బాలకార్మికులే ! యమన్ సుస్థిర అభివృద్ధి లక్ష్యం 8.7ని ప్రపంచ దేశాలు 2025సం. నాటికి బాలకార్మికులను నిర్మూలన చేయాలని లక్ష్యించింది. కాని ఇవే పరిస్థితులు కొనసాగితే ఈ లక్ష్యాన్ని చేరుకోవడం అసాధ్యం. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం అంతర్జాతీయ కార్మిక సంస్థ 2002 సంవత్సరంలో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని జూన్ 12 గా నిర్ణయించింది. ఈ సంవత్సరం "మన కట్టుబాట్లపై పనిచేద్దాం బాల కార్మికులను అంతం చేద్దాం" అనే ఇతివృత్తాన్ని తీసుకున్నారు.

కొన్ని దేశాలలో 5 నుండి 14 సం.మధ్య వయస్సు ఉన్నవారిని , ఇంకొన్ని దేశాలలో 5 నుండి 18 సంత్సరాల మధ్యలో ఉన్న వారిని బాలలుగా పరిగణిస్తారు. బాల్యాన్ని నాశనం చేసే రీతిలో బాలల శారీరక, మానసిక అభివృద్ధికి ఆటంకమై కనీస అక్షరాస్యతను, వినోదాన్ని కూడా పొందని వారిని బాలకార్మికులని అంటారు. బాలకార్మిక వ్యవస్థ ఒక్క భారతదేశానికే పరిమితం కాలేదు. అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం బాలకార్మికులు ఉన్నారు. నాడు నేడు ఎప్పుడైనా ప్రధాన కారణం పేదరికమే. కోవిడ్ అనంతరం పెరిగిన ఆర్థిక అవసరాలు, పాఠశాలలు మూసివేతలు, ఇంటి పెద్ద ఉపాధి కోల్పోవడం, వ్యాపారంలో నష్టాలు, తల్లిదండ్రుల మరణాలు యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు బాలకార్మిక సంఖ్య వృద్ధికి దోహదపడ్డాయి. నేడు ఎక్కువగా వ్యవసాయరంగం, గృహసంబంధ పనులు, బాణాసంచా, వస్త్ర, బొమ్మలు, గొడుగులు తయారీ లోను, గనులు మైనింగ్ లాంటి రంగాలలో అధికంగా ఉన్నారు. ఇంకా వ్యవసాయ, పాడి, మత్స్య, అటవీ, రిటైల్ రంగాలలో, రెస్టారెంట్ , వస్తువులు లోడింగ్, చెత్త ఏరుకోవడం, బూట్లు పాలిష్ చేయడం, పారిశ్రామికయంత్రాల ఆపరేటింగ్లో, ఉప్పు, అద్దాలతయారీ పరిశ్రమలలోనూ ఉన్నారు. చైల్డ్ ట్రాఫికింగ్ వలన అమ్మాయలు వేశ్యా వృత్తులలోకి, అబ్బాయిలను బిచ్చగాళ్లగా మారుతున్నారు.

మన దేశంలో రాజ్యాంగం బాలలకు కొన్ని హక్కులు కల్పించింది. ఆర్టికల్ 14 లో సమానత్వం హక్కు, ఆర్టికల్ 15 లో వివక్షతకు వ్యతరేకంగా ఉండే హక్కు, ఆర్టికల్ 21 లో వ్యక్తిగత జీవించే హక్కు, ఆర్టికల్ 21 (ఏ) లో ఆరు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ నిర్బంద ఉచిత విద్యను పొందే హక్కు, ఆర్టికల్ 23 లో శ్రమ దోపిడీ నుండి రక్షించబడే హక్కు , ఆర్టికల్ 24 లో 14 సం.వయస్సు లోపు గల చిన్నపిల్లల చేత పరిశ్రమలోనూ, గనులలోనూ, ఇతర ప్రమాదభరిత ఉత్పత్తి ప్రక్రియలలోను పనిచేయించ రాదని, ఆర్టికల్ 45 లో పిల్లలకు ఉచిత నిర్బంద విద్యను అందించడం వంటి హక్కులు ఉన్నాయి. అలాగే బాల కార్మిక వ్యతిరేక చట్టం 1986 లో మన దేశం రూపొందించింది. మనదేశం చాలావరకూ బాల కార్మికులను తగ్గించింది.

బాల కార్మికులు ఎక్కువగా ఉండడం వలన ఆయా దేశాల్లో వీరు విద్యకు నోచుకుపోవడం వలన పేదరికంలోనికి నెట్టబడతారు. సరైన పోషకాహారం లేకపోవడం వలన శారీరంగానూ, మానసికంగానూ , మేధోపరంగానూ, అభివృద్ధి చెందలేరు. ఇవి అనేక వ్యాధులును కలిగిస్తాయి. మారిన కాలానికి అనుగుణంగా విద్య నేర్చకపోవడం వలన పనిచేసే రంగంలో నాణ్యతను కోల్పోయి అక్కడి నుండి నెట్టబడి నిరుద్యోగులగా తయారవుతారు. తరువాత వీరికి ఉపాధి దొరకక దొంగలుగా, స్మగ్లర్లుగా, గూండాలుగా, మాఫియా ముఠా సభ్యులుగా తయారయ్యే అవకాశాలు ఉంటాయి. పేదరికాన్ని తగ్గించాలి. తల్లిదండ్రులు, కుటుంబంలో వయోజనులు జీవనోపాధి పొందితే పిల్లలు పనిచేయాల్సిన అవసరం ఉండదు. పనిచేసే బాలకార్మికులును గుర్తించి విద్యనందించాలి. చట్టాల ప్రకారం ఉల్లంఘించే వ్యక్తుల మీద, సంస్థల మీద చర్యలు తీసుకోవాలి. వీళ్లకు ప్రత్యేక పాఠశాలలు తెరవాలి. సరైన పోషకాహారం అందేటట్లు చూడాలి. మానసిక వైద్యులుచే కౌన్సిలింగ్ ఇప్పించాలి. కేవలం ప్రభుత్వాలు మాత్రమే ఈ పనిని చెయ్యలేవు. స్వచ్ఛంద సంస్థలు సమాజంలో ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యత తీసుకో వాలి. ఈ అనాగరిక బాలకార్మిక వ్యవస్థను అంతం చేయాలి.

**జూన్ 12 అంతర్జాతీయ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా...**



**డీజే మోహన్‌రావు**
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

# చెరువులను, కుంటలను పరిరక్షించుకోవాలి

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్ జూన్ 10 (జనం సాక్షి)**

చెరువులను కుంటలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీరామ కుంట చెరువును బాచుపల్లి ఎంఆర్ఓ పూల్ సింగ్, కమిషనర్ రామకృష్ణారావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతికి విరుద్ధంగా ఏ పని చేపట్టిన అది మనిషి మనుగడకు ప్రమాదంగా మారుతుందన్నారు. భూమిలో నీటి నిల్వలు పడిపోకుండా ఉండాలంటే చెరువులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. చెరువులు కుంటలు కబ్జాలకు



గురికాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు ,అధికారులపై ఉంటుందన్నారు. గతంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండారి లేఅవుట్ ముంపునకు గురయ్యే ప్రాంతంగా గుర్తింపు పొందింది అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ప్రణాళిక బద్ధంగా పనిచేయడంతో బండారి లేఔట్ ను ముంపు నుండి కాపాడగలిగామన్నారు. ఇరిగేషన్, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి చెరువులను కుంటల కు సరిహద్దులు నిర్ణయించి కబ్జాకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ దానయ్య, శ్రీనివాస్, ఏఈ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు జ్యోతి నరసింహారెడ్డి, ప్రణయ ధనరాజు యాదవ్, కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, బండారి లేఔట్ అధ్యక్షులు నర్సింహారెడ్డి, స్థానిక నాయకులు, డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో అక్రమ తవ్వకాలు

### రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు

**ఖైరతాబాద్ , జూన్ 10 (జనం సాక్షి)**

బస్తీలో స్థానికుల్లో రాకపోకలు కొనసాగిస్తున్న ప్రభుత్వ స్థలం ఆక్రమించేందుకు చేస్తున్న కుట్రలను పోలీసులు అడ్డుకున్నారు. ఆక్రమణతో ఇంటికి దారి మూత పడిన పలు కుటుంబాలు రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. సోమాజిగూడ లోని దుర్గానగర్ కాలనీలో మైసమ్మ ఆలయం ఉంది. స్థానికంగా పలు కుటుంబాలకు ఆలయం పక్క నుంచే వచ్చే పోయే దారి ఉంది. ఆలయంతో పాటు ఈ దారి ప్రభుత్వ స్థలంలో ఉంది. ఆలయం నిర్వహిస్తున్న వ్యక్తి మాదే ఆలయం అన్న కోణంలో అక్కడి ఇతర కుటుంబాలకు ఆటంకం కలిగించేలా స్థానికులు రాకపోకలకు ఉపయోగించే దారిని మూసివేస్తూ ట్యాంక్ పేరుతో తవ్వకాలు ప్రారం భించాడు. ఈ విషయమై స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు అడ్డుకున్నారు. ప్రభుత్వ స్థలంలో చేస్తున్న అక్రమ తవ్వకాలపై స్థానికులు సోమవారం రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధి కారులకు ఫిర్యాదు చేశారు. వర్షాల నేపథ్యంలో తవ్వకాల కారణంగా నీరు చేరి ఆ





మార్గంలో రాకపోకలు సాగించే పిల్లలు అందులో పడిపోయి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు పునః ప్రారంభం కానుండటంతో అధికారులు వెంటనే చొరవ తీసు కుని తవ్విన గుంతను పూడ్చి న్యాయం చేయాలని కోరారు.



## మద్యం విక్రయాలను అరికట్టాలని ఎక్సయిజ్ సీఐకి వినతి

**కొడంగల్ జూన్ 10(జనం సాక్షి)**

బెల్టు షాపుల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న మద్యం విక్రయాలను వెంటనే అరికట్టాలి. రాత్రి, పగలు తేడా లేకుండా మద్యం విక్రయాలు కొనసాగించడంతో యువత మద్యానికి బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారనీ ఎస్బీ గుల్షన్, ఎంఐఎం పార్టీ కొడంగల్ తాలూకా అధ్యక్షులు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొడంగల్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కిరాణా షాపులో, హొటలల్లో యతెచ్చగా మద్యం విక్రయిస్తుండడంతో గ్రామాల్లో గొడవలకు దారితీస్తుంది. యువత మద్యం మత్తులో రోడ్లపై వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురై ప్రాణాలను పోగొట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. మద్యం విక్రయాలు యతెచ్చగా కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు అక్రమ బెల్టు దుకాణాలపై చట్టరీత్య చర్యలు తీసుకొని మద్యం విక్రయాలను అరికట్టాలి కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ రోమన్, ఎండీ సర్తజ్ హుస్సేన్, ఎండీ షన్వాజ్ హుసేన్, సయ్యద్ బాబా, ఎండీ ఇబ్రహీం, సయ్యద్ అర్షద్ అలీ ఖద్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుడిపై ప్రైవేట్ ఆర్టీసీ బస్సు డ్రైవర్ దాడి

- షాద్ నగర్ బస్టాండ్‌లో సంఘటన
- డ్రైవర్‌ను విధులోకి తీసుకోవద్దని ఆదేశాలు

**షాద్ నగర్ జూన్ 10 (జనం సాక్షి)**

ప్రయాణికుడిపై ప్రయివేట్ ఆర్టీసీ డ్రైవర్ దాడి చేసిన సంఘటన ఆదివారం రాత్రి షాద్ నగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి షాద్ నగర్ బస్టాండ్‌లో హైదరాబాద్‌కు వెళ్లడానికి రెండు గంటలుగా వెయిట్ చేస్తున్నామని, ఇంతలోనే ఒక ప్రయివేట్ బస్సు బస్టాండ్‌లోకి రాగానే అడగటానికి వెళ్లాడని ఇప్పటి వరకు ఒక్క బస్సు కూడా రాలేదని ప్రశ్నించడంతో ప్రైవేట్ బస్సుపై డ్రైవర్‌గా పనిచేస్తున్న వెంకటేష్ అనే డ్రైవర్ దాడికి దిగాడు. దీంతో అక్కడున్న తోటి ప్రయాణికులు వెంకటేష్‌ను ప్రశ్నించడంతో బస్సు డ్రైవర్ వెంకటేష్ వెనక్కి తగ్గాడు.అదే విధంగా ఒక్కో బస్సులో 55 మంది ప్రయాణికులు ప్రయాణం చేయాల్సి ఉండగా 120 మంది వరకు ప్రయాణికులు ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారని,ఆర్టీసీ బస్సులు సరిపడ లేకపోవడం ఒకటైతే సమయపాలన పాటించకపోవడంతో నరకం చూస్తున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక రాత్రి 8గంటల 30 నిమిషాల నుండి అర్ధరాత్రి అయిన షాద్



నగర్‌కు ఒక్క ఆర్టీసీ బస్సు కూడా ప్రయాణాన్ని కొనసాగించకపోవడంతో పాటు అటు బైపాస్‌లో పోయే బస్సులు కూడా బైపాస్‌లో ఆపకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం స్పందించి సరిపడా బస్సులను ఏర్పాటు చేయాలనీ ప్రయాణికులు కోరుతున్నారు. అదే విధంగా ప్రయాణికుడిపై జరిగిన దాడి ఘటనపై షాద్ నగర్ ఆర్టీసీ మేనేజర్ ఉషను వివరణ కొరగా ప్రయివేట్ బస్సు డ్రైవర్ వెంకటేష్ ప్రయాణికుడిపై దాడి చేసింది నిజమేనని అతనిని డ్యూటీ నుండి తొలగించాలని తెలిపారు.

# మెరుగైన సమాజానికై ది సిటిజన్ కౌన్సిల్

**రాజేంద్రనగర్, జూన్ 10(జనం సాక్షి)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో ది సిటిజన్ కౌన్సిల్ సంస్థను ప్రారంభించారు. ఈ సంస్థ ప్రధానోద్దేశం అందరికీ విద్య ఆరోగ్యం అందుబాటులో ఉండే విధంగా కృషి చేయడం, మెరుగైన కనీస అవసరాలు త్రాగునీరు, రోడ్లు, విద్యుత్ శక్తి, మురుగునీటి వ్యవస్థ పొందే విధంగా కృషి చేయడం, ప్రధాన ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం కొరకు కృషి చేయడం, సమాచార హక్కు ద్వారా ప్రభుత్వ సంస్థల పనితీరులో పారదర్శకత సుపరిపాలన అందించే విధంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడిగా సీతారాం ధూళిపాళ, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఆరిఫ్ మహమ్మద్, ఉపాధ్యక్షుడుగా అందే లక్ష్మణ రావు, ఉప కార్యదర్శిగా ఉపేందర్ నాథ్ రెడ్డి, కోశాధికారిగా దిలీప్ కక్కడ్, కార్య నిర్వాహక సభ్యులుగా రామ సుబ్బారెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.




# ఫిట్ నెస్ లేని విద్యా సంస్థల బస్సులపై కఠిన చర్యలు

### ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్

**రాజేంద్రనగర్ జూన్ 10(జనం సాక్షి)**

జూన్ 12 నుండి పాఠశాలలు పున: ప్రారంభమౌతున్న నేపథ్యంలో విద్యార్థులను రవాణా చేసే విద్యాసంస్థల బస్సులు తప్పని సరిగా ఫిట్ నెస్ కలిగి ఉండాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తం గా 11922 విద్యా సంస్థల బస్సులు ఉంటే ఇప్పటి వరకు కేవలం 8917 బస్సులు మాత్రమే ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 3005బస్సులు కూడా సంబంధిత రవాణా శాఖ కార్యాలయంలో ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాలని తెలిపారు. 15 సంవత్సరాలు దాటిన విద్యా సంస్థల బస్సులు ఎట్టి పరిస్థితులలో



రోడ్లపై నడపరాదని, 15 సంవత్సరాలు దాటిన బస్సులు, ఫిట్ నెస్ లేని బస్సులలో విద్యార్థులను రవాణా చేస్తే ఆ వాహనాలను సీజ్ చేయడమే కాకుండా యాజమాన్యాలపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని డిటిసి హెచ్చరించారు. బస్సు మంచి కండిషన్‌లో ఉంచడం తో పాటు అనుభవజ్ఞులైన, 60 సంవత్సరాలకు మించని డ్రైవర్లను నియమించుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు రంగారెడ్డి జిల్లాలో 5725 బస్సులకు 4363 బస్సులు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 5985 బస్సులకు 4468 బస్సులు వికారాబాద్ జిల్లాలో 212 బస్సులకు 86 బస్సులు ఫిట్ నెస్ కలిగి ఉన్నాయని మిగిలిన బస్సులు కూడా త్వరలో ఫిట్ నెస్ చేసుకోవాలని తెలిపారు. అప్పటి వరకు ఎట్టి పరిస్థితులలో ఆ బస్సులను రోడ్లపై తిప్పరాదని తెలిపారు. త్వరలో విద్యాసంస్థల యాజమాన్యాలతో, డ్రైవర్లతో సమావేశం నిర్వహిస్తామని డిటిసి చంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు.



# కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి, బండి సంజయ్

### హర్షం వ్యక్తం చేసిన బీజేపీ శ్రేణులు

**హైదరాబాద్ జూన్ 10 (జనం సాక్షి)**

బిజెపి రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ 3వ సారి భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల పటాసులు కాల్చి మిటాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. 3సారి బిసి ప్రధాని కావటం 27మంది ఓబిసిలకు కేంద్ర మంత్రులుగా అవకాశం కల్పించి ఎస్సీలకు 10, ఎస్టిలకు 5గురిని మంత్రులుగా మైనారిటీ 5గురికి కేంద్ర మంత్రులుగా అవకాశం కల్పించి మరోసారి కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ప్రభుత్వాన్ని బిజెపి ఏర్పరిచ్చిందని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఆనంద్ గౌడ్ అన్నారు. అలాగే రాష్ట్రం నుండి కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్‌కి కేంద్ర మంత్రులుగా బాధ్యత కల్పించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి చేయూతను అందించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, ఉపాధ్యక్షులు సురేందర్ యాదవ్, సదానంద్ ముదిరాజ్, ఐటి సెల్ కన్వీనర్ ప్యారసాని వెంకటేష్, మహిళా సెల్ కన్వీనర్ లక్ష్మి, సుజాత, వివిధ జిల్లాల మోర్చాల అధ్యక్షులు ఓబిసి మోర్చా నాయకులు పాల్గొన్నారు.



## బడ్జెట్ లేక నిలిచిపోయిన కానిస్టేబుల్ శిక్షణ

### ట్రైనింగ్‌కు పంపించాలని అభ్యర్థుల ఆవేదన

**హైదరాబాద్ జూన్ 10 (జనం సాక్షి)**

ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులను తక్షణమే శిక్షణకు పంపించాలని తెలంగాణ నిరుద్యోగ ఐకాస ఆధ్వర్యంలో అభ్యర్థులు డీజీపీని కలిశారు. ఈ మేరకు ట్రైనింగ్ అధికారికి ఐకాస చైర్మన్ నీల వెంకటేశ్, అభ్యర్థులు వినతిపత్రం అందజేశారు. ట్రైనింగ్ పంపించేందుకు స్థలం లేక ఆర్పీఎఫ్ మైదానం అద్దెకు తీసుకున్నారని దానికి రూ.కోటి బడ్జెట్ను ప్రభుత్వం విడుదల చేస్తే 15 రోజుల్లో శిక్షణకు పంపిస్తామని ఐజీ తెలిపినట్లు నీల వెంకటేశ్ వెల్లడించారు. ఏఆర్, సివిల్ కానిస్టేబుల్లను శిక్షణ తరగతులకు ఆర్డర్స్ ఇచ్చి మూడు నెలలు గడుస్తున్నా 80 మంది అభ్యర్థులు బడ్జెట్ లేక నిలిచి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి పెట్టి నిధులు విడుదల చేసి శిక్షణకు పంపించాలని కోరారు.

# అభివృద్ధి జరగాలంటే అధికారుల కాళ్లు మొక్కలా..?

- కాంట్రాక్టర్లతో కలిసి విందు, వినోదాలు
- అధికారుల పనితీరుపై ఆగ్రహం
- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి,జూన్ 10 (జనం సాక్షి)**

మల్కాజిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగాలంటే అధికారుల కాళ్లు మొక్కలా అని ఎమ్మెల్యే మర్రి శేఖర్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారుల పనితీరుపై మండిపడ్డారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడానికి కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లతో కలిసి ఆరు డివిజన్ల నుంచి 200 మంది కాలనీవాసులతో కలిసి నిలిచిపోయిన వివిధ అభివృద్ధి పనుల గురించి డిప్యూటీ కమిషనర్ రాజుకు వినతి పత్రాలను అందజేశారు. టెండర్లు పూర్తయి జరగాల్సిన పనులు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. మౌలాలి డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీలో సంవత్సరం క్రితం రోడ్డు తవ్వి వదిలివేయడంతో ఆర్టీసీ బస్సులు, స్కూల్ బస్సులు తిరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాల్సిన ఇంజనీరింగ్ అధికారులు వారికి వత్తాసు పలుకుతూ వారితో కలిసి విందు వినోదాలకు తిరుగుతున్నారని ఆరోపించారు.నేరేడ్ మెట్ రైల్వే గేటు దగ్గర డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆరు నెలల క్రితం చెప్పిన ఇంతవరకు పనులు మొదలు పెట్టలేదని ఇంజనీరింగ్ అధికారుల పని తీరుపై మండి పడ్డారు.మల్కాజిగిరిలో అభివృద్ధి పనులు జరగకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజావాణిలో తీసుకున్న దరఖాస్తులను



అన్ని శాఖల అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి,రావుల అంజయ్య, జీకే హనుమంతరావు, అమీరుద్దీన్, భాగ్యానందరావు, నర్సింగ్ రావు, ఫరీద్, సూరి, మహేష్ గౌడ్, తోట నాగేష్ స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేశ్ కుమార్

**తాండూరు జూన్ 10 (జనం సాక్షి)**

భారతీయ జనతా పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీలోని కిషన్ రెడ్డి నివాసంలో వికారాబాద్ జిల్లా బీజేపీ నాయకులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ.కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వారి నివాసంలో యు.రమేశ్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాధవ రెడ్డి జిల్లా అధ్యక్షులు, శివరాజ్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సాహు శ్రీలత మహిళామోర్చా రాష్ట్ర కార్యదర్శిలు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బండి సంజయ్ కుమార్ ను కుడా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్గంలో కిషన్ రెడ్డి బండి సంజయ్‌లకు మంత్రి పదవి దక్కడం గర్వకారణం అన్నారు. భారతీయ జనతా పార్టీ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని వెల్లడించారు.

# ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి




### మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
### జిహెచ్ఎంసిలో సోమవారం తిరిగి ప్రారంభమైన ప్రజావాణి

**హైదరాబాద్, జూన్ 10 (జనం సాక్షి):**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున మూడు నెలల తర్వాత తిరిగి ఈ నెల 10న జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ ఆమ్రపాలి కాటా ప్రజల నుండి విన్నపాలు స్వీకరించారు. నగరం నుండి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ..ఎన్నికల కోడ్ ఉన్నందున జిహెచ్ఎంసి లో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని, ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం యథావిధిగా కొనసాగుతుందని మేయర్ తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం 27 విన్నపాలు వచ్చాయని దాంతో పాటు ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 8 విన్నపాలు వచ్చాయని, వీటన్నింటినీ వారం రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. సమస్యలను సకాలంలో పరిష్కరించని పక్షంలో సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. కమిషనర్ ఆమ్రపాలి మాట్లాడుతూ...సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎక్కువగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, ప్రాపర్టీ టాక్స్ లకు సంబంధించిన విన్నపాలు ఎక్కువగా వచ్చిన నేపథ్యంలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజావాణి విన్నపాలను అధికారులు నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ కే శ్రీవాత్సవ, శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, గీత రాధిక, సత్యనారాయణ, ఉపేందర్ రెడ్డి, యాదగిరి రావు, సిసిపి రాజేంద్ర ప్రసాద్ నాయక్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్ చీఫ్ ఎంటమాలజి డాక్టర్ రాంబాబు, ట్యాక్స్ వాల్యుయేషన్ ఆఫీసర్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 10 (జనం సాక్షి)**

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగాజిల్లా కేంద్రమైన సంగారెడ్డి హాస్టల్ గడ్డ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల, ఇస్మాయిల్ ఖాన్ పేట ఉన్నత పాఠశాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని, బడిబాట కార్యక్రమం విజయవంతం కోసం ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ,చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు మెరుగైన విద్య అందించాలని ఉద్దేశంతో అమ్మ ఆదర్శ పాఠశాలలు ఏర్పాటుచేసి ప్రయివేటుకు ధీటుగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తుందని తెలిపారు. ఇంతకు ముందు ఇదే పాఠశాలల్లో చదివిన పిల్లల తల్లిదండ్రులను కలిసి, టీచర్స్, కమిటీ సభ్యులు కలిసి ఇంటింటికి తిరిగి బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేవిధంగా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఓ పిడి జ్యోతి, టిఎస్ఈడబ్ల్యుఐడిసి డిప్యూటీ ఈఈ రాంకుమార్, డిపిఎం జయశ్రీనివాస్, జెడ్పిటీసీ సునీత, ఎంఈఓ వెంకటనర్సింలు, ఎంపిడిఓ యాదగిరి రెడ్డి, అమ్మఆదర్శ పాఠశాల కమిటీచెర్మన్ మన్నే అనసూజ, ప్రధానోపాధ్యాయులు సత్తుకొండ తదితరులు పాల్గొన్నారు.



# పదోన్నతి బాధ్యత పెంచుతుంది

## ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
పదోన్నతి ఉత్సాహంతో పాటు బాధ్యతను పెంచుతుందని నారాయణపేట జిల్లా ఎస్పీ.యోగేష్ గౌతం అన్నారు. సోమవారం నారాయణపేట పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా పనిచేస్తున్న ఎచ్సి 1430 కథలప్ప ఎస్బిలో హెడ్ కానిస్టేబుల్గా పనిచేస్తున్న ఎచ్సి 1481వి రెడ్యానాయక్లు ఏ ఎస్సైలుగా ప్రమోషన్ పొంది జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ ఏ ఎస్సై ర్యాంక్ వన్ స్టార్ను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచు తుంది అని అన్నారు. విధి నిర్వహణలో ఎక్కడ విధులు నిర్వర్తించిన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మంచి సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి సిఐ రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# నిధులున్నా పనులు ప్రారంభించరా..!

- పెండింగ్ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలి
- కలెక్టర్ను కోరిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి టౌన్, జూన్ 10,(జనం సాక్షి):**
వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో మంజూరు అయిన పెండింగ్ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కలక్టర్ను కోరారు. సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి కలెక్టర్ను కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాలలో గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులుకు నిధులు ఉండి కూడా ఆగిపోయాయని, ఇట్టి పనులను వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జేఎన్ టీయూ ఇంజనీరింగ్ కాలేజీ కోసం మొదటి విడత 5కోట్లు,రెండో విడత 32కోట్ల రూపాయలు, అగ్రికల్చర్ కాలేజీకి రూ. ఒక కోటి 50లక్షలు మంజూరయ్యాయని ,వాటిని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బైపాసు రోడ్, 9కి.మీ. వనపర్తి- పెబ్బేరు రోడ్ ,పాలిటెక్నిక్ నుండి రామాలయం వరకు అసం పూర్తిగా ఉన్న రోడ్ విస్తరణ పనులు ప్రారంభించాలని ఎడీఎఫ్ కింద రూ. 20 కోట్లు మంజూరీ కాగా వాటిలో 5 కోట్లు మాత్రమే ఖర్చు చేసినందున మిగతా 15 కోట్ల పనులను వెంటనే చేపట్టాలని కలెక్టర్ను కోరారు. పాలిటెక్నిక్ ప్యాలెస్,నూతన హాస్టల్స్, ఆధునీకరణ, పెబ్బేరు స్టేడియం పనులు ప్రారంభిం చాలన్నారు. చిట్యాల, పీర్లగుట్ట,రాజా పేట, పెద్దగూడెం వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్స్ దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని, ఎస్టి సబ్ ప్లాన్ రోడ్స్, టౌన్ హాల్ పూర్తి చేయాలని సూచించారు. మర్రికుంట సమీపంలో ఏర్పాటు చేసిన వేసైడ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మార్కెట్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని,మెడికల్ కళాశాల వద్ద 33/11 కేవీఏ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, రోడ్ల విస్తరణలో ఇళ్ళు కోల్పోయిన వారికి ప్లాట్లు కేటాయించాలని కలక్టర్ను కోరారు. గతములో ప్రారంభం అయిన పనుల పట్ల పూర్తి అవగాహన ఉన్నందున పెండింగ్ పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ మార్కెట్ చైర్మన్లు పి.రమేష్ గౌడ్, లక్కారెడ్డి, జెడ్పీటీసీలు పద్మ వెంకటేష్, రఘుపత్తిరెడ్డి, ఎంపీపీలు లు శ్రీధర్ రెడ్డి, సేనాపతి, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ విశ్వగురు కావడం ఖాయం

## రాష్ట్ర సీనియర్ నేత నామాజి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారత్ విష్వగురు కావడం ఖాయమని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ అన్నారు. సోమవారం ప్రధాని నరేంద్ర మోడీ తన మూడవ కాల ఖండాన్ని భారత ప్రధానిగా ప్రారంభించడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ విషయంలో భారత మాజీ ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ రికార్డును సమం చేసి చేయడమే కాకుండా మూడవసారి ప్రధానమంత్రిగా ప్రమాణం చేయడం రికార్డు అయితే ప్రధాన మంత్రి పదవి కన్నా ముందు మరో నాలుగు పర్యాయాలు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేయడం నరేంద్ర మోడీ గొప్పతనం అని అన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు అందరికీ సహజమని కానీ ఒక దశాబ్ద కాలం పాటు ప్రధాన మంత్రిగా మరో రెండు దశాబ్దాలు గుజరాత్ ముఖ్యమంత్రిగా పరిపాలన చేసినప్పటికీ ఒక్కటంటే ఒక్క అవినీతి మరక అంటకుండా పాలించడం




నరేంద్ర మోడీకే సాధ్యమైందనీ అన్నారు. అలాంటి ప్రధాని నాయకత్వంలో కార్యకర్తలుగా మనము పనిచేయడం అదృష్టవంతంగా బిజెపి కార్యకర్తలు భావిస్తున్నారన్నారు. ఎన్నికలు అయిపోయాయి ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టడం రాష్ట్ర ముఖ్యమంత్రిపై బాధ్యత ఉందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే తెలంగాణ ప్రజల తరపున మరీ ముఖ్యంగా పాలమూరు జిల్లా ప్రజల తరపున రేవంత్ రెడ్డిని నిలదీస్తామని అన్నారు. ఇదే కాకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యంగా పాలమూరు జిల్లా అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలను భారతీయ జనతా పార్టీ నాయకులుగా మేము సహకరిస్తామని అన్నారు. పాలమూరు ఎంపి అరుణమ్మ కు తప్పకుండా స్థాయికి తగిన పదవి దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ కేంద్రప్రభుత్వ సహాయ న్యాయవాది భాజపా జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్, జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యామ్ సుందర్ ,బిజెపి జిల్లా కార్యదర్శి సుజాత కృష్ణ, పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, ఎ.రాము, మండల అధ్యక్షులు సాయిబన్న, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి, సుజాత, దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ, యువమోర్చా నాయకుడు కమలాపురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యశాఖల వైఫల్యాలపై ప్రజావాణిలో పిర్యాదు



**వనపర్తి బ్యూరో జూన్ 10 (జనం సాక్షి)**
వనపర్తి జిల్లా విద్యాశాఖ, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారులపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బంజార గిరిజన విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ పిర్యాదు చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా లో విద్యాశాఖ వైఫల్యంపై కలెక్టర్ తేజస్ నందలాల్, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు చైర్మన్ చిన్నారెడ్డికి వనపర్తి జిల్లాలో విద్యాశాఖ అధికారులు నిద్రావస్థలో ఉన్నారని జరుతున్న అన్యాయాల గురించి సామాజిక మాధ్యమాలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేదని ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని తెలిపారు.కొత్తకోట మండల పరిధిలో ఉన్న శ్రీనిధి గ్లోబల్ స్కూల్ 50 అడుగుల దూరంలో పెట్రోల్ బంక్ 20 అడుగుల దూరంలో ఉన్న వైన్ షాప్ ఉన్న పాఠశాలకు అనుమతి ఇచ్చిన జిల్లా విద్యాశాఖ ఈ పాఠశాల గుర్తింపు వెంటనే రద్దు చెయ్యాలని కోరారు. వనపర్తి పట్టణ పరిధిలో మామ్స్ విజన్ హై స్కూల్ 2019 వచ్చిన రిజల్ట్స్ 2024 ఫ్లెక్సీ లో కళాశా లలో చదివే విద్యార్థుల మార్కులు వేస్తూ ప్రచారం చేస్తూ తల్లి దండ్రులను తప్పు ద్రోవ పట్టిస్తు ప్రజలను మోసం చేస్తున్నారని అధికారులకు చెప్పిన పెడ చెవిన పెట్టారని వనపర్తి పట్టణం బూటకపు మార్కులు చూపిస్తూ చాలా పాఠశాలు ప్రచారం చేస్తున్నారని కలెక్టర్కి పిర్యాదు చేశారు. వనపర్తి పట్టణ ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో యన్సిసి లేకపోవడంతో విద్యార్థులు నష్ట పోతున్నారని గత సంవత్సరం విద్యార్థులకు అన్యాయం జరిగిందని వివరించారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
సమస్యల పరిష్కారం కోసంమే ప్రజావాణి అని ప్రజావాణి ద్వారా ప్రజలు అందించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించబడిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుండి రెవెన్యూ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ, పంచాయతీ రాజ్, స్త్రీ శిశు, సంక్షేమ శాఖ, ఎస్సి అభివృద్ధి శాఖ, ఇతర శాఖలకు సంబంధించిన




దరఖాస్తులు అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని తహాశీల్దార్ లను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ప్రతి రోజు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా పెండింగ్ దరఖాస్తుల పురోగతి సమీక్షిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ యస్ మోహన్ రావు, డిఅర్ఓ కెవి .రవి కుమార్, జడ్పిసి ఈఓ రాఘవేంద్ర రావు, డిఅర్డిఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో సత్తా చాటాలి

## అథ్లెటిక్స్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మఖ్తల్ జూన్ 10 (జనం సాక్షి)**
మఖ్తల్ ప్రాంత వాసులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటి మఖ్తల్కు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. సోమవారం నివాసంలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 11 పతకాలతో సత్తా చాటిన మక్తల్ లక్ష్య క్రీడాకారులను అభినందించారు. ఈ నెల 6,7 తేదీలలో వరంగల్ జిల్లాలో హన్మకొండ లో జరిగిన 10 వ రాష్ట్ర స్థాయి సీనియర్స్ మరియు కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలో మక్తల్ ఈనాడు లక్ష్య క్రీడాకారులు 7 పతకాలు,చిట్యాల సెంటర్ క్రీడాకారులు 4 పతకాలు సాధించారని కోచ్ జగదీశ్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి తన నివాసంలో మెడల్ తో పాటు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ నిజంగా మన మక్తల్ పట్టణం పేరును రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసికెళ్తున్న క్రీడాకారులకు ప్రత్యేకంగా అభినందనలని, అలాగే ఇంతటి గొప్ప క్రీడాకారులను తయారు చేస్తున్న కోచ్ జగదీష్, రాజులను అభినందనలు తెలియజేశారు. వారికీ అవసరమైన క్రీడాపరికరాలను అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మక్తల్ కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ రెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి, ఎ.రవికుమార్, కావలి రాజేందర్, కావలి ఆంజనేయులు, రంజిత్ రెడ్డి, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు..





# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష


**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యత క్రమంలో సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో ప్రజా వాణి సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్క రించాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, మండలాల తహసిల్దార్లతో వారి పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను వెంటనే జాప్యం లేకుండా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

# ఆరు నెలల్లో మండల కేంద్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

## రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల, జూన్ 10 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు మరియు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావును కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వీపనగండ్ల గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మంత్రి జూపల్లి కృష్ణారావుకు మండల కేంద్రంలోని పలు సమస్యలు విన్నవించారు. మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం మొదటి నుండి అద్దె భవనంలో నడుస్తుందని బిఆర్ఎస్ ప్రభుత్వంలో శిలాఫలకానికి పరిమితమైన తహసీల్దార్ కార్యాలయ సొంత భవనాన్ని కోటి 75 లక్షల రూపాయలతో ఉన్న నూతన తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని ఆరు నెలలు పూర్తి చేస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు కార్యకర్తలతో అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే మంత్రి జూపల్లి కృష్ణారావు కాంట్రాక్టర్ తిరుపతయ్య తో చరవాణి ద్వారా మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ భవన పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రి నిర్మించిన ఇప్పటివరకు అంబులెన్స్ ఏర్పాటు చేయలేదని మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు అంబులెన్స్ మరియు డ్రైవర్ ను వెంటనే నియమించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అదేవిధంగా మండల కేంద్రంలో వసతులు సరిగ్గా లేవన్న పేరుతో ఎస్సీ గురుకుల పాఠశాలను కొత్తకోట కు మార్చారని మంత్రి దృష్టికి తీసుకురాగా త్వరలోనే గురుకుల పాఠశాలను వీపనగండ్ల మండల కేంద్రానికి మారుస్తానని హామీ హామీ ఇచ్చారు. వీపనగండ్ల మండల కేంద్రం నుండి బెక్కెం గ్రామం వెళ్లడానికి రహదారి మార్గాన్ని నిర్మించాలని మంత్రిని కోరగా రహదారి నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తానని తెలపడంతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు శిలాఫలకాలు మాత్రమే వేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, వంగల వెంకట్ రెడ్డి, యువ నాయకులు కావలి మహేష్, మునిగొండ గోపి, మాందాపురం రాజు పాల్గొన్నారు



# బాల కార్మికులను బడిలో చేర్పించేందుకు కృషి చేయండి

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట జూన్ 10 (జనం సాక్షి)**
బాల కార్మికులను బడిలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సోమవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్లో పదవి విరమణ పొందిన ఎంఈఓ అంజయ్య కలసి ఈనెల 15న తన పదవి విరమణ కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం బాల కార్మికుల విజయ గాథ పుస్తకాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగానికి మాత్రమే విశ్రాంతి ఉందని, నిరంతరంగా విశ్రాంతి లేకుండా బాల కార్మికులను బడిలో చేర్పించడానికి కృషి చేయాలన్నారు. 2016 నుండి సదాశివపేట మండలంలో ఉత్తమ బోధనకు బాల కార్మికులు బడిలో చేర్పించుటకు అందులో పేద బాలికలను కస్తూరిబా బాలిక పాఠశాలలో చేర్పించినందుకు డి. అంజయ్యను చింతా ప్రభాకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి

## జడ్పీ సీఈవో కాంతమ్మ

**మల్దకల్ జూన్ 10 (జనం సాక్షి)**
6 నుండి 14 సంవత్సరాల వయసు గల బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని,ఎవరైనా పొలం పనులకు పంపించి బాల కార్మికులుగా మారిస్తే వారిపై లేబర్ అధికారులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని మల్దకల్ మండల ప్రత్యేక అధికారిని సీఈఓ కాంతమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఇన్చార్జి ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల స్థాయి సమన్వయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.పాఠశాల స్థాయిలో గ్రామ విద్యా కమిటీని ఏర్పరిచి,కమ్యూనిటీ ,స్వయం సహాయక మహిళా సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సహాయముతో బడిఈడు పిల్లలను అందరినీ గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మౌలిక సౌకర్యాలు,మధ్యాహ్న భోజనం ,ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు,వర్క్ బుక్కులు ఇవ్వడంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా తల్లిదండ్రులకు చైతన్యపరచాలని అన్నారు. ఇంటింటికి వెళ్లి సర్వే చేసి 6 నుండి 14 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలందరి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని,ఈ విద్యా సంవత్సరంలో బడి మానివేసిన విద్యార్థులు ఒక్కరు కూడా లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని మండల నోడల్ అధికారి నరేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఏఎస్ఐ ఈశ్వరయ్య, ఏపిఎంనరహరి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రమేష్, నరసింహస్వామి, రాజేందర్, హాస్టల్ వార్డెన్ కృష్ణ, అంగన్ వాడి సూపర్వైజర్ నాగరాణి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు, సీఆర్పీలు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యలు పరిష్కరిస్తా


## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సోమవారం మహబూబ్ నగర్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గం లోని ప్రజల చేత స్వయంగా అర్జీలు స్వీకరించారు. అర్జీలు ఇచ్చిన వారి సమస్యలను ఆయన సావధానంగా విన్నారు. తక్షణం పరిష్కారం అయ్యే సమస్యలకు ఆయన వెంటనే అప్పటికప్పుడే పరిష్కారించారు. డబుల్ బెడ్రూం, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, పెన్షన్ల పైన ప్రజలు ఎమ్మెల్యేకు అత్యధిక అర్జీలు అందజేశారు. వాటి పరిష్కారానికి అధికారులను ఆయన ఆదేశించారు. ఎన్నికల కోడ్ వల్ల కొన్ని రోజులుగా ప్రజల యొక్క అర్జీలు తీసుకోలేక పోయామని, ఇకనుంచి ప్రతి రోజూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలను తీర్చడానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.





# రక్త దాత.. జీవన దాత



ప్రతి సంవత్సరం జూన్ 14 న నిర్వహించబడుతుంది . ఈ కార్యక్రమం 2004లో మొదటిసారిగా నాలుగు అంతర్జాతీయ సంస్థలచే నిర్వహించబడింది: ప్రపంచ ఆరోగ్య సంస్థ , ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రెడ్ క్రాస్ మరియు రెడ్ క్రెసెంట్ సొసైటీస్ బీ ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లడ్ డోనర్ ఆర్గనైజేషన్మ మరియు ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ సురక్షితమైన రక్తం మరియు రక్త ఉత్పత్తుల ఆవశ్యకతపై అవగాహన పెంచడానికి మరియు రక్త దాతలకు వారి స్వచ్ఛంద , ప్రాణాలను రక్షించే బహుమతులకు ధన్యవాదాలు.ప్రతి సంవత్సరం మిలియన్ల మంది జీవితాలను రక్షించడంలో సహాయపడుతుంది. ఇది ప్రాణాంతక పరిస్థితులతో బాధపడుతున్న రోగులకు ఎక్కువ కాలం జీవించడంలో మరియు అధిక నాణ్యతతో జీవించడంలో సహాయపడుతుంది మరియు సంక్లిష్టమైన వైద్య మరియు శస్త్రచికిత్సా విధానాలకు మద్దతు ఇస్తుంది. ఇది ప్రసూతి మరియు పెరినాటల్ కేర్‌లో ముఖ్యమైన, ప్రాణాలను రక్షించే పాత్రను కూడా కలిగి ఉంది . సురక్షితమైన మరియు తగినంత రక్తం మరియు రక్త ఉత్పత్తులకు ప్రాప్యత డెలివరీ సమయంలో మరియు ప్రసవం తర్వాత తీవ్రమైన రక్తస్రావం కారణంగా మరణం మరియు వైకల్యం రేటును తగ్గించడంలో సహాయపడుతుంది.

ప్రాణాంతక పరిస్థితులతో బాధపడుతున్న రోగులకు ఎక్కువ కాలం జీవించడానికి మరియు అధిక నాణ్యతతో జీవించడానికి ఇది సహాయపడుతుంది.

2012 ప్రచారం రక్తదానం చేయడం ద్వారా ఏ వ్యక్తి అయినా హీరో కావచ్చనే ఆలోచనపై దృష్టి సారించింది . రక్తాన్ని ఇంకా కృత్రిమంగా తయారు చేయడం సాధ్యం కాదు , కాబట్టి ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ కోసం స్వచ్ఛంద రక్తదానం చాలా ముఖ్యమైనది. చాలా మంది అనామక రక్తదాతలు తమ రక్తదానం ద్వారా ప్రతిరోజూ ప్రాణాలను కాపాడుతున్నారు.

రక్తదానం జీవితాలను రక్షించే బహుమతి. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడిన వ్యక్తుల నుండి కథలను హైలైట్ చేయమని %ఔనూ% అన్ని దేశాలను ప్రోత్సహించింది, సాధారణ రక్తదాతలను రక్తదానం చేయడం కొనసాగించడానికి మరియు మంచి ఆరోగ్యంతో ఉన్న వ్యక్తులు, ముఖ్యంగా యువకులు, రక్తదానం చేయడం ప్రారంభించడానికి ఒక మార్గం. .ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, గర్భం మరియు ప్రసవ సంబంధిత సమస్యలతో ప్రతిరోజూ 800 మంది మహిళలు మరణిస్తున్నారు. ఆఫ్రికాలో 34%, ఆసియాలో 31% మరియు లాటిన్ అమెరికా మరియు కరేబియన్‌లలో 21% ప్రసూతి మరణాలకు తీవ్రమైన రక్తస్రావం కారణం.

%ఔదీణణ% 2014 ప్రచారం యొక్క దృష్టి "తల్లులను రక్షించడానికి సురక్షితమైన రక్తం". ప్రసూతి మరణాలను నివారించడానికి సమగ్ర విధానంలో భాగంగా, అన్ని దేశాలకు సురక్షితమైన రక్తం మరియు రక్త ఉత్పత్తులను సకాలంలో పొందడం ఎందుకు అవసరం అనే దానిపై అవగాహన పెంచడం ఈ ప్రచారం యొక్క లక్ష్యం.

తమ రక్తదానాల ద్వారా ప్రతిరోజూ ప్రాణాలను కాపాడే రక్తదాతలకు ఇది కృతజ్ఞతలు తెలియజేస్తుంది మరియు "ఉచితంగా ఇవ్వండి, తరచుగా ఇవ్వండి" అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది స్వచ్ఛందంగా మరియు క్రమం తప్పకుండా రక్తదానం చేసేలా స్ఫూర్తినిస్తుంది. రక్తదానం ముఖ్యం. ఈ సంవత్సరం ప్రచారం శ్రద్ధ వహిస్తుంది. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడిన వ్యక్తుల కథనాలలో చిరస్మరణీయ సంఘటనలు, సమావేశాలు, మీడియాలో సంబంధిత కథనాల ప్రచురణ, శాస్త్రీయ సమావేశాలు, జాతీయ, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ శాస్త్రీయ పత్రికలపై కథనాల ప్రచురణ మరియు ఇతర కార్యకలాపాలు ఉన్నాయి

ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2023 యొక్క థీమ్ "రక్తాన్ని ఇవ్వండి, ప్లాస్మా ఇవ్వండి, జీవితాన్ని పంచుకోండి, తరచుగా పంచుకోండి".

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కమ్యూనిటీల ఆరోగ్యం మరియు శ్రేయస్సును కాపాడుకోవడంలో రక్తదాతలు పోషించే ముఖ్యమైన పాత్రను ఈ థీమ్ ప్రతిబింబిస్తుంది.

ప్రణాళికాబద్ధమైన చికిత్సలు మరియు తక్షణ జోక్యాలకు రక్తం అవసరమైన వనరు.

ప్రాణాంతక పరిస్థితులతో బాధపడుతున్న రోగులకు ఎక్కువ కాలం జీవించడానికి మరియు అధిక నాణ్యతతో జీవించడానికి ఇది సహాయపడుతుంది. ఇది సంక్లిష్ట వైద్య మరియు శస్త్రచికిత్సా విధానాలకు మద్దతు ఇస్తుంది.

దేశ వ్యాప్తంగా ఏటా 4 కోట్ల యూనిట్ల రక్తం అవసరమవుతుండగా, 40 లక్షల యూనిట్లు మాత్రమే దొరుకుతుంది. దేశ జనాభాలో 50 శాతం మంది రక్తదానం చేయడానికి అర్హులే. అయితే ప్రతి వెయ్యి మందిలో నలుగురే రక్తదానం చేస్తున్నారని అంచనా. దీంతో 70 శా తం మంది రక్తం దొరకక చనిపోతున్నారు.

చాలామందికి రక్తదానంపై సరైన అవగాహన లేదు. రక్తదానం చేస్తే నీరసించిపోతామని, బలహీనపడిపోతామనే భయంతో రక్తం దానం చేయడానికి వెనకడుగు వేస్తున్నారు.

రక్తదానం చేసేందుకు ప్రజల్ని చైతన్యపరచడంతోపాటు రక్తదానం చేసే విషయంలో ప్రజలకు సరైన అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. రక్తదానం అనేది ప్రాణదానంతో సమానం. ఆరోగ్యంగా ఉన్న 18 నుంచి 60 ఏళ్లలోపు రక్తదానం చేయడానికి అర్హులు. ఒక వ్యక్తి తన జీవితకాలంలో దాదాపు 168సార్లు రక్తదానం చేయ్యొచ్చు. ఒకసారి రక్తం ఇచ్చిన తర్వాత మహిళలైతే ఆరు నెలలు, పురుషులు మూడు నెలల తర్వాత మళ్లీ రక్తం ఇవ్వొచ్చు. ఒకసారి రక్తదానం చేస్తే.. ముగ్గురుకి ప్రాణందానం చేయవచ్చు.

**వీరవెల్లి శ్రీలత**
**ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్**
**నేరేడుచర్ల**



# అత్తిమబ్బె 'కవివర కామధేను'

కావించాడు. ఆమెను గురించి తనివితీరా శ్లాఘిస్త ఆనాటి జైన సమాజపద్ధతిని, సామాజిక నడవడిని చక్కగా నిరూపించాడు. అత్తిమబ్బెను అనేక విధాల ప్రశంసిస్త 'భవ్య మనోరథ జన్మభమి', 'ఆసన్నభవ్య', 'జినధర్మపతాక', 'మహాసతి', 'గుణదంక కార్తి', 'జినశాసనదీపిక', 'కవివర కామధేను' వంటి విశేషణాలనుపయెగించాడు. ఆమె కథను వింటే 'బాలికల బలదోషాలన్నీ భగ్నమౌతాయి' అని ఫలశ్రుతిని పలికాడు. 'ఆమె అంగనలందరిలో శీలగుణాదులలో మిన్నయైన 'రావంగన'. ఆమె దర్శన విశుద్ధిని కలిగించు 'జయతాంబిక', 'అజితజినాంబిక' ఇత్యాదిగా కొనియడాడు. మరొక కవి 'బ్రహ్మశివ' సమయపరీక్షలో 'గుణదకణి' 'దానచింతామణి', విమలచరిత్ర 'సజ్జనైక చడామణి' 'జినశాసనరక్షామణి' అని వివిధ విధాల అత్తిమబ్బెను ప్రశంసించాడు. అత్తిమబ్బె ఉజ్వల శీల గుణావళిని కలిగిన వ్యక్తిగా మాత్రమే కాదు మహిమాన్వితురాలైన దివ్యాంగనగా జనులచే పూజితురాలయింది. అత్తిమబ్బె నిజ జీవితకాలంలోనే 'పౌరాణిక' వ్యక్తిగా మన్ననలందుకున్న అపురపమైన వనిత.'దాన చింతామణి' అత్తిమబ్బె కావించిన దానాలు అమోఘమైనవి. ఆమె తాను దానమిచ్చే వస్తువు అత్యుత్తమై ఉండాలి. ఆ వస్తువు ఉపయుక్తమై ఉండాలి. అన్న సమర్పక భావంతో దానమిచ్చిన ఔదార్యవతి. అత్తిమబ్బె చతుర్విధ దానాలను, ఎంతో సంకల్పబలంతో, కేవలం తన ఘనతను చాటుకోవాలని కాక దానాలను ధార్మికనిష్ఠతో కావించింది. ఆమె శాంతినాథపురాణం వేయి ప్రతులను దానమిచ్చి దానాలలోకెల్ల మిన్నయైన శాస్త్రదానాన్ని చేసి 'కావ్యసురభి' అయింది. అంతేకాక ఆమె 1500 "జైన మూర్తులను" విచిత్ర మణిగంటలతోన, రత్నతోరణా లతోన, దీపవలికలతోన, విరాజిల్లే మణిఖచిత పూజాసనలతో పాటు తయరు చేయించి ఎందరికో దానమిచ్చింది. లక్కుండిలో, ఆదినాథుని సుందర చైత్యాలయన్ని నిర్మాణం కావించింది. జైన వసతి ఆలయలను కట్టించింది. వాటిని తన గురువైన "అర్హనంది" పండితునికి గౌరవపూర్వకంగా సమర్పించింది. తాను కావిస్తున్న ధార్మిక సంఘటనలతో సవజశ్రేయస్సును కూడా సంకల్పించి అనేకులు కర్మకారులకు, వాస్తుశిల్ప కారులకు, లిపికారులకు ఉద్యోగావకాశాలను కలిగించి సాటిలేని సాంఘిక అభ్యుదయన్ని సాధించింది. అత్తిమబ్బె ధర్మాన్ననుసరించిన వారికి అనుగ్రహశక్తికాగా, ధర్మవిరోధి జనులకు 'అసిలతగా' పరిణమించింది. ఆమె వీరనారిగా అపారమైన దేశాభివనంతో పోరాడి శత్రుగణాన్ని గెలిచిందని 'ఆ తైలజననిని మీసమున్నవాడెవ్వడ ఎదిరించి నిలువలేడు' అని రన్నకవి వర్ణించాడు. తాను కూడా మీసమున్నవాడే అయినా, తాను అభిమానించిన వనితను కీర్తించడమే పుణ్యంగా భేషజాలను వదిలాడు. అత్తిమబ్బె జీవితంలో అనేక మహిమాన్విత సంఘటనలు జరిగాయి. అందులో రన్నకవి చెప్పిన 'అకాలవృష్టి' వృత్తాంతం ఒకటి. ఆమె బాహుబలి దర్శనానికి కుక్కుటేశ్వర గోమఠానికి కఠిన ఉపవాసంతో కాలి నడకన వెళ్ళగా, ఆమెకు కలిగిన పథశ్రమ నివారణకు అకాలవృష్టి కురిసిందట. ఒకసారి ఆమె నిత్యం పూజించే జినబింబం నదిలో పడిపోగా, ఆ మూర్తి తిరిగి తన చేతికి దొరికేవరకూ ఎనిమిదిరోజులు కటిక ఉపవాసం చేసిందట. మరొకసారి చక్రవర్తి ఆజ్ఞననుసరించి జినమూర్తిని నెత్తిన ధరించి ఉద్ధృత గోదావరీ ప్రవాహంలో కాలినడకను ఆరంభించగా ఆ ప్రవాహం అంతా అణగి ఆమెకు దారినిచ్చిందట. ఆ వృత్తాంతాన్నే బ్రహ్మశివకవి తాను కళ్ళారా చూసినట్లుగా మరల చెప్తాడు. ఆ ప్రవాహ వృత్తాంతం లక్కుండి శాసనంలో కూడా ఉదాహరించ బడి ఉంది. ఒకప్పుడు చాళుక్యరాజు సైన్య శిబిరంలో అగ్ని వ్యాపిస్తే, ఆ చక్రవర్తి అత్తిమబ్బెకు మొరపెట్టు కున్నాడట. ఆమె జిన గంగోదకాన్ని చిముకి అగ్నిని వారించిందట. ఆమెలోని ఆ దిట్టతనానికి, కవులు ఆమెను 'ఛలదంకకార్తి' అని కూడా పిలిచారు.అత్తిమబ్బె రన్ననితో కావ్యాన్ని రాయించడమే కాదు, స్వయంగా పండితురాలు. బ్రహ్మశివకవి ఆమెను 'శౌచి ఘటాంతకి' అని పేర్కొనడం గమనించదగినది. ఆమె బౌద్ధ విద్వాంసులను వాదంలో గెలిచి'ఘటాంతకి' అన్న పేరును పొంది ఉండవచ్చునని పరిశోధకులు భావిస్తారు.అత్తిమబ్బె కథ అంటే ఒక చారిత్రక వ్యక్తి అచంచలమైన విశ్వాసంతో దీక్షతో మహత్తరమైన కార్యాలను చేసి సామాన్య మానవశక్తికి మించిన దివ్యవనితగా ఎదిగిన అమోఘ వృత్తాంతం. పూర్వ తెలుగు కావ్యాలలోన, శాసనాలలోన ఎక్కడా కనబడని స్త్రీస్తుతి ప్రశంసలు కన్నడ సాహిత్యారంభ కాలంలోనే లభించడానికి ఆమె కావించిన ఘనకార్యాచరణలే కారణం.

# కిష్టన్నకు సిల్వర్, బ్రాంజ్ మెడల్స్




**మంచిర్యాల ప్రత్యేక ప్రతినిధి, (జనం సాక్షి) :** 85 ఏండ్ల శటగోపం కిష్టయ్య కు సోమవారం అయోధ్యలో జరుగుతున్న వెటరన్ జాతీయ క్రీడా కారుల పోటిల్లో ఒక బ్రాంజ్, ఒక సిల్వర్ మెడిల్స్ లభించాయి. కిష్టన్న సింగరేణి లోని రామకృష్ణాపూర్ కు చెందిన మాజీ ఉద్యోగి! మంచి క్రీడా కారుడు! ఎన్నో జాతీయ పోటిల్లో పాల్గొని సింగరేణి కీర్తిని నిలిపారు. డిస్కస్ త్రో, షాట్ పుట్‌లో ఆయన సోమవారం పై మెడల్స్ సాధించారు. కిష్టయ్య కు సింగరేణి జేఏసీ చైర్మన్, సీనియర్ పాత్రికేయులు ఎండి. మునీర్ అభినందించారు.

### నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు

# సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి


- ఎస్ఎఫ్ఐ డిమాండ్
- నీట్ అవకతవకలు పై సమగ్ర విచారణ జరిపించాలి, రీ - ఎగ్జామ్ నిర్వహించాలి
- నేషనల్ టెస్టింగ్ ఎజెన్సీ (ఎన్‌టిఏ)ను రద్దు చేయాలని




**కాప్రా, జూన్ 10 (జనంసాక్షి) :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని, మే 5న నిర్వహించిన పరీక్షలో దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుంది. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచేతవిచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు టి.అరుణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, శ్రీనివాస్,శ్రీకాంత్,శ్యామ్, గౌతమ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నాన్న అనురాగంలో...






నాన్నా అనే పిలుపు కోసం అమ్మ పరితపిస్తుంది. మరో నాన్నని సృష్టించడానికి.నాన్నకి సాటి ఎవరూ లేరు. ఎవరూ కారు.ప్రకృతి లో ఆడదవారికి గౌరవాన్ని ,అందించేది నాన్నా అనే పిలుపులోనే.తొలి బీజం వేసి కంటికి కనురెప్పల , అమ్మ కడుపు లోని తన ప్రతి బింబాన్ని చూస్తూ మనసులో రంగుల ప్రపంచాన్ని చూస్తాడు.

అమ్మ బొద్దకి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చినా నాన్న మాత్రం కుటుంబం లోని ప్రతీ ఒక్కరినీ గెలిపించాలని అనుకుంటాడు.

ఒకప్పుడు నాన్న అమ్మని ఇంటికి పరిమితం చేసి నను మోయడానికి నలుగురు కొడుకులు కావాలనుకునే వారు. గౌరవంగా అన్న ,చెల్లి,తమ్ముడూ,అక్క అనే అన్ని బంధాలున్న ఆనందాల పొదరిల్లుని నిర్మించుకున్నాడు. అమ్మకు ఆర్థిక అవసరాలు తీర్చడం కన్నా నాన్న కు ,బిడ్డలకు ,అత్త మామల బాధ్యత హాయిగా ,చూసుకునేది.సంతోషం గా ఉండేవారు.మనవళ్ళు,మనుమ రాండ్రు,తో కథలు ,పాటలు ఆటలు ముచ్చట్లు,పిల్లలు చేసే అల్లరి పనులను.ప్రేమతో వారికి అర్థమయ్యేలా ,మానసిక వైద్యుడు అవసరం లేకుండా పిల్లలను సరైన మార్గం లో నడించే వారు. ఒక పెళ్లి జరిగిన, చిన్న వేడుక జరిగినా పెద్దన్నా, చిన్నన్న, పెద్దక్క, చిన్నక్క,పెద్ద తమ్ముడూ,చిన్న తమ్ముడు, అని కుటుంబం గురించి గొప్పగా చెప్పుకునే వారు. కుటుంబంలో వృత్తి పనులకు సాయం గా పిల్లలను తీసుకొని తమకంటే ఎక్కువ నైపుణ్యం తో చేయగలిగే సామర్థ్యాన్ని తన వారసత్వంగా ఇచ్చేవారు.ఇంటి గౌరవం కాపాడుకునే వారు.కలిసి ఉంటే కలదు సుఖం ,అని భావించే వారు నాన్న ,నాన్నలకు నాన్న.

బీపీ లు షుగరు లు అక్కడ కనిచేవే కావేమో.ప్రకృతిలో మమేకమై ఏ కాలంలో పండే పండ్లు, కూరగాయలు అన్ని ఆస్వా దించేవారు. నాన్న కొంచెం తెలివిగా ఆడపిల్లలు ,మగపిల్లలు సమానమే స్థాయికి తీసుకు వచ్చారు.

ఇంట్లో ఉన్న అమ్మాయిలకు,అబ్బాయిలకు ఒకే రకమైన జ్ఞానం అందించారు. ఉమ్మడి కుటుంబాల నుండి ఆర్థిక స్వేచ్ఛ కోరుకుంటూ వ్యష్టి కుటుంబాలను ,మేము మాకు ఇద్దరూ స్థాయికి తీసుకు వచ్చారు నాన్న. నాన్న శ్రమ ఎప్పుడూ వృథా కాదు.అది అంచెలంచెలుగా ఎదుగుతూ నేటి కాలంలో నాన్నకు సమ ప్రాధాన్యతను ఇస్తూ తనతో పాటుగా అన్ని రంగాల్లోనూ అమ్మను ముందుకు తీసుకెళ్తున్నారు.

అమ్మని గెలిపించటం కోసం తాను వెన్నంటి ఉండి పిల్లల బాధ్యతను తీసుకుంటున్న నాన్నలున్నారు. నాన్న ఎన్ని బాధాలున్న, ఏ మాత్రం మొహం లో తేడా లేకుండా ఆనం దంగా కనిపిస్తాడు. కన్న బిడ్డలకు ,భార్య కు కూడా కనిపించ కుండా తనలో తనే ఏడుస్తాడు .కొండంత ధైర్యంగా తను సాధించనిది తన కొడుకైన సాధించాలని దీవిస్తాడు. అమ్మ పిల్లలను తిట్టే రోజం టూ ఉండదేమో కానీ , కానీ నాన్న మాత్రం ఎప్పుడూ తన బిడ్డ అందరికంటే గొప్పగా ఉండాలనే కోరుకుంటాడు.

ఒకప్పుడు ఉండే నాన్నలకన్న నేటి కాలం నాన్నలు ఇంకా ఆదర్శం గా ఉంటున్నారనిపిస్తుంది.ఉన్న ఒక్క కొడుకు బాగా చదువు కొని ఉద్యోగాల ను చేయడానికి వెళ్తే తనకు దిక్కెవరు ముందుగానే తనకు తను గానే ఒంటరి వాడిగా ,అద్దం లో చందమామను చూసినంత సులువుగా, వీడియో కాల్ లో తన ప్రతి రూపాన్ని చూస్తూ కొడుకును,కోడలిని,మనవడిని చూస్తూ నిండు నూరేళ్ళు జీవించుమని ,దీవిస్తున్నారు. నాన్న మనసుని అర్థం చేసుకున్న వారు తనతో పాటుగా తీసుకెళ్తున్నారు .కొందరు నాన్నలు వాళ్ళని ప్రేమతో. నాన్న తన కుటుంబం కోసం ఎలా తన రక్తాన్ని ప్రేమగ పంచాడో తను కూడా ఒక బిడ్డకు నాన్నగా మారాక నాన్నని ,తనని పెంచిన నాన్నని గెలిపించా లి. తోడుగా చివరి వరకూ ఉండాలి.అదే నాన్న చివరి కోరిక కూడా తన బిడ్డ కలేదురు గా ఉన్నప్పుడే తన ఆత్మ పంచ భూతా ల్లో కలవాలని.ఆ ఆత్మకు శాంతి కలగ డానికి , నెల కి ఒకసారైనా గుర్తు చేసుకోవాలి. సదా నాన్నకి జేజేలు పలకాలి.



**కె. ఉషారాణి**

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయించాలి

### ఇఫ్టూ గౌరవ అధ్యక్షులు టి శ్రీనివాస్




**గోదావరిఖని, ప్రత్యేక ప్రతినిధి, (జనం సాక్షి) :** గోదావరిఖని ఐఎఫ్‌టీయు కార్యాలయంలో సోమవారం తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎండి చాంద్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశం లో ఇఫ్టూ గౌరవ అధ్యక్షులు టి శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం గని కార్మిక వర్గానికి ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని, బొగ్గు ఆధారిత పరిశ్రమలు నెలకొల్పుతామని తద్వారా కోల్‌బెల్ట్ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని, కొత్తగా భూగర్భ ఘనులు ఏర్పాటు చేస్తామని అనేక హామీలు ఇచ్చి విస్మరించి ఒదన్నారు. ఫలితంగా ప్రజలు, గని కార్మికులు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారు.

గతం నుండి పెండింగ్‌లో ఉన్న కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలన్నీ కూడా అమలు చేయిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి వాగ్దానం చేసింద ని ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయింది. సింగరేణిలో కూడా ఎన్నికలు జరిగి ప్రాతినిధ్య గుర్తింపు సంఘాలుగా ఏఐటీయూసీ, ఐఎన్టీయుసిలు సింగరేణిలో కొనసాగుతున్నాయి. కార్మిక సంఘాలుగా వీరు కూడా మేము గెలిస్తే పెండింగ్ సమస్యలు ఐటి మినహాయింపు, పెరుక్స్‌పై జరిగిన కోతను మళ్ళీ ఇప్పించుట, సొంతింటి కల, ఇలాంటి ముఖ్యమైన డిమాండ్లు పరిష్కరిస్తామని కార్మిక వర్గాన్ని నమ్మ బలికారని అన్నారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు రెండు కూడా ఈ రోజున కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉన్నాయి. కనుక సత్వరమే కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయించుటకు పూనుకోవాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం కూడా సత్వరమే తాము ఇచ్చిన హామీల అమలుపట్ల చిత్తశుద్ధిని నిరూపించుకుంటూ తగు చర్యలకు పూనుకొని అమలుకు పూనుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో కార్మిక వర్గంతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ. కృష్ణ, ఉపాధ్యక్షులు ఈ నరేష్,బి అశోక్,టీ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి. ఎండి జాఫర్, పీ కిష్టయ్య, రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి చంద్రగిరి శంకర్, ఎం కొమరయ్య, జె సంతోష్, యూనియన్ ఉపాధ్యక్షులు ఈ. నరేష్ ఎస్ మల్లేష్, ఎన్ సి బాబు తదితరులు పాల్గొన్నారు.

# పాపటపల్లి గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి



**ఖమ్మం, (జనం సాక్షి):** రఘునాథపాలెం మండల పరిధిలోని పాపటపల్లి గ్రామ కార్య దర్శి వెంకటరమణ తన విధులు మానేసి రాజకీయాలు చేస్తున్నాడని పాపటపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దుంపటి నగేష్ ఆరోపించారు. ప్రభుత్వ అధికారి అయ్యుండి రాజకీయాలు చేసే గ్రామ కార్యదర్శి వెంకటరమణ పై చర్యలు తీసుకోవా లని కోరుతూ గ్రామ కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో గ్రామస్తు లు, నాయకులు సోమవారం జిల్లా కలెక్టరుకు ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కార్యదర్శి స్థానికంగా నివాసం ఉండకుండా, రాజకీయ నాయకుడిలా వ్యవహరిస్తున్నాడన్నారు. తనకుపై స్థాయిలో మంత్రులతో సంబంధాలు ఉన్నాయని మాయమాటలు అబద్ధా లు చెబుతూ గ్రామస్తులను తప్పుదారి పట్టిస్తున్నాడని కలెక్టరు కు వివరించారు. గతంలోనూ ఇతను రెండుసార్లు సస్పెండ్ అయ్యాడని, అయినప్పటికీ తన వైఖరిని మార్చుకోలేదని వారు కలెక్టరుకు విన్నవించారు. వినతి పత్రం అందించిన వారిలో గ్రామ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బాబు, దుంపటి సందీప్, ఇనపాల పరశురాం తదితరులు ఉన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలి

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 10 (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరిం చేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ..ఎప్పటి ఫిర్యాదు లను అప్పుడే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో 90 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై

# సత్వర పరిష్కార చర్యలు చూపాలి

## అధికారులకు అదనపు కలెక్టర్ల ఆదేశం



**ఖమ్మం బ్యూరో, జూన్ 10 (జనంసాక్షి):**
"గ్రీవెన్స్ డే"లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత అధికారులకు ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం, గ్రామం నుండి నేలమలిఏసుబాబు, తనకు సర్వే నెంబర్ 133/5లో గల 0.20 ఎకరాల భూమిని వేరే వ్యక్తి ఆక్రమించుకున్నారని, న్యాయం చేయగలందులకు కోరగా, మండల తహశీల్దార్ ను తగుచర్యకై ఆదేశించారు. వేంసూరు మండలం ఎర్రగుంటపాడు నుండి వాసం లక్ష్మయ్య, తనకు 2 ఎకరాల భూమికి పాస్ పుస్తకం ఉన్నట్లు, అట్టి భూమి సర్వేకు దరఖాస్తు చేసినట్లు, సర్వే చేయించగలందులకు కోరగా, సర్వే అండ్ ల్యాండ్ ఏడి ని తగుచర్యలకై ఆదేశించారు. ఎర్రుపాలెం మండలం మామూనూరు మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో తమకు వృత్తి, నైపుణ్య పరీక్షలు నిర్వహించి సభ్యత్వం ఇప్పించగలందులకు కోరగా, జిల్లా మత్స్య శాఖ ఏడి ని పరిశీలించి, తగుచర్యలు తీసుకోవాల్సిందిగా అదనపు కలెక్టర్ అన్నారు. శ్రీరామ్ నగర్, ఖమ్మం కు చెందిన కొత్తపల్లి శ్రీనివాసరావు, తనకు చింతకాని మండలం పాతర్లపాడు లో సర్వే నెం లు 19, 19/ఇ లో 2.04 కుంటల భూమి ఉన్నట్లు, పట్టాదారు కాలంలో, అనుభవదారుని కాలంలో తన తండ్రి పేరుకు బదులుగా ఇతరుల పేర్లు ఉన్నట్లు, ఇట్టి నమోదును సవరించవలసినదిగా కోరగా, తహశీల్దార్ కు తగుచర్య కై ఆదేశించారు. సత్తుపల్లి నుండి పఠాన్ పాష, తనకు పక్షవాతం వచ్చి, కాలు, చేయి పనిచేయక ఇబ్బందులు పడుతున్నట్లు, తనకు వికలాంగుల పెన్షన్ ఇప్పించగలందులకు కోరగా, డిఆర్డీవో ని తగుచర్య కై ఆదేశించారు. పాల్వంచ నుండి ఎండి. అమీనా బేగం, తన కుమారుడు, తన భర్త ఉద్యోగం తీసుకున్నారని, తనను చూసుకుంటానని చెప్పినను, తనను పట్టించుకోవడం లేదని, తన కుమారుని వేతనం నుండి సగం వేతనం ఇప్పించగలందులకు కోరగా, ఆర్డీవో ను తగుచర్య కై ఆదేశించారు. శ్రీరాంనగర్ రోడ్ నెం. 9 నుండి బత్తుల వెంకటేశ్వర్లు, ధ%శీ%సలాపురం సర్వే నెం. 55ఈ, 55ఉ, 55ఊ, 55ఋ, 55ౠ, 55ఌ, 55ౡ గల వెంచర్ లకు లే అవుట్ పర్మిషన్ ఉన్నది, లేనిదీ తెలియజేసి, డాక్యుమెంట్లు ఇప్పించగలందులకు కోరగా, డిపిఓ ను తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి, సిహెచ్. వెంకటరమణ, తాను దివ్యాంగుడినని, ఎంఏ, బిఇడి చదివినట్లు, ఉద్యోగం ఇప్పించగలందులకు కోరగా, జిల్లా ఉపాధికల్పన అధికారిని తగుచర్యకై ఆదేశించారు. ట్రంక్ రోడ్, ఖమ్మం నుండి, జూలకంటి రమణమ్మ, తన భర్త స్వాతంత్ర్య సమరయోధుడిగా పెన్షన్ పొందేవారని, వారు చనిపోయాక ఇబ్బందులు వచ్చాయని, ప్రభుత్వ పథకాలు, ఇంటి స్థలం ఇప్పించగలందులకు కోరగా, కలెక్టరేట్ పర్యవేక్షకుని తగుచర్య కై ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు సర్వే నెం. 7, 10, 11, 12 నందు గల భూముల పాస్ బుక్ దారులు ఎన్ఓసి మంజూరు కు కోరగా జిల్లా పంచాయతీ అధికారిని తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతాండ నుండి బి. సత్యనారాయణ, మున్నేరు బ్రిడ్జి నుండి పెద్దతాండ వరకు వీధి దీపాల ఏర్పాటుకు కోరగా, ఖమ్మం రూరల్ మండల అభివృద్ధి అధికారికి తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్లు పెండింగ్ గ్రీవెన్స్ దరఖాస్తులపై సమీక్షించి, వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి జి. గణేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర గడ్డ.. భట్టి అడ్డ..

## జిల్లా కాంగ్రెస్ నాయకులు సుధాకర్. చెరుకూరి నాగార్జున..



**మధిర ఆర్.సి జూన్ 10 (జనంసాక్షి):**
మధిర మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం 128 కోట్లు కేటాయించడం చారిత్రాత్మకం అని అందుకే మధిర గడ్డ బట్టి అడ్డగా నిరూపితం కానున్నదనిజిల్లా కాంగ్రెస్ నాయకులు చెరుకూరు నాగార్జున, మొండితోక సుధాకర్ లు అన్నారు. మధిర మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజీ నిర్మించడం కోసం మధిర ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 128 కోట్లు మంజూరు చేయటం చారిత్రాత్మకమైన ఘట్టం అని వీరు అభివర్ణించారు అనేక సభల్లో మల్లు భట్టి విక్రమార్క మధిర నా ప్రాణం అంటూ సందర్భం వచ్చినప్పుడల్లా చెబుతూ ఉంటారన్నారు. కార్యకర్తలు కూడా మధిర గడ్డ భట్టి అడ్డ అని ఘంటాపదంగా చెబుతూ ఉంటారు దీనికి తగ్గట్టే మధిర మున్సిపాలిటీ కి 128 కోట్లు అండర్ డ్రైనేజీ కి కేటాయించటమే కాక కాంగ్రెస్ గవర్నమెంట్ కొలువుదీరిన 60 రోజుల్లో మధిర నియోజకవర్గమునకు 370 కోట్ల నిధులు కేటాయించి తన ప్రేమను చాటుకున్నారన్నారు. ఎన్నికల హామీల ను మించి అభివృద్ధికి బాటలు వేయనున్నారని, మధిర లో నియోజకవర్గ ప్రజల సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. మధిర పట్టణంలో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు మల్లు భట్టి విక్రమార్కకు మొండితోక సుధాకర్, చెరుకూరు నాగార్జునలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజల తరఫున కూడా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మధిర రూపురేఖలు మారన్నాయని, రాష్ట్రంలో మధిర ముఖచిత్రం ఎంతో అద్భుతంగా ఉండనున్నట్లు వారు తెలిపారు.



### ప్రజావాణి దరఖాస్తులను

# సత్వరమే పరిష్కరించాలి

## కలెక్టర్ ప్రియాంక అలా

**కొత్తగూడెం,జూన్ 10(జనం సాక్షి):**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారాన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు**

వీరముష్టి శ్రీను తండ్రి నరసింహాయ్య సీతంపేట గ్రామం పినపాక మండలం తాను వికలాంగుడునని ఇంటి వద్ద ఎటువంటి పని చేయలేకపోతున్నాను అని ఆర్థికంగా వెనుకబడి ఉన్నానని తాను ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొందినానని, తమ కార్యాలయంలో గాని ఇతర సంస్థల నందు ఉద్యోగం ఇప్పించగలరని కోరిన దరఖాస్తును జిల్లా ఉపాధి కల్పనా అధికారికిపంపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్ఓ రవీంద్రనాథ్, డి ఆర్ డి ఓ విద్యాచందన, జిల్లా అధికారులందరూపాల్గొన్నారు.

# తిరుమల భక్తులకు గుడ్ న్యూస్..

**దేవరకొండ ఆర్టిసి డిపో నుంచి తిరుపతికి సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభం**

**రిజర్వేషన్ సౌకర్యం కలదు - అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు**

దేవరకొండ జనం సాక్షి జూన్ 10
దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో సోమవారం తిరుపతికి సూపర్ లగ్జరీ బస్సు పునః ప్రారంభించినట్లు అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు తెలిపారు. ఈ బస్సు దేవరకొండ బస్ స్టేషన్ నుంచి ఉదయం 10 గంటలకు బయలుదేరి హైదరాబాద్ చేరుకొని , అక్కడి నుంచి(హైదరాబాద్, ఎంజీబీఎస్) మధ్యాహ్నం 2:30 గంటలకు బయలుదేరి మాల్ 3:30, కొండమల్లేపల్లి 4:30 గంటలకు, హిల్ కాలనీ(నాగార్జునసాగర్) మీదుగా తిరుపతి చేరుకుంటుందని తెలిపారు. ప్రతి రోజు రెగ్యులర్ గా నడుస్తుందని, శ్రీకాళహస్తి, తిరుపతి వెళ్లాల్సిన ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తిరిగి తిరుపతి నుండి మధ్యాహ్నం 1.20 గంటలకు బయలుదేరుతుందని రిజర్వేషన్ సౌకర్యం ఉందని తెలిపారు. భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### కొత్తగూడెం మున్సిపాలిటీలో విలీనమైన

# ఏజెన్సీ ప్రాంతాన్ని తొలగించాలి..

**పీసా చట్టం ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతంలో పంచాయతీ రాజ్ చట్టాలు అమలు చేయాలి.**

**290 రేషన్ కార్డులు కలిగిన చిట్టిరామవరం తండా పేద కుటుంబాలకు 100 రోజుల పని పథకం అమలు చేయాలి.**

**మున్సిపల్ ఎన్నికలను రద్దుచేసి గ్రామపంచాయతీ ఎన్నికలు జరపాలి..**

**చుంచుపల్లి, జూన్ 10 (జనంసాక్షి):**
కొత్తగూడెం మున్సిపాలిటీలో విలీనమైన ఏజెన్సీ ప్రాంతాన్ని తొలగించాలని 11వ వార్డు చిట్టిరామవరం తండాకు చెందిన గిరిజనులు కోరుతున్నారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి లకు అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం గిరిజన నాయకులు రాంబాబు, రాజ్ కుమార్, పూర్ణచందర్, శ్రీనివాస్ నాయక్ మాట్లాడారు. షెడ్యూల్డ్ ప్రాంతంలో మునిసిపల్ చట్టాలను అమలు చేయడం సరికాదన్నారు. పిసా చట్టం ప్రకారం పంచాయతీరాజ్ చట్టాలను అమలుపరచి పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. మొత్తం చిట్టిరామవరం తండాలో 330 గిరిజన కుటుంబాలు నివసిస్తుంటే అందులో 290 కుటుంబాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉండి తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్నారని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉంటూ 100% గిరిజన జనాభా కలిగి, 290 రేషన్ కార్డులు కలిగిన పేద కుటుంబాలకు వందరోజుల పని పథకం అమలు చేయాలన్నారు. రామవరం ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారని అన్నారు. వచ్చే మున్సిపల్ సమావేశాలను అడ్డుకుంటామని, మునిసిపల్ ఎన్నికలను 11వ వార్డు నుండి బహిష్కరిస్తామని వారు ప్రకటించారు. ఇప్పటికే గ్రామ ప్రజల సమక్షంలో ఎన్నికల బహిష్కరణకు సంబంధించిన తీర్మానం చేసుకున్నామని స్పష్టం చేశారు.

# ప్రతి దరఖాస్తును పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
గ్రీవెన్స్ డే లో వచ్చే ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, జడ్పీ. సీఈఓ అప్పారావు, డిఆర్డీఓ పిడి మధుసూదన్ రాజుతో కలసి పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను అధికారులు జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. సూర్యాపేట పట్టణ పరిధిలో గల ఇందిరమ్మ మూడవ ఫేజ్ కాలనీలో, కేసారంలో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులకు ఇల్లులను అప్పగించుటకు 10 టీమ్ లు ఏర్పాటు చేసి సత్వరమే సమస్యని పరిష్కరించి లబ్ధిదారులకు త్వరగా ఇల్లులను అప్పగించాలని సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్ ను ఆదేశించారు. జూన్ 12న పాఠశాలలు పునర్ ప్రారంభం సందర్భంగా పనులు పూర్తయిన అమ్మ ఆదర్శ పాఠశాలలను స్థానిక ఎమ్మెల్యేలచే ప్రారంభించి, విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు వారిచే ఇప్పించాల్సిందిగా ఆర్డీఓలను, డిఈఓకు, ఎంపీడీఓలకు, ఎంఈఓలకు సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో అధికారులు తప్పకుండా హాజరు కావాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో ఎక్కువగా భూసమస్యలకు సంబంధించి 36, ఇతర శాఖలకు సంబంధించి 32 మొత్తం 68 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవ్, డిఈఓ అశోక్, డిపిఓ సురేష్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం, డిటిడిఓ శంకర్, డిడబ్ల్యుఓ వెంకట రమణ, ఏఓ సుదర్శన్ రెడ్డి, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

**అనుమతులు లేని ఇంటర్నేషనల్ స్కూల్స్ రద్దు చేయాలి..**

**అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం..**



**ఖమ్మం అర్బన్, జూన్ 10 (జనంసాక్షి) :**
ఈరోజు పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలు అనుమతులు లేకుండా నడిపిస్తున్న వాటిపై చర్యలు. తీసుకోవాలి. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. ఇంటర్నేషనల్ పాఠశాలలను రద్దు చేయంలి. నూతన విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని. అద్దె భవనలతో నడుపుతున్న హాస్టల్స్ మరియు గురుకులలకు సొంత భవనాలు ఏర్పరచాలి. ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ వినతి పత్రం అందజేయడం జరిగింది...ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంటర్నేషనల్ స్కూల్స్ అనుమతులు లేకుండా నడిపిస్తున్న వాటిని రద్దు అద్దె నడుపుతున్న హాస్టల్ మరియు గురుకులాల్లో సొంత భవనాలను ఏర్పాటు చేయాలని చేయాలని. ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని నూతన విద్య సంవత్సరానికి ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు కల్పించాలని వారు అన్నారు. కానీ ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారులు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక హాస్టల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం ఏమి పట్టించుకోకుండా నిమ్మకి నీరు ఎత్తిన లాగా ఉన్న పరిస్థితి ఖమ్మం జిల్లాలో కనబడుతోంది నూతన విద్యా సంవత్సరం ఈనెల 12వ తారీకు నుంచి ప్రారంభం కాబోతోంది ప్రభుత్వ విద్యాసంస్థల్లో మాలిక వసతులు కల్పించాలని వారు కోరారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి ఇంటర్నేషనల్ స్కూల్ లను రద్దు చేయకుండా ఉంటే అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోకుండా ఉంటే ఇప్పటికైనా నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థలను బలపేతం చేయాలని ప్రభుత్వాన్ని చేస్తున్నాము లేని పక్షంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము..ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు మణికంఠ రామకృష్ణ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## కలెక్టర్ దాసరి చందన



**నల్లగొండ బ్యూరో, జూన్10, (జనంసాక్షి) :**
ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ దాసరి చందన జిల్లా అధికారులను ఆదేశించారు. పార్లమెంటు ఎన్నికలు, వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల అనంతరం తిరిగి సోమవారం ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల వద్ద నుండి వారి సమస్యల పై దరఖాస్తులను స్వీకరించారు. రెండున్నర నెలల తర్వాత తిరిగి నిర్వహించిన ఈ ప్రజా వాని కార్యక్రమానికి జిల్లా కలెక్టరేట్ కు పెద్ద ఎత్తున,దరఖాస్తుదారులు వచ్చి వారి సమస్యలపై జిల్లా కలెక్టర్ కు, అధికారులకు దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా ఫిర్యాదులను స్వీకరిస్తూ జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ కొన్ని ఫిర్యాదులకు అక్కడికక్కడే అధికారులను తన వద్దకు పిలిపించుకొని పరిష్కార మార్గం చేయగా,మరికొన్ని పరిశీలించి,విచారణ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో ఆమె మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులన్నింటిని వెంటనే పరిష్కరించాలని,జాప్యం చేయవద్దని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్,మండల స్థాయిలో వచ్చే దరఖాస్తులను సైతం ఇలాగే పరిష్కరించాలని,ఆ విధంగా అన్ని స్థాయిలలో అధికారులు పనిచేయాలని కోరారు. దరఖాస్తుదారులు సమర్పించిన ఫిర్యాదుల పరిష్కారం గురించి ఫిర్యాదుదారులకు తెలియజేయాలని, పరిష్కారానికి అవకాశం ఉన్న వాటిని పరిష్కరిస్థూ, పరిష్కరించలేని వాటి సమాచారాన్ని సైతం స్పష్టంగా తెలియజేయాల్సిందిగా ఆదేశించారు. సోమవారం నాటి ప్రజావాణి దరఖాస్తులలో వ్యక్తిగత సమస్యలతో పాటు, విద్య,ఉద్యోగం, ఉపాధి,భూమి సంబంధిత ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, డిఆర్ఓ రాజ్యలక్ష్మి తో పాటు,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# పోలీస్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**సమస్యాత్మక పట్టణాలు గ్రామాలపై ప్రత్యేక నిఘా - ప్రజల సేవే లక్ష్యంగా చేసుకొని గుర్తింపు పొందాలని సూచన..**

**దొంగతనాలు,గంజాయి సరఫరా చేసే వారిపట్ల కఠినంగా వ్యవహరించండి..**

**ట్రాఫిక్ పై ప్రత్యేకతనిఘా ఉంచి - రోడ్డుపై వాహనాలతో ఆకతాయిలు చేస్తే కఠినంగా శిక్షించాలి..**

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ జూన్ 10 (జనంసాక్షి) :**
దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సోమవారం తన నివాసంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవరకొండ డి.ఎస్.పి గంటా గిరిబాబు సిఐలు మరియు ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడటంలో ఎవరిని ఉపేక్షించోదని పోలీసు వ్యవస్థను కాపాడాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా దొంగతనాలను అరికట్టుటకు మరియు యువత గంజాయి, ఇతర మత్తు మాదకద్రవ్యలపైన ఉక్కుపాదం మోపాలని సూచించారు. నేరస్తుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకి అందుబాటులో ఉండి, న్యాయం జరిగేలా చూడాలి అని పోలిస్ అధికారులను ఆదేశించారు. కేసుల చేతనలో అత్యధికమైన టెక్నాలజీని ఉపయోగించి పెరుగుతున్న టెక్నాలజీని అందుపుచ్చుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్లో వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని, ప్రతి ఫిర్యాదు పై పారదర్శకంగా విచారణ చేపట్టి వెంటనే చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. బాలికలు మరియు మహిళలపై బలవంతపు వేధింపులు, ఈవ్ టీజింగ్, తప్పుగా ప్రవర్తించిన, వేధించిన కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యాపారులను బెదిరించడం, డబ్బులు వసూలు చేసిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. ఆకతాయిలు రోడ్డుపై వాహనాలతో రేసింగ్, మందుబాబుల డ్రైవింగ్తో దురుసుగా ప్రవర్తిస్తే ఎంతటి వారైనా పెక్షించొద్దని అన్నారు. పార్టీలకు అతీతంగా శాంతిభద్రతల విషయంలో వికాసం కలిగిస్తే ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలనీ అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో దేవరకొండ సీఐ నరసింహులు, మల్లె పెల్లి సీఐ ధనుంజయ, డిండి సీఐ సురేష్ బాబు, ఎస్సైలు రమేష్, సైదులు, రాజు, సతీష్, నరసింహులు,యాదయ్య, సతీష్, ముత్యాల రామ్మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ క్రైమ్ లలో పట్టుబడ్డ వాహనాలకు ఈనెల 13న వేలం పాట..

**తుంగతుర్తి జూన్ 10 (జనంసాక్షి)**
ఎక్సైజ్ క్రైమ్ లలో స్వాధీనం చేసుకున్న వివిధ వాహనాలకు ఈనెల 13న తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సిఐ రజిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సోమవారం మాట్లాడుతూ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో కొందరు ఎక్సైజ్ శాఖ నిబంధనలకు వ్యతిరేకంగా తమ వాహనాలపై సారాయి పటిక బెల్లం తరలిస్తుండగా వారిని అరెస్టు చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం స్వాధీనం చేసుకున్న వాహనాలకు ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు వేలం పాట నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వాహనాలలో టీవీ ఎక్సెల్ బైకులు. హీరో హెూండా. స్ప్లెండర్. ప్యాషన్. బజాజ్ 100. డిస్కవర్. హీరో హెూండా. యమహా. మాస్ట్రో తదితర 12 వాహనాలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు ఉదయం 10 గంటలకు కార్యాలయానికి చేరుకొని ధరావత్తు సొమ్ము చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని కోరారు

# విపణి



## స్టాక్ మార్కెట్ల లాభాలకు బ్రేక్

### స్వల్ప నష్టాలతో ముగిసిన మార్కెట్లు

**ముంబై, :** దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుసగా మూడు సెషన్లలో లాభాలకు బ్రేక్ పడింది. ఐటీ స్టాక్స్‌తోపాటు హెచ్డీఎఫ్సీ బ్యాంక్, మారుతి సుజుకి, బజాజ్ ్గనాన్స్, ఐటీసీ వంటి బ్లూ చిప్ కంపెనీల స్టాక్స్ పతనం కావడంతో సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 203 పాయింట్ల (0.27 శాతం) నష్టంతో 76,490 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 31 పాయింట్ల (0.13 శాతం) పతనంతో 23,259 పాయింట్ల వద్ద స్థిర పడ్డాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ ఇంట్రాడే ట్రేడింగ్‌లో 77,079 పాయింట్ల జీవిత కాల గరిష్టాన్ని తాకింది. సెన్సెక్స్ 77 వేల మార్కును దాటడం ఇదే మొదటిసారి. ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం అంతర్గత ట్రేడింగ్ లో 23,400 పాయింట్ల మార్కును దాటి 23,412 పాయింట్ల ఆల్ టైం గరిష్ట స్థాయికి చేరుకున్నది. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, విప్రో, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ్గ÷నాన్స్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, మారుతి సుజుకి, హెచ్డీఎఫ్సీ బ్యాంకు, టైటాన్, ఐటీసీ స్టాక్స్ 0.5 నుంచి 2.6 శాతం వరకూ నష్టాలతో ముగిశాయి. మరోవైపు బీఎస్ఈ మిడ్ క్యాప్ 0.56 శాతం, బీఎస్ఈ స్మాల్ క్యాప్ ఒక శాతం లాభాలతో ముగిశాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 1.8 శాతం, నిఫ్టీ మెటల్ 0.38 శాతం నష్టపోగా, నిఫ్టీ మీడియా ఇండెక్స్ దాదాపు రెండు శాతం లాభ పడింది.


## కేంద్ర క్యాబినెట్‌కు రాజీనామా వార్తలు..

### క్లారిటీ ఇచ్చిన సురేశ్ గోపి



దిల్లీ: దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టారు. ఆయనతో పాటు 71 మంది కేంద్ర మంత్రులు ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే.
వీరిలో 30 మందికి క్యాబినెట్ హోదా ఉంటుంది. ఈ క్రమంలోనే కేంద్ర క్యాబినెట్‌లో కొనసాగడంపై ఆసక్తి లేదంటూ తనపై వచ్చిన ఆరోపణలపై భాజపా ఎంపీ సురేశ్ గోపి స్పందించారు. అదంతా తప్పుడు సమాచారమని కొట్టిపారేసిన ఆయన.. క్యాబినెట్ నుంచి వైదొలిగే ఉద్దేశం తనకు లేదని క్లారిటీ ఇచ్చారు.ప్రధానితో సహా క్యాబినెట్ మంత్రిగా సురేశ్ గోపి ఆదివారం ప్రమాణం చేశారు. ఈనేపథ్యంలోనే తనకు కేంద్ర మంత్రి పదవిపై ఆసక్తి లేదని.. ఎంపీగా కొనసాగడమే ఇష్టమని ఆయన తెలిపినట్లు వార్తలు పుట్టుకొచ్చాయి. తన అభిప్రాయాన్ని అధిష్ఠానానికి తెలియజేశానని.. తుది నిర్ణయం పార్టీకే వదిలేస్తున్నానని ప్రమాణ కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడినట్లు ఫేక్ సమాచారం ప్రచారమైంది.తనపై వచ్చిన ఊహాగానాలు చర్చనీయాంశంగా మారడంతో సురేశ్ గోపి స్పందించారు. "ప్రధాని మోదీ నేతృత్వంలోని మంత్రిమండలికి నేను రాజీనామా చేస్తానంటూ కొన్ని మీడియా సంస్థలు తప్పుడు సమాచారం ప్రచారం చేశాయి. నాకు అలాంటి ఉద్దేశం లేదు. మోదీ నాయకత్వంలో కేరళ అభివృద్ధి, శ్రేయస్సుకు కట్టుబడి ఉన్నా" అని స్పష్టం చేశారు.ఇదిలాఉండగా.. ఉత్తరాదిలో బలంగా ఉన్న కాషాయ పార్టీ.. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో త్రిశ్శూర్‌లో గెలవడంతో కేరళలో తొలిసారి ఖాతా తెరిచింది. ఆ స్థానం నుంచి భాజపా అభ్యర్థిగా పోటీ చేసిన సినీ నటుడు సురేశ్ గోపి 74 వేల మెజార్టీతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే.

## మణిపుర్ సీఎం సెక్యూరిటీ కాన్వాయ్‌పై కాల్పులు..!



ఇంఫాల్: జాతుల మధ్య వైరంతో అల్లకల్లోలంగా మారిన మణిపుర్ లో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ సెక్యూరిటీ కాన్వాయ్‌పై దాడికి ప్రయత్నాలు జరిగాయి.సోమవారం ఉదయం సాయుధులైన కొందరు తీవ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. సీఎం కార్యాలయానికి చెందిన వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. ఈ ఘటన కాంగ్‌పోక్పి జిల్లాలో చోటుచేసుకొంది.ఇటీవల జిరిబామ్ జిల్లాలో ఓ వ్యక్తిని గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో రాష్ట్రంలో ఉద్రిక్తతలు తీవ్రంగా మారాయి. 70కి పైగా ఇళ్లను తగలబెట్టడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మరికొందరు పౌరులు వేరే చోటుకు పారిపోయినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో తమ వద్ద నుంచి లైసెన్స్ తుపాకులను జప్తు చేయడంతో వాటిని తిరిగి ఇచ్చేయాలంటూ స్థానికులు జిల్లా పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసనకు దిగారు. ఇలా కొన్ని రోజులుగా అశాంతి నెలకొన్న ఈ ప్రాంతాన్ని సందర్శించాలని సీఎం బీరేన్‌సింగ్ అనుకున్నారు. ఈ క్రమంలోనే ఇంఫాల్ నుంచి జిరిబామ్‌కు సీఎం సెక్యూరిటీ కాన్వాయ్ బయల్దేరింది. దీనిపై సాయుధులైన తీవ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో సెక్యూరిటీ సిబ్బందిలో ఒకరు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం.

# ఐటీఆర్ ఫైలింగ్.. ఈ తప్పులు చేయొద్దు..!




పన్ను చెల్లింపుదారులు రిటర్నులు దాఖలు చేసే సమయం ఆసన్నమైంది. సరైన అవగాహన లేకపోయినా లేదా నిపుణుల సహాయం లేకుండా ఐటీఆర్ సమర్పించడం కొంత కష్టమైన విషయమే. చాలామంది జాగ్రత్తగానే ఈ ప్రక్రియను పూర్తి చేస్తారు. కానీ, గడువు సమీపిస్తున్న తరుణంలో తొందర్లో ఒక్కోసారి పొరపాట్లు చేసేస్తుంటారు.
ఐటీఆర్‌లో చేసే తప్పులను సరిదిద్దుకునే వెసులుబాటు ఉంటుంది. రివైజ్డ్ రిటర్నుల దాఖలు చేయడం ద్వారా వాటిని సవరించుకోవచ్చు. కానీ, అందుకోసం ప్రత్యేకంగా సమయం కేటాయించాలి. ఇది కొంత చికాకు పెట్టే అంశం. అందుకే తొలిసారే జాగ్రత్త వహిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఈనేపథ్యంలో రిటర్నులు దాఖలు చేసేటప్పుడు తప్పులు లేకుండా చూసుకునేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చూద్దాం..

**సరైన ఫారం..**
కేంద్ర ప్రత్యక్ష పన్నుల విభాగం ఇప్పటికే ఏడు రకాల ఐటీ ఫారాలను నోటిఫై చేసింది. వీటిలో మీకు ఏది సరైందో చూసి ఎంచుకోవాలి. రూ.50లక్షల వరకూ వేతనం, ఒక ఇంటిపై ఆదాయం, వడ్డీ తదితర మార్గాల్లో ఆదాయం వస్తున్నప్పుడు ఐటీఆర్-1 దాఖలు చేయొచ్చు. వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు, సంస్థలకు రూ.50 లక్షలకు పైగా ఆదాయం ఉన్నప్పుడు ఐటీఆర్-4ను ఎంచుకోవచ్చు. ఐటీఆర్-2ను రూ.50లక్షలకు పైగా ఆదాయం ఉండి, ఒకే ఇంటి ద్వారా ఆదాయం ఉన్నప్పుడు దాఖలు చేయాలి. వృత్తి నిపుణులు, ఐటీఆర్-1, ఐటీఆర్-2ల విషయంలో అనుమానం ఉన్నవారు ఐటీఆర్-3ని ఎంచుకోవచ్చు. షేర్లలో క్రయవిక్రయాలు చేసినప్పుడు మీరు నిర్వహించిన లావాదేవీల ఆధారంగా ఐటీఆర్-2 లేదా ఐటీఆర్ 3ని ఎంచుకోవాల్సి ఉంటుంది. మిగతా పత్రాలు కంపెనీలు, వ్యాపార సంస్థలకు వర్తిస్తాయి.

**బ్యాంకు ఖాతా ధ్రువీకరణ..**
పన్ను చెల్లింపుదారులంతా ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో ముందుగానే తమ బ్యాంకు ఖాతాలను ధ్రువీకరించాల్సి ఉంటుంది. ట్యాక్స్ పేయర్ల ఖాతా యాక్టివ్‌గానే ఉందని ఇది నిర్ధరిస్తుంది. అప్పుడే రిఫండ్లు జమ చేసేందుకు వెసులుబాటు ఉంటుంది.
ఇంటి రుణం తొందరగా తీర్చేద్దాం

**ఐటీఆర్ ఈ-వెరిఫై..**
ఐటీఆర్ దాఖలు చేసిన తర్వాత దాన్ని పన్ను చెల్లింపుదారులు కచ్చితంగా ధ్రువీకరించాలి. అప్పుడే దాఖలు ప్రక్రియ పూర్తయినట్లు. లేదంటే రిటర్నులను పరిగణనలోకి తీసుకోరు. ఐటీఆర్ అప్‌లోడ్ చేసిన 30 రోజుల్లోగా దాన్ని వెరిఫై చేయాల్సి ఉంటుంది.

**మినహాయింపులు..**
ఆదాయపు పన్ను మినహాయింపుల్లో సెక్షన్ 80సీ ప్రధానం. నిబంధనల ప్రకారం ఈ సెక్షన్ కింద వివిధ పెట్టుబడి పథకాల్లో మదుపు చేసి, రూ.1,50,000 వరకూ మినహాయింపు పొందవచ్చు. ఈపీఎఫ్, పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్, గృహరుణం అసలు, పిల్లల ట్యూషన్ ఫీజులు, జీవిత బీమా పాలసీలకు చెల్లించే ప్రీమియం తదితరాలన్నీ ఈ సెక్షన్ పరిధిలోకే వస్తాయి. సెక్షన్ 80డీలో ఆరోగ్య బీమా ప్రీమియం వివరాలు నమోదు చేయాలి. సేవింగ్స్ ఖాతా ద్వారా వచ్చిన వడ్డీ ఆదాయంపై రూ.10,000 వరకు 80టీటీఏ కింద మినహాయింపు కోరవచ్చు. అలాగే వేతనంలో హెచ్ఆర్ఏ లేనట్లయితే అద్దె చెల్లింపులకు 80జీజీ కింద మినహాయింపు ఉంటుంది. పన్ను ఆదా కోసం అన్ని రకాల పెట్టుబడులు, ఖర్చులను రిటర్నులలో సరిగ్గా పేర్కొనాలి.

**ఇతర ఆదాయాలు..**
చాలామంది పన్ను చెల్లింపుదారులు అదనపు మార్గాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఐటీఆర్‌లో చూపించరు. వడ్డీ, కమిషన్ వంటి వాటినుంచి వచ్చే ఇన్‌కమ్‌ను వదిలేస్తుంటారు. వీటన్నింటిపై టీడీఎస్ కట్ చేసి ఉంటారనే ఉద్దేశంతో అవసరం లేదనుకుంటారు. కానీ, ఐటీఆర్‌లో ప్రతీ ఆదాయ మార్గాన్ని పేర్కొనాల్సిందే. లేదంటే తర్వాత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావొచ్చు.

**ఆలస్యం..**
ఐటీఆర్ ఫైలింగ్‌ను గడువులోగా పూర్తి చేయాలి. లేదంటే రూ.1,000 నుంచి రూ.5,000 వరకు జరిమానా చెల్లించాల్సి వస్తుంది. ఆడిట్ అవసరం లేని వ్యక్తులు జులై 31 వరకూ రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది.

**టీడీఎస్ జమ..**
కొన్నిసార్లు ఆదాయపు పన్ను దగ్గర ఉన్న వివరాలకూ, మీ ఫారం-16కూ సరిపోకపోవచ్చు. మీ వద్ద వసూలు చేసిన పన్నును ఆదాయపు పన్ను విభాగానికి జమ చేయకపోవడం వల్ల ఈ వ్యత్యాసం కనిపిస్తుంది. రిటర్నులు దాఖలు చేసేముందు మీ ఫారం-16, ఫారం 16ఏ, 26ఏఎస్, వార్షిక సమాచార నివేదిక (ఏఐఎస్)లను పూర్తిగా పరిశీలించండి. ఏదైనా తేడా ఉంటే మీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి, సరిచేసుకోండి. పొరపాట్లతో రిటర్నులు సమర్పిస్తే నోటీసులు వచ్చే ప్రమాదం ఉంది.

**ఆదాయాలన్నీ..**
ఐటీఆర్ దాఖలు చేసేటప్పుడు అన్ని ఆదాయాలనూ తప్పనిసరిగా నివేదించాలి. కొంతమంది కొన్ని ఆదాయాలను పేర్కొనరు. ఇది చట్టాన్ని ఉల్లంఘించినట్లే. ఆదాయపు పన్ను శాఖ దీన్ని గుర్తిస్తే నోటీసులు పంపే అవకాశం ఉంటుంది. చాలామంది వ్యక్తులు తమ వేతనాన్ని మాత్రమే నమోదు చేస్తారు. బ్యాంకు పొదుపు ఖాతా, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బీమా పాలసీల నుంచి వచ్చిన ఆదాయం, పీపీఎఫ్ వడ్డీలను పట్టించుకోరు. మినహాయింపు పరిధిలోకి వచ్చే ఆదాయ వివరాలనూ రిటర్నులలో చూపించాల్సిందేనని నిబంధనలు చెబుతున్నాయి. మైనర్ పిల్లల పేరుతో పెట్టుబడులు ఉండి, వాటి ద్వారా ఆదాయం వస్తుంటే.. ఆ మొత్తాన్నీ అసెసీ ఆదాయంలో భాగంగానే పరిగణిస్తారు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.00 | ₹ 5.02 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
**హైదరాబాద్**

| ₹65,700 (22 క్యారెట్లు) | ₹71,670 (24 క్యారెట్లు) |
|---|---|

**చెన్నై**

| ₹66,300 (22 క్యారెట్లు) | ₹ 72,330 (24 క్యారెట్లు) |
|---|---|

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 96,200



## ముంబై విమానాశ్రయంలో 72 బంగారు బిస్కెట్లు పట్టివేత

ముంబయి: ముంబయి విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టుబడింది. ఇద్దరు విదేశీ మహిళల వద్ద 32.79కిలోల బరువున్న 72 బంగారు బిస్కెట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వాటిని లోదుస్తులు, బ్యాగుల్లో దాచి తరలించేందుకు ప్రయత్నించి దొరికి పోయారు. అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని తనిఖీ చేయగా.. భారీగా బంగారం బయటపడింది. దీంతో వారిద్దరినీ పోలీసులు అరెస్ట్ చేశారు.

## పేటీఎంలో ఉద్యోగ కోతలు.. సంఖ్యపై రాని స్పష్టత!



దిల్లీ: పేటీఎం బ్రాండ్‌పై ఆర్థిక సేవలను అందిస్తున్న వన్ 97 కమ్యూనికేషన్స్ పెద్ద సంఖ్యలో ఉద్యోగుల్ని తొలగించింది.ఎంతమందిని తొలగించిందీ మాత్రం కంపెనీ అధికారికంగా వెల్లడించలేదు. వారు వేరే సంస్థల్లో ఉద్యోగం సాధించడంలో తాము సాయపడుతున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. 'కంపెనీ పునర్వ్యవస్థీకరణ చర్యల్లో భాగంగా ఉద్యోగ కోతలు చేపట్టాల్సి వచ్చింది. ఉద్యోగ విరమణ చేసిన వారికి వేరే సంస్థలో ఉద్యోగ కల్పించడంలో తోడ్పడుతున్నాం. మా హెచ్ఆర్ టీమ్ 30 సంస్థలతో కలిసి పనిచేస్తోంది" అని పేటీఎం పేర్కొంది.2024 మార్చి నాటికి పేటీఎంలో 36,521 మంది పనిచేస్తున్నారు. అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే ఈ సంఖ్య 3,500 వరకు తగ్గింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై.. రిజర్వ్ బ్యాంక్ చర్యల నేపథ్యంలో పేటీఎం ఉద్యోగ కోతలు చేపట్టింది. ఇప్పుడు మరోసారి ఉద్యోగులకు ఉద్వాసన పలకాలని నిర్ణయించింది. పెండింగ్‌లో ఉన్న బోనస్‌లను సైతం పేటీఎం విడుదల చేసింది. పారదర్శకంగా లేఆఫ్‌ల ప్రక్రియ చేపడుతున్నట్లు కంపెనీ పేర్కొంది. పేటీఎం పేమెట్స్ బ్యాంక్‌పై ఆర్‌బీఐ ఆంక్షల నేపథ్యంలో కంపెనీ నష్టాలు పెరిగాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.167.5 కోట్ల నష్టాలను ప్రకటించిన ఆ సంస్థ.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో చివరి త్రైమాసికంలో నష్టం రూ.550 కోట్లకు పెరిగింది. దీంతో ఫలితాల వెల్లడి సమయంలోనే ఉద్యోగ కోతలుంటాయని సంకేతాలు ఇచ్చింది. ఏఐ వినియోగాన్ని పెంచి తద్వారా పరిమిత సంఖ్యలో ఉద్యోగులతో కొనసాగాలని నిర్ణయానికొచ్చింది. కంపెనీని లాభదాయకతలోకి తీసుకురావడంపై పనిచేస్తున్నట్లు పేర్కొంది.

## ఎన్నికల్లో ఓడినా.. పార్లమెంట్ సభ్యుడు కాకపోయినా.. కేంద్రమంత్రిగా



దిల్లీ: ఎన్నికల ముందు కాంగ్రెస్ నుంచి భాజపాలో చేరిన రవనీత్ సింగ్ బిట్టు.. పంజాబ్‌లో లుథియానా నుంచి పోటీ చేసి ఓటమి చవిచూశారు. రాజ్యసభలోనూ ఆయన సభ్యుడు కాదు. అయితే ఆదివారం జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం విశేషం.వ్యవసాయ చట్టాలకు నిరసనగా 2020లో శిరోమణి అకాలీదళ్ ఎన్డీయే నుంచి బయటకు వెళ్లిపోవడంతో ఈ ఎన్నికల్లో భాజపా ఒంటరిగా బరిలోకి దిగింది. కమలం పార్టీ నుంచి బరిలోకి దిగిన రవనీత్‌ను పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా ఓడించారు. ఈ ఓటమి తర్వాత కూడా ఆయనపై అగ్రనాయకత్వం విశ్వాసంతో ఉంచింది. పంజాబ్‌లో ప్రభావశీల నేత అని భావిస్తోంది. అంతేగాకుండా ఆయన ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ మనవడు. పంజాబ్ వేర్పాటువాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన బియాంత్.. సీఎంగా ఉన్న సమయంలోనే హత్యకు గురయ్యారు. ఆ కుటుంబ వారసుడు కావడం కూడా రవనీత్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడానికి కారణమైందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. మరోపక్క ఖలిస్థానీ సానుభూతిపరులు అమృత్ పాల్ సింగ్, సరబ్‌జిత్ సింగ్ ఖల్సా ఈ ఎన్నికల్లో విజయం సాధించారు. అమృత్‌పాల్ సింగ్ ప్రస్తుతం జైల్లోఉండగా..ఖల్సానేమో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హంతకుడి కుమారుడు కావడం గమనార్హం. ఈ పరిణామాల మధ్య బిట్టుకు ప్రాధాన్యం దక్కింది.ఆయన మోదీ సమావేశానికి వచ్చిన తరుణంలో ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. ప్రధాని నివాసానికి వస్తుండగా.. ఆయన కారు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. దాంతో ఆలస్యంగా వెళ్లకూడదని భావించి.. వాహనం దిగి, పరిగెత్తుకుంటూ సమావేశ వేదిక వద్దకు చేరుకోవడం గమనార్హం. దానికి సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్‌గా మారింది. మరోపక్క, కేరళ నుంచి జార్జ్ కురియన్ కూడా పార్లమెంట్ సభ్యుడు కాకపోయినా సహాయమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈసారి మంత్రి వర్గంలో ఆ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న రెండో నేత ఆయన. క్రైస్తవ వర్గానికి చేరువ అయ్యేందుకు భాజపా వేసిన ఓ అడుగుగా దీనిని పరిగణిస్తున్నారు.

## శాశ్వత నివాస హోదా వచ్చిన కొద్దిరోజులకే.. కెనడాలో భారతీయుడి హత్య



సర్రే: కెనడాలో నివసిస్తున్న ఇండియన్ యువరాజ్ గోయల్ (28) హత్యకు గురయ్యారు. కొందరు దుండగులు ఆయనపై కాల్పులు జరపడంతో ప్రాణాలు కోల్పోయారు.జూన్ 7న ఈ ఘటన జరిగినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.యువరాజ్‌ది పంజాబ్‌లోని లుథియానా. ఉన్నతచదువులు నిమిత్తం 2019లో ఆయన కెనడా వెళ్లారు. ప్రస్తుతం సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా ఉద్యోగం చేస్తున్నారు. ఇటీవల కెనడాలో శాశ్వత నివాస హోదా లభించింది. ఈ క్రమంలోనే శుక్రవారం బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో కాల్పులు జరిగినట్లు పోలీసులకు సమాచారం అందింది. వారు అక్కడికి చేరుకొని యువరాజ్ మృతదేహాన్ని గుర్తించారు. ఈ ఘటనలో నలుగురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకొని, విచారిస్తున్నారు. మృతుడికి ఎలాంటి నేర చరిత్ర లేదని వెల్లడించారు. అయితే ఈ ఘటనకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# జనంసాక్షి జాతీయం అంతర్జాతీయం

## మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అనుకోని అతిథి.. అది పులేనా?

దిల్లీ:
దేశ ప్రధానిగా నరేంద్రమోదీ మరోసారి ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతో పాటు 71 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. రాష్ట్రపతి భవన్ వేదికగా ఆదివారం జరిగిన దేశ, విదేశాలకు చెందిన రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు.
అత్యంత కట్టుదిట్టమైన భద్రతా వలయంలో జరిగిన ఈ వేడుకలో అనుకోని అతిథి ప్రత్యక్షమైంది. ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుండగా.. ఓ జంతువు స్టేజీ వెనక భాగంలో కనిపించింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ప్రధాని సహా పలువురు కీలకమంత్రులు ప్రమాణస్వీకార కార్యక్రమం పూర్తయ్యాక ఈ ఘటన చోటుచేసుకుంది. మధ్యప్రదేశ్ నుంచి భాజపా తరఫున గెలుపొందిన దుర్గాదాస్ ఉయికె ప్రమాణస్వీకారం చేసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ధన్యవాదాలు తెలియజేస్తున్న సమయంలో ఓ జంతువు అటుగా వెళ్లడం కనిపించింది. ప్రమాణ స్వీకార వేదికకు కాస్త దూరంలోనే సంచరించడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.సోషల్‌మీడియా వేదికగా దీనికి సంబంధించిన వీడియో ఒకటి చక్కర్లు కొడుతోంది. తొలుత ఫేక్ వీడియో లేదా ఏఐ జనరేటెడ్ వీడియో అని కొట్టిపారేశారు. తర్వాత ప్రధానమంత్రి కార్యాలయం నిన్న షేర్ చేసిన యూట్యూబ్ లైవ్ ఫీడ్‌ను పరిశీలించినప్పుడు.. ఓ జంతువు సంచరించడం నిజమేనని తేలింది. నడుస్తున్న తీరిని బట్టి అది పులి అని కొందరు.. పిల్లి అయ్యుంటుందని మరికొందరు కామెంట్లు పెడుతున్నారు. ఇంకేదైనా పెంపుడు జంతువు కావొచ్చునన్న ఊహాగానాలూ వెలువడుతున్నాయి. దీనిపై రాష్ట్రపతి భవన్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.





## కేంద్రమంత్రి బండిని కలిసిన నగర బిజెపి కార్పొరేటర్లు

**కరీంనగర్ బ్యూరో, జూన్ 10 (జనంసాక్షి):** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో కరీంనగర్ బిజెపి కార్పొరేటర్లు సోమవారం ఢిల్లీలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కరీంనగర్ పట్టణ ఇన్చార్జి ,1వ డివిజన్ కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ ,పెద్దపల్లి జితేందర్, కాసర్ల ఆనంద్ ,చొప్పరి వేణు తదితరులు ఉన్నారు.

## కేంద్రమంత్రి బండిని కలిసిన గుర్రాల మల్లేశం



**సుల్తానాబాద్,జూన్ 10(జనంసాక్షి) :** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు సీనియర్ బిజెపి నేత మాజీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదివారం జరిగిన మోడీ కేంద్ర కేబినెట్లో కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో అభిమానులు పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లి విరుస్తోంది. సోమవారం మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం ఢిల్లీలో కేంద్రమంత్రి బండి సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుర్రాల మల్లేశం మాట్లాడుతూ బండి సంజయ్ కు కేంద్రంలో మంత్రిగా అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోడీకి గుర్రాల మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర మంత్రిగా బండి సంజయ్ ఇంకా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తారని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయా అని అన్నారు.

## కరాటేలో బ్లాక్‌బెల్ట్ ప్రదానం




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** కరీంనగర్ లో ఇంగ్లీష్ యూనియన్ స్కూల్లో ఆదివారం జరిగిన బ్లాక్ బెల్ట్ గ్రేటింగ్ టెస్ట్ లో వేములవాడ ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ అబ్దుల్ మన్నాన్ వద్ద శిక్షణ పొందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనపరిచారు.బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో కటాస్,కుమ్మితే, వెపన్స్ శిక్షణ పొందిన కనికరపు రాజశేఖర్, ప్రతాప రుషిక్ తేజ,గుడిసె విజయ్ కుమార్ లు చక్కని ప్రదర్శన నిర్వహించారు. వీరికి తెలంగాణ ఒకినావా స్కూల్ చీఫ్ ఎగ్జామినేర్ కె. వసంత్ కుమార్ బ్లాక్ బెల్ట్ లను సర్టిఫికెట్లను అందజేసి వారిని అభినందించారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం



పెద్దపల్లి,జూన్ 10(జనంసాక్షి) : జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ నాన్న మహావీర్ సింగ్ జయంతి పురస్కరించుకొని జూలపల్లి లోని వారి వ్యవసాయ క్షేత్రంలో స్వర్గీయ మహావీర్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రఘువీర్ సింగ్, అనంతరం జూలపల్లి మండల కేంద్రంలోని కొండపోచమ్మ గుడి పునర్నిర్మాణానికి రూ.25 వేల విరాళం అందించడం జరిగింది. రఘువీర్ సింగ్ కుటుంబ సభ్యులు సంపత్ సింగ్,రణ్ వీర్ సింగ్,నాయకులు లోక రవీందర్ రెడ్డి,మంద అంజన్న, పొలగాని సతీష్, మెండ మల్లేశం, మెండ రాజన్న,సిరికొండ కొంరయ్య, కామల్ల లచ్చన్న, మహమ్మద్ అంకూస్, చుక్క మల్లేశం, అబ్బూమియా పాల్గొన్నారు.

### అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి కృషి

**– చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ**

**సిరిసిల్ల పట్టణం (జనంసాక్షి):** అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ అన్నారు సోమవారం అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా రాపెల్లి లక్ష్మీనారాయణ వైస్ చైర్మన్ గా అడ్డగట్ల మురళిలు పదవి బాధ్యతలు చేపట్టగా. వీరితోపాటు డైరెక్టర్లను పలువురు బి ఆర్ స్ నాయకులు పుష్పగుచ్చం అందించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారుసిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, ఎంపిఎస్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, టిఎస్ పిటిడిసిమాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, ,బిఆర్ఎస్ కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ అభివృద్ధికి పాటుపడాలి

- కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు శుభాకాంక్షలు తెలిపిన 'వెలిచాల'
- ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అంతా అభివృద్ధి బాటే..
- కరీంనగర్ ప్రధానమైన సమస్యలపై దృష్టిసారించాలి
- సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్ బ్యూరో, జూన్ 10 (జనంసాక్షి)** కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు తెలంగాణ అభివృద్ధి కోసం పాటు పడతారని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయం లోనే రాజకీయాలని, అనంతరం అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకూ అతీతంగా ఒకరికోకరు పరస్పరమైన సహకారంతో ముందుకువెళ్లడమే ప్రధాన లక్ష్యమని గుర్తు చేశారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు.

**కరీంనగర్‌లో నెలకొన్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించాలి**

కరీంనగర్‌లో నెలకొన్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించాలని కేంద్రమంత్రి బండికి సూచించారు. ముఖ్యంగా డంపింగ్‌యార్డ్ సమస్య పరిష్కరించాలని, కరీంనగర్‌కు ట్రిబుల్ ఐటీ తీసుకురావాలని సిరిసిల్లకు చేనేత సాంకేతిక కేంద్రం తేవడం, కరీంనగర్ నుండి వరంగల్ వరకు హైవే పనులు వేగవంతం చేయటం, హన్మకొండ నుండి సిద్దిపేట హైవే వేగవంతంగా పూర్తి చేయాలి. తీగలగుట్టపల్లి, ఉప్పల్ బ్రిడ్జిలను వేగవంతం చేయడం, గ్రానైట్ పరిశ్రమ సబ్సిడీలు విడుదల, గ్రానైట్ వ్యర్థాల కాలుష్య నిర్వహణ ప్రణాళిక రూపొందించాలన్నారు. సిరిసిల్ల లో నవోదయ కేంద్రం ఏర్పాటు చేయడం, సిరిసిల్లలో చేనేత కార్మికుల సమస్య పరిష్కరించడం, కరీంనగర్ స్మార్ట్‌సిటీలో జరిగిన అవినీతి వెలికితీత, స్మార్ట్ సిటీకి నిధులు తేవడం, కరీంనగర్ రైల్వే స్టేషన్ను ఎఫ్ గ్రేడ్ నుండి డీ గ్రేడ్ కి తీసుకురావాలన్నారు. కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతిరోజు రైలు నడిచే విధంగా చేయడం, హైదరాబాద్, మనోహరాబాద్, సిద్దిపేటకు వచ్చిన రైల్వే లైను కరీంనగర్ కు అతి త్వరగా కనెక్ట్ చేయడం, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న దేవాలయాలకు నిధులు తీసుకురావడం, శాతవాహన యూనివర్సిటీ ని మరింత అభివృద్ధి చేయాలని కరీంనగర్ ప్రజల, ఆదేవుడి దయవల్ల మీకు కేంద్రంలో మంత్రి పదవి లభించిందన్నారు. ఈ పనులను చిత్తశుద్ధితో చేపట్టి మీరు ఇప్పుడు మంత్రిగా ఉన్నందున కరీంనగర్‌ను అభివృద్ధి చేయండని తెలంగాణ రాష్ట్రానికి నిధులు, కేంద్ర మద్దతు అవసరం, స్వంత రాష్ట్రానికి గరిష్ట నిధులు కేటాయించడానికి క్రియాశీల పాత్ర పోషించండని వెలిచాల రాజేందర్‌రావు కోరారు.

# పెద్దపల్లి అభివృద్ధిపై దృష్టి సారించాలి

- పెద్దపల్లి డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలి
- జూలపల్లి వాగుపైన బ్రిడ్జ్ నిర్మించాలి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
- గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, సీనియర్ నేత అమరగాని ప్రదీప్ కుమార్ ల డిమాండ్
- జూలపల్లిలో మహా ధర్నా, రాస్తారోకో



**పెద్దపల్లి,జూన్ 10(జనంసాక్షి) :** జూలపల్లి మండల కేంద్రం నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మాణంలో జాప్యాన్ని నిరసిస్తూ, జూలపల్లి వాగుపైన నూతన బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ సీనియర్ నాయకుడు అమరగాని ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలోలి పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి హాజరయ్యారు. పదేళ్లుగా జూలపల్లి మండల ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని, వెంటనే డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని జూలపల్లి మండల కేంద్రంలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, ప్రదీప్ కుమార్ లు మాట్లాడుతూ గత పదేళ్లుగా పెద్దపల్లికి వెళ్లే రోడ్డు గుంతలమయమై నరకప్రాయంగా మారిందని, తాము చేసిన ఉద్యమాల కారణంగా గత ప్రభుత్వ హయాంలో డబుల్ రోడ్డు నిర్మాణానికై నిధులు మంజూరు చేశామని, గత ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కెటిఆర్ భూమిపూజ చేపించిన ట్లుగా ఫోజులు ఇచ్చారని ఆరోపించారు.పాత బ్రిడ్జ్ సమస్యలు పరిష్కారం కావడం లేదని టి ఆర్ ఎస్ ను ఓడించి కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టామని ,స్థానిక ఎమ్మెల్యే విజ యరమణరావు బాధ్యతలు చేపట్టి ఆరునెలలు గడుస్తున్నా కూడా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఈ రోడ్డు నిర్మాణం పనులకు అతీగతీ లేదన్నారు. కరీంనగర్ వెళ్లే జూలపల్లి ప్రధానరోడ్డులో ఉన్న హుస్సేన్ మియా వాగుపై ఉన్న బ్రిడ్జ్ 50ఏళ్ళు దాటిందని చిన్నపాటి వర్షానికే బ్రిడ్జ్ మునిగిపోతూ రాకపోకలు బంద్ అవుతున్నాయని, పాత బ్రిడ్జ్ స్థానంలో నూతన బ్రిడ్జ్ నిర్మాణం చేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. మండలానికి ఉన్న రెండు ప్రధాన రోడ్లు అయిన పెద్దపల్లి రోడ్డు, వాగుపైన బ్రిడ్జ్ శిథిలమై, గుంతలమయమై గత పదేళ్లుగా ప్రజలు తీవ్ర ఇక్కట్లపాలవుతున్నారని ఆవేదన చెందారు.. రెండురోజుల్లో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేలా, వాగుపైన నూతన బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా స్థానిక ఎమ్మెల్యే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో జిల్లా కేంద్రానికి పాదయాత్ర లు, ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి చేసి పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కంకణాల జ్యోతిబసు, మెండే రాజయ్య, తీగల అశోక్ గౌడ్, పెద్దల్ల ఐలయ్య, దాడి రవీందర్, దొడ్ల రాజిరెడ్డి, గుమ్మడి శంకరయ్య, వేల్పుల ఓదెలు, సతీష్, మేరుగు కనకయ్య, వెంసాని కొమురయ్య, అడ్డగుంట ధర్మరాజు, బొడిగే లక్ష్మణ్ గౌడ్, నగునూరి లక్ష్మీనారాయణ, పేసరు అంజయ్య, గుంటి అశోక్, మీస అభిషేక్, మనోహర్, అమరగాని కుమార్ గౌడ్, ఎల్లేశం, అనిల్ పాల్గొన్నారు.

## క్వార్టర్స్ కౌన్సెలింగ్ క్రమం తప్పకుండా నిర్వహించాలి

**వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి డిమాండ్..**

**గోదావరిఖని, జూన్ 10, (జనంసాక్షి):** సింగరేణి ఆర్‌జీ-వన్ ఏరియాలో దాదాపు మూడు నెలలుగా క్వార్టర్ల కౌన్సెలింగ్ యాజమాన్యం నిర్వహించడం లేదని, మంచిగా ఉన్నాయనుకుంటున్న క్వార్టర్లు కౌన్సెలింగ్ రాకముందే దొడ్డిదారిన అలాట్మెంట్ అయిపోతున్నాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. సీనియారిటీ లేకుండా క్వార్టర్‌ల కేటాయింపులో అనేక అక్రమాలకు, అవినీతికి ఆస్కారమేర్పడుతున్నదని ఆయన పేర్కొన్నారు.క్వార్టర్ల అప్పగింత, కేటాయింపులు ఒక దందాగా నడుస్తున్నాయనేది కార్మిక వర్గంలో చర్చ జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు.ఒక పద్ధతి ప్రకారం, పారదర్శకంగా కేటాయింపులు జరగాల్సి ఉండగా జరగడం లేదని ఆయన ఆరోపించారు.అదేవిధంగా ఖాళీ చేయబడిన ప్రతి క్వార్టర్ కౌన్సెలింగ్ లిస్టులో చేర్చాల్సి ఉండగా అలా జరగడం లేదని ఆయన అన్నారు .క్రమం తప్పకుండా కౌన్సెలిం గ్ నిర్వహిం చాలని, కానీ ఈ విష యం లో యాజమా న్యం విఫలమవుతున్నదని ఆయన ఆరోపిం చారు. పర్సనల్ డిపా ర్ట్మెంట్ అధికారులు ఇందుకు బాధ్యత వహించాలని, రికమండేషన్ లకు పైరవీలకు తావు లేకుండా సీనియార్టీ కలిగిన కార్మికులకు న్యాయం జరగాలని, పైస్థాయి అధికారులు ఈ విషయమై దృష్టి సారించి క్వార్టర్ల కేటాయింపులు అంటేనే కాసుల దందా అనే ఆరోపణలకు ముగింపు పలకాలని ఆయన డిమాండ్ చేశారు. పదవీ విరమణ పొందిన కార్మికులు క్వార్టర్లు అప్పగించేటప్పుడు లేనిపోని కొర్రీలు పెట్టి జాప్యం చేసి గ్రాట్యుటీ చెల్లింపులు మరింత ఆలస్యం చేసి వారిని మనోవేదనకు గురి చేయకూడదని ఒక ప్రకటనలో కోరారు.

## గోవధ నిషేధ చట్టాలను కఠినంగా అమలు చేయాలి

**మున్సిపల్ కార్యాలయన్ని ముట్టడించిన హిందూవాహిని**



**పెద్దపల్లి(జనంసాక్షి) :** జిల్లాలో యధేచ్చగా కొనసాగుతున్న గోవధశాలలను మూసివేయాలని హిందూవాహిని జిల్లా సహ సంయోజక్ ఉయ్యంకార్ సాయి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోవధ చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పెద్దపల్లి మునిసిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. గోవులను తరలించే వాహనాల లైసెన్సులు రద్దు చేయాలని కోరారు. జిల్లా వెంబడి వెళ్ళే రాజీవ్ రహదారి, ఇతర మార్గాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి గోవులను కాపాడే బాధ్యత తీసుకోవాలన్నారు. గత ఏడాదిలాగే గోవధ నిషేధ చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గోవధ చేయడం చట్ట విరుద్ధమని అలాంటి వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. అనంతరం మునిసిపల్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. నగర అధ్యక్షుడు పూసాల శ్యాం, ప్రధాన కార్యదర్శి వెంకట్ సాయి, నాయకులు రాకేష్, వెంకటేష్, అరుణ్ ,రీక్షిత్,పవన్,శ్రీకాంత్, అజయ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



శంకరపట్నం(జనంసాక్షి):ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను సోమవారం శంకరపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి సభ్యులు శంకరపట్నం మండలం మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై కేక్ కట్ చేసింది చేశారు. కొత్తగట్టు మచ్చ గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హిసాముద్దీన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ, మెట్ పల్లి సింగిల్ విండో డైరెక్టర్ కవ్వా పద్మ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చంద్రమౌళి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు తిరుపతి, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు సదానందం, కేశవపట్నం మాజీ సర్పంచ్ రాజ కొమురయ్య గౌడ్, నాయకులు పంజాల వెంకటేశం, గరిగె ప్రభాకర్, తిరుపతి,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 'నీట్' లీకేజ్‌పై విచారణ చేయాలి

**ఏఐఎస్‌ఎఫ్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం**



**గోదావరిఖని(జనంసాక్షి):** నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారని, ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని, విద్యార్థులు,విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారని, ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై,పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## ప్రజా ఆశీర్వాదంతో మూడోసారి ప్రధానిగా మోదీ

**బిజెపి పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్**

**పెద్దపల్లి,జూన్ 10(జనంసాక్షి) :** భారతదేశ ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి భారత ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణి చేసి టపాసులు కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది, ఈ సంధర్బంగా నాయకులు మాట్లాడుతూ ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని రాబోయే అన్నీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త సిద్ధం కావాలని కోరారు ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు కావేటీ రాజగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, గొట్టెముక్కల సురేష్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ , మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేష్ ఓబీసీ మొర్చ మండల అధ్యక్షులు పడాల శ్రీధర్, గుడ్ల సతీష్ పిట్ట వినయ్, పిట్ట భాస్కర్, మోడి సతీష్, కుక్క వంశీ, మదుకరన్, గాదసీ సతీశ్, ఆవుల శ్రీనివాస్, బోడ్డుపల్లి అంజి, ముంజ రాజేందర్ గుండేటి సంజీవ్ మహేష్ సతీష్, కందుల రాజేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# 'గాయత్రి'లో వైఎల్ఎన్ఎస్ విలీనం

**గాయత్రి బ్యాంక్ సీఈవో వనమాల శ్రీనివాస్**



**జగిత్యాల బ్యూరో (జనంసాక్షి):**తెలంగాణ లోని యాదాద్రి భువనగిరి జిల్లా యందలి యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ని తెలంగాణ లోని జగిత్యాల యందు గల గాయత్రికో ఆపరేటవ్ అర్బన్ బ్యాంక్ యందు విలీనం చేయడానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ నుండి ఆమోదం లభించిందని గాయత్రి బ్యాంక్ సీఈఓ వనమల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 10 నుండి అమలులోకి వస్తుందనీ పేర్కొన్నారు. 6 శాఖలతో 170.74 కోట్ల వ్యాపారం కలిగిన బ్యాంక్ సోమవారం గాయత్రి బ్యాంక్ యందు విలీనం చేస్తున్నాం. ఇకపై వై ఎల్ ఎన్ ఎస్ బ్యాంక్ యొ క్క 6 బ్రాంచీలు గాయత్రి బ్యాంక్ యొక్క బ్రాం చీలుగా పని చేస్తాయనీ,ఈ సవత్సరంథానికి 60 బ్రాంచీలు చేరుకోవాలని లక్యంగా పెట్టుకున్నామనీ, వ్యాపార పరంగా చూసినట్లయితే, విలీనం అనంతరం రు: 1635.86 కోట్ల డిపాజిట్స్ రు 1177.82 కోట్ల రుణాల తో రు. 2813.68 కోట్ల వ్యాపారానికి చేరుకున్నాము. అలాగే గాయత్రి బ్యాంక్ 7.49 లక్షల కస్టమర్ బేస్ తో సౌత్ ఇండియా లోనే అగ్ర స్థానంలో ఉండగా వై ఎల్ ఎన్ ఎస్ బ్యాంక్ 23 వేల ఖాతాదారులను కలిగి ఉండగా విలీనంతో 7.69 లక్షలను కలిగి ఉన్నమనీ , రాబోవు కాలం లో ఒక మిలియన్ కస్టమర్ బేస్ కి చెరవలేనన్న లక్ష్యం తో పని చేస్తున్నామన్నారు.డిజిటల్ కార్యకలాపాల యొక్క అన్ని రంగాలలో ముందున్నామని తెలిపారు.



## ఎమ్మెల్యే కౌషిక్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- కరీంనగర్ పట్టణ లారీ ఓనర్లు

**కరీంనగర్ బ్యూరో, జూన్ 10 (జనం సాక్షి) :** లారీ ఓనర్ల పట్ల ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను కరీంనగర్ పట్టణ లారీ ఓనర్లు ఖండించారు. సోమవారం ప్రెస్ భవన్ లో నిర్వహించిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్.టి.పి.సి లో బొగ్గు వినియోగించిన తరువాత వచ్చేవేస్ట్ మెటిరియల్ బూడిద రూపంలో ఎక్కువగా పోగుపడుతుందని అలాంటి కాలష్య కారకాన్ని రోడ్ లు వేసే నేషనల్ హై వే అథారిటీ అఫ్ ఇండియా కు ఉచితంగా సరఫరా చేస్తున్న వెస్ట్ మెటిరియల్ కు వెబిల్ ఉండదన్న విషయం కౌశిక్ రెడ్డి గ్రహించాలని కోరారు. ఒక ప్రక్క డిజీల్ ధరలు పెరిగి, కిరాయిలు లేక ఇన్స్టాల్ మెంట్లు కట్టలేక చాలా ఇబ్బందులలో ఉన్న తమకు ఇబ్బంది కలిగించడం సమంజసం కాదని అన్నారు. 20సంవత్సరాల నుండి లారీలు కొని నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న తమకు ఏ రోజు కూడా ఏ శాసన సభ్యుడు లారీలను నిలిపివేసి ఇబ్బంది పెట్టలేదని వాపోయారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి మధ్యన ఏమైనా ఇబ్బంది ఉంటే రాజకీయంగా ఎదుర్కొవాలి కానీ, రెక్కాడితే డొక్కాడని లారీ ఓనర్ల ను అడ్డం పెట్టి మంత్రి పై విమర్శలు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఇ.చిరంజీవి గౌడ్ , శ్రీనివాస్, ఎండీ తాలీబు, ఎండీ. తాహెర్, సయ్యద్ శివాజుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## కుళాయిల సర్వేను సజావుగా చేపట్టాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి(జనం సాక్షి):** గ్రామపంచాయతీలో కుళాయిల సమగ్ర సర్వే ను పంచాయతీ కార్యదర్శులు సజావుగా చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్లో సోమవారం పంచాయతీ కార్యదర్శులకు మిషన్ భగీరథ నీరు అందే సమగ్ర వివరాలను సేకరించే విధానంపై శిక్షణ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి సర్వే వివరాలు సేకరించి వివరాలను మొబైల్ యాప్ లో నిక్షిప్తం చేయాలని చెప్పారు. సమగ్ర వివరాలను తర్వాత ప్రభుత్వానికి నివేదిస్తామని వెల్లడించారు. మిషన్ భగీరథ పథకంలో ఏర్పాటు చేసిన ఇంటింటా తాగునీటి పరిస్థితిపై సమగ్ర సర్వే చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు సక్రమంగా వస్తుందా, నల్ల కనెక్షన్ ఉందా, ఆ కుటుంబానికి నీరు సరిపోతుందా, కొత్త గృహాలకు తాగునీటి సదుపాయం ఉంది. లేనిది వంటి విషయాలు తెలుసుకోవడానికి ప్రభుత్వం ఇంటింటా సమగ్ర సర్వేను నిర్వహిస్తుందని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను తెలుసుకునేందుకు కృషి చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలను తెలుసుకోవడానికి పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి కార్యకర్తలు, ఐకెపి, ఉపాధి హామీ సిబ్బందిని సర్వేలో భాగస్వామ్యం చేయనున్నట్లు వెల్లడించారు. నల్లాల సమాచారాన్ని ప్రత్యేకంగా భగీరథ మొబైల్ యాప్ లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఆయా గృహాలకు వెళ్లిన సిబ్బంది యజమాని, కుటుంబ సభ్యుల వివరాలు, సెల్ ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్ నమోదు చేసుకోవాలని చెప్పారు. లబ్ధిదారుడితో కలిపి ఇంటి ఫోటో, కుళాయిల ఫోటోలు తీసి యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. గ్రామాల వారిగా సేకరించిన సమాచారం మండలాలకు, ఆ తర్వాత జిల్లాకు చేరుతుందని వెల్లడించారు. వివరాలు మొత్తం క్రోడీకరించిన తర్వాత అన్ని ఇళ్లలోని కుళాయిలకు నీటి సరఫరా ఏ విధంగా చేయాలనేది ప్రభుత్వ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

## గని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి



గోదావరిఖని(జనంసాక్షి): సింగరేణి సంస్థ డైరెక్టర్-పా ఎన్‌వీకే శ్రీనివాసును సింగరేణి కోల్‌మెన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) శ్రేణులు కలిసి సింగరేణి వ్యాప్తంగా తరచూ జరుగుతున్న ప్రమాదాల నివారణకు జాతీయ కార్మిక సంఘాలకు సేఫ్టీ కమిటీలలో ప్రాతినిధ్యం కల్పించాలని అధ్యక్షులు బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య విజ్ఞప్తి చేశారురక్షణకుతో కూడిన ఉత్పత్తి,ఉత్పాదకతను సాధించుటకు రక్షణ కమిటీలలో జాతీయ సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ..జాతీయ,అంతర్జాతీయ నియమనిబంధనలు కొనసాగించాలని కోరారు.వై.సారంగపాణి, ఆకుల హరిణ్, పల్లె శ్రీనివాస్, సంగాని సాంబయ్య, పోతరాజు భాస్కర్, మేడ రామ్మూర్తి, మాత్మ లింగయ్య, తాంద్ర మొగిలి, షేక్ రోహిత్ బాబా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నితీశ్, బాబులను రెచ్చగొడుతున్న ఇండియాకూటమి

నితీష్‌తో పొత్తు పెట్టుకున్నామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రమాణానికి ముందు కొత్త కేబినెట్‌కు మోదీ దిశానిర్దేశర చేశారని.. మంత్రులు నడుచుకోవాల్సిన విధానంపై హితబోధ చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. మోదీ కేబినెట్‌లో మరోసారి చోటు దక్కడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి శుభాకాంక్షలు తెలుపుతున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా కేబినెట్ మంత్రిగా పనిచేశానని, ఇప్పుడు రెండోసారి కేంద్ర మంత్రిగా అవకాశం వచ్చిందని చెప్పారు. కేంద్ర క్యాబినెట్‌లో ఎలాంటి శాఖ ఇచ్చిన సమర్ధవంతంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. తనను ఎంపీగా గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి గతంలో కూడా ఎన్నో ప్రాజెక్టులు తీసుకొచ్చానన్నారు. కొందరు రాజకీయంగా తనను విభేదించి.. కామెంట్లు చేసే మూర్ఖులను అసలు పట్టించుకోనన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు టెక్స్టైల్ పార్కు, రైల్వే ప్రాజెక్టులు , కేంద్ర సంస్థలు తీసుకొచ్చానని కిషన్ రెడ్డి తెలిపారు.

## విభజన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

విడుదలకు కృషి చేయాలని కోరారు. ప్రాజెక్టుల సాధనకు చర్యలు తీసుకోవాలన్నారు. మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ ఆదివారం సాయంత్రం ప్రమాణం చేశారు. ప్రధాని తర్వాత ప్రమాణం పూర్తిచేసిన 71 మంది కేంద్రమంత్రుల్లో 30 మందికి క్యాబినెట్ హోదా దక్కింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి కేంద్ర కేబినెట్ బెర్త్ దక్కించుకున్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమర్, కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు భూపతిరాజు శ్రీనివాసవర్మకు సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రెండు రాష్ట్రాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి, రావాల్సిన నిధులపై శక్తివంచన లేకుండా కృషిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. విభజన చట్టంలోని అంశాల అమలు, కేంద్రం నుండి తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన నిధులు, పథకాలు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాల్సిందిగా కోరారు. తెలంగాణ నుంచి ఇద్దరు బీజేపీ ఎంపీలు.. ఏపీ నుంచి ఇద్దరు టీడీపీ ఎంపీలకు అవకాశం లభించింది. కిషన్‌రెడ్డి, కింజారపు రామ్మోహన్ నాయుడు కు కేబినెట్ హోదా దక్కగా.. బండి సంజయ్ కుమర్ కు స్వతంత్ర హోదా, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ కు సహాయక మంత్రులుగా అవకాశం లభించింది.

# సూపర్-8కు అర్హత సాధించకుండానే ఒమన్ ఇంటిదారి



యూఎస్ఏ, వెస్టిండీస్ వేదికలుగా రసవత్తరంగా సాగుతున్న ఐసీసీ మెన్స్ టీ20 ప్రపంచకప్ 2024లో మొదటి వికెట్ పడింది. మెగా టోర్నీ గ్రూప్-బి నుంచి పసికూన ఒమన్ నిష్క్రమించింది. ఆదివారం (జూన్ 9) స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓడిపోవడంతో.. ఒమన్ అధికారికంగా ప్రపంచకప్ నుంచి వైదొలిగింది. దాంతో మెగా టోర్నీ నుంచి నిష్క్రమించిన మొదటి జట్టుగా ఒమన్ నిలిచింది. టీ20 ప్రపంచకప్ 2024లో ఇప్పటివరకు ఒమన్ మూడు మ్యాచ్‌లు ఆడగా.. మూడింటిలోనూ ఓడింది. నమీబియా, ఆస్ట్రేలియా, స్కాట్లాండ్‌లపై ఒమన్ ఓడింది. దాంతో ఒమన్ సూపర్-8కు అర్హత సాధించకుండానే ఇంటిదారి పట్టింది. ఇక నామమాత్రమైన చివరి మ్యాచ్ జూన్ 13న ఇంగ్లండ్‌తో ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచినా, ఓడినా ఒమన్ టోర్నీ నుంచి నిష్క్రమించనుంది. న్యూజిలాండ్, పాకిస్తాన్, ఇంగ్లండ్, శ్రీలంకలు కూడా గ్రూప్ స్టేజ్ దాడటం కష్టంగానే ఉంది. ఆదివారం ఆంటిగ్వా వేదికగా ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో స్కాట్లాండ్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఒమన్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. ప్రతిక్ అథవాలే (54) అర్ధ సెంచరీ చేశాడు. లక్ష్య ఛేదనలో స్కాట్లాండ్ 13.1 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. బ్రాండెన్ మెక్‌ముల్లెన్ (61 నాటౌట్), జార్జ్ మున్సే (41) చెలరేగారు.

# మా టీమ్ ఓటమికి కారణం ఇమాద్ వసీమ్

## పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సలీమ్ మాలిక్



టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్ మరో ఓటమిని చవిచూసింది. పసికూన అమెరికాపై ఓడిన పాక్.. తాజాగా టీమిండియా చేతుల్లోనూ పరాభవం ఎదుర్కొంది. భారత్ నిర్దేశించిన 120 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో పాక్ (113/7) విఫలమైంది. తమ జట్టు ఓటమికి భారత అద్భుతమైన బౌలింగ్‌తో పాటు పాక్ బ్యాటర్ల తప్పిదాలే కారణమని పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సలీమ్ మాలిక్ పేర్కొన్నాడు. ఇమాద్ వసీమ్ ఇన్నింగ్స్ గమనిస్తే.. అతడు ఉద్దేశపూర్వకంగానే బంతులు వృథా చేసినట్లు అనిపించిందని ఆరోపించాడు. పాకిస్తాన్ ఇన్నింగ్స్‌లో మొత్తం 120 బంతుల్లో 59 బంతులు డాట్స్‌లే ఉండడం గమనార్హం. కీలక సమయంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఇమాద్.. 23 బంతులు ఎదుర్కొని కేవలం 15 పరుగులు మాత్రమే చేశాడు. దాంతో ఇమాద్ వల్లే లక్ష్య ఛేదన మరింత సంక్లిష్టంగా మారిందని సలీమ్ మాలిక్ విమర్శించాడు. 'ఓసారి ఇమాద్ వసీమ్ ఇన్నింగ్స్‌ను గమనించండి. చివర్లో దూకుడుగా ఆడాల్సి ఉన్నా.. ఆడలేదు. బంతులను బాగా వృథా చేశాడు. దీంతో లక్ష్య ఛేదన కష్టంగా మారిపోయింది. ఒకవేళ ఇమాద్ కొన్ని పరుగులు చేసి ఉంటే.. పాక్ గెలిచేందుకు అవకాశం ఉండేది' అని ఓ టీవీ కార్యక్రమంలో సలీమ్ అన్నాడు. ఇదే చర్చలో పాల్గొన్న పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది కూడా ఓటమిపై స్పందించాడు. 'పాక్ డ్రెస్సింగ్ రూమ్‌లో మంచి వాతావరణం ఉన్నట్లు లేదు. కెప్టెన్ బాబర్ ఆజామ్‌తో ఆటగాళ్లకు సమస్యలు ఉన్నాయేమో. జట్టులోని ప్రతి ఒక్కరికి కెప్టెన్ మద్దతుగా నిలవాలి. జట్టును నాశనం చేయాలన్నా లేదా మంచి టీమ్‌గా మార్చాలన్నా సారథికే సాధ్యం. ఈ టోర్నీ ముగిసిన తర్వాత దీనిపై వివరంగా మాట్లాడతా. ఇప్పుడు మాట్లాడితే నేను షహీన్ అఫ్రిదికి మద్దతుగా మాట్లాడుతున్నా అంటారు.

# భారత బ్యాటర్లపై గవాస్కర్ ఆగ్రహం!



టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్‌పై భారత్ విజయం సాధించింది. పసికూన ఐర్లాండ్‌ను చిత్తుగా ఓడించిన రోహిత్ సేన.. చిరకాల ప్రత్యర్థి పాక్‌పై మాత్రం తృటిలో ఓటమి నుంచి బయటపడింది. బౌలర్లకు సహకరించే న్యూయార్క్ పిచ్‌పై తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 19 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. లక్ష్య ఛేదనలో పాక్ 113/7 స్కోరుకే పరిమితమైంది. భారత్ విజయం సాధించినప్పటికీ.. బ్యాటర్ల బ్యాటింగ్ తీరు అందరినీ నిరాశపర్చింది. ఈ నేపథ్యంలో టీమిండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. మరీ ఇంత నిర్లక్ష్యంగా ఆడుతారా? అని మండిపడ్డాడు. 'పాకిస్థాన్‌పై భారత బ్యాటర్ల ప్రదర్శన నన్ను తీవ్ర నిరాశకు గురి చేసింది. షాట్ల ఎంపికలో చాలా నిర్లక్ష్యం వహించారు. మ్యాచ్‌ను మనోళ్లు తేలిగ్గా తీసుకున్నట్లు అనిపించింది. ప్రతి బంతిని సులువుగా కొట్టేస్తామన్న అహంభావంతో ఆడారు. ఇన్నింగ్స్ తొలి బంతి నుంచే దూకుడుగా ఆడేద్దామని అనుకున్నట్లుంది. ఇది ఐర్లాండ్ బౌలింగ్ ఎటాక్ కాదు. ఏదో చిన్న టీమ్ బౌలింగ్ చేసినట్లు భారత బ్యాటర్లు భావించారు. ఇక్కడ ఐర్లాండ్ జట్టును అగౌరవపరచాలని నేను అనలేదు. పాకిస్తాన్ వంటి అనుభవం కలిగిన బౌలింగ్ యూనిట్‌ను ఎదుర్కొనేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఆడాలి. ఇంకా ఓ ఓవర్ మిగిలి ఉండగానే.. భారత్ ఆలౌట్ కావడం బాధపెట్టే అంశం. చివరి ఓవర్లో మరో 5-6 పరుగులు చేస్తే.. ప్రత్యర్థిపై ఇంకా ఒత్తిడి పెరిగేది' అని సునీల్ గవాస్కర్ అన్నాడు.

# రోహిత్ భారత్‌ను విజయం దిశగా నడిపించాడు: పాంటింగ్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం రికీ పాంటింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. రోహిత్ శర్మ అద్భుత కెప్టెన్సీతోనే పాకిస్థాన్‌పై టీమిండియా విజయం సాధించిందని చెప్పాడు. టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 6 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. బౌలింగ్‌లో నిప్పులు చెరిగిన బుమ్రా కారణంగానే టీమిండియా విజయం సాధించిందని పలువురు మాజీ క్రికెటర్లు అభిప్రాయపడ్డారు. అయితే రికీ పాంటింగ్ మాత్రం.. రోహిత్ శర్మ అద్భుత కెప్టెన్సీతోనే 120 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా డిఫెండ్ చేయగలిగిందని తెలిపాడు.





# శివమ్ దూబేపై వేటు?

టీ20 ప్రపంచకప్ 2024లో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. గ్రూప్-ఏలో భాగంగా బుధవారం న్యూయార్క్‌లోని నాసా కౌంటీ స్టేడియం వేదికగా ఆతిథ్య అమెరికాతో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది.

ఐర్లాండ్, పాకిస్థాన్‌పై విజయం సాధించిన టీమిండియా రెట్టించిన ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతుండగా.. యూఎస్ఏ కూడా పాకిస్థాన్, కెనడాను ఓడించి మరో సంచలన విజయాన్ని నమోదు చేయాలనే పట్టుదలతో ఉంది. ఈ మ్యాచ్ గెలిచిన జట్టు గ్రూప్-ఏ నుంచి అధికారికంగా సూపర్-8కు అర్హత సాధించనుంది. వర్షం కారణంగా రద్దయితే మాత్రం పాకిస్థాన్ సూపర్ 8 చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించనుంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఒకే కాంబినేషన్‌తో బరిలోకి దిగిన టీమిండియా.. అమెరికాతో పోరులో తుది జట్టులో ఒక మార్పు చేసే అవకాశం ఉంది. స్పెషలిస్ట్ బ్యాటర్‌గా సంజూ శాంసన్, యశస్వి జైస్వాల్‌లో ఒకరికి అవకాశం ఇవ్వనుంది. దాని కోసం పాకిస్థాన్‌తో దారుణంగా విఫలమైన శివమ్ దూబేపై వేటు వేయనుంది. అతను రెండు మ్యాచ్‌ల్లో అటు బ్యాట్, ఇటు బంతితో రాణించిందేం లేదు. శివమ్ దూబేతో రోహిత్ ఒక్క ఓవర్ కూడా వేయించలేదు. ఈ క్రమంలోనే అతన్ని పక్కనపెట్టి స్పెషలిస్ట్ బ్యాటర్లు అయిన యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్‌ల్లో ఒకరిని తుది జట్టులోకి తీసుకోవాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తోంది. యశస్వి జైస్వాల్ ఆడేందుకే ఎక్కువ అవకాశం ఉంది. ఓపెనర్‌గా విరాట్ కోహ్లీ 1, 4 దారుణంగా విఫలమవడంతో అతన్ని ఫస్ట్ డౌన్‌లో ఆడించాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఈ క్రమంలోనే యశస్వి జైస్వాల్‌ను ఓపెనర్‌గా ఆడించిన విరాట్ కోహ్లీ మూడో స్థానంలో బ్యాటింగ్ చేయించాలనుకుంటోంది. పవర్ ప్లేలో దూకుడుగా ఆడే సామర్థ్యం యశస్వి జైస్వాల్‌కు ఉంది. పేస్ త్రయం జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్ అదరగొడుతుండగా..ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌లు దుమ్మురేపుతున్నారు. కానీ మరో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఇప్పటి వరకు వికెట్ల ఖాతా తెరవలేదు. అయితే అతని స్థానానికి ఇప్పుడే వచ్చిన ముప్పు ఏం లేదు. స్పెషలిస్ట్ స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్‌లకు మరోసారి నిరాశే ఎదురవ్వనుంది.

# టీ20ల్లో జస్ప్రీత్ బుమ్రా అరుదైన రికార్డు!

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అరుదైన రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన మూడో భారత బౌలర్‌గా నిలిచాడు. టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్‌పై మూడు వికెట్స్ పడగొట్టిన బుమ్రా.. ఈ రికార్డును నెలకొల్పాడు. టీ20ల్లో ఇప్పటివరకు బుమ్రా 64 మ్యాచ్‌ల్లో 79 వికెట్లు తీశాడు. ఈ క్రమంలో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను అధిగమించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు ముందు జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యాలు చెరో 76 వికెట్లు తీసి సమంగా ఉన్నారు. పాక్‌పై బుమ్రా 3 వికెట్స్ తీయగా.. హార్దిక్ 2 వికెట్లు పడగొట్టాడు. టీ20ల్లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా మణికట్టు స్పిన్నర్ యుజ్వేంద్ర చహల్ ఉన్నాడు. యూజీ 80 మ్యాచ్‌ల్లో 96 వికెట్స్ పడగొట్టాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన రికార్డు న్యూజీలాండ్ సీనియర్ పేసర్ టీమ్ సౌథీ పేరుపై ఉంది. అతడు 123 మ్యాచ్‌ల్లో 157 వికెట్స్ తీశాడు. టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్‌ను భారత్ ఓడించడంలో జస్ప్రీత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. మూడు వికెట్లు తీసి.. పాక్‌ను దెబ్బ కొట్టాడు. పొదుపైన బౌలింగ్‌తో పాక్ బ్యాటర్లను ఓ ఆటాడుకున్నాడు. తన కోటా 4 ఓవర్లలో 14 రన్స్ ఇచ్చి 3 వికెట్స్ పడగొట్టాడు. సంచలన బౌలింగ్‌తో ఆకట్టుకున్న బుమ్రాను 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు వరించింది.

# రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**శామీర్ పేట (జనం సాక్షి ) :** రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ ఏడిఏ వెంకట్రాంరెడ్డి హెచ్చరించారు. సోమవారం మూడు చింతలపల్లి మండలంలోని పలు విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు నకిలీ విత్త నాలు విక్రయించిన, గడువు మీరిన విత్తనాలు విక్రయించిన డీలర్లపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని, విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే రైతులకు రసీదులు అందజేయాలని దుకాణంధారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ యాదగిరి, సీడ్ సర్టిఫికేషన్ అధికారి మహేష్, మూడు చింతలపల్లి మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ కేబినేట్‌లో చేరడం అదృష్టం

- కేరళ అభివృద్ధికి తనవంతు కృషి
- దుష్ప్రచారాలను నమ్మొద్దన్న మంత్రి సురేశ్ గోపి



**న్యూఢిల్లీ,జూన్10 (జనం సాక్షి ) :** మోడీ కేబినేట్‌లో చేరడం ఓ అదృష్టమని కేరళ బిజెపి నుంచి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నటుడు సురేశ్ గోపి అన్నారు. కొన్ని మీడియా ప్లాట్ ఫామ్స్‌లో తనపై అప్పుడే దుష్ప్రచారాలు మొదలు పెట్టామని అన్నారు. తనపై వస్తున్న తప్పుడు ప్రచారాలను కేంద్రమంత్రిసురేశ్ గోపి ఖండించారు. కేంద్రమంత్రివర్గం నుంచి తాను రిజైన్ చేస్తారంటూ వస్తున్న వార్తలను తప్పు బట్టారు. ప్రధాని మోదీ నేతృత్వంలో కేరళ అభివృద్ధి చేసేందుకు తాము కలిసి కట్టుగా ఉన్నామని ట్వీట్ చేశారు. లోక్ సభ ఎన్నికల్లో కేరళలోని త్రిస్సూర్ ఎంపీగా గెలుపొందారు. దీంతో తొలిసారి మోదీ ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 'కొన్ని మీడియా సంస్థలు తాను కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నానంటూ తప్పుడు వార్తను ప్రచారంలోకి తెచ్చాయి. అది పూర్తిగా అబద్ధం. ప్రధాని మోదీ నాయకత్వంలో కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తాము కృతనిశ్చయంతో ఉన్నాం' అని సురేష్ గోపి తన పోస్టులో తెలిపారు. కాగా కేరళ నుంచి బీజేపీ తొలి లోక్‌సభ ఎంపీగా ఎన్నికైన సురేష్ గోపీ త్రిస్సూర్‌లో 74 వేల ఓట్లతో విజయం సాధించారు. లోక్‌సభ ఎంపీగా ఎన్నికయ్యే ముందు సురేష్ గోపీ 2022 వరకు రాజ్యసభ ఎంపీగా కూడా ఉన్నారు. ఆయన రాజ్యసభకు నామినేట్ అయ్యారు. కేంద్ర మంత్రిగా సురేష్ గోపి ఆదివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానిగా మోదీ మూడోసారి ఆదివారంన ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్డీయేలోని మిత్ర పక్షాలకు 11 మందికి మంత్రి పదవులు దక్కాయి. కేంద్ర మంత్రుల్లో 43 మంది పార్లమెంట్‌లో మూడు పర్యాయాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేసిన వారు కాగా, 39 మంది ఇంతకు ముందు కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నారు.

# వైకాపా సైకోలు జైలుకెళ్లడం ఖాయం

## 11 సీట్లే ఇచ్చిన ఆగని దాడులు: పట్టాభి

**విజయవాడ, జూన్ 10 (జనం సాక్షి ) :** వైఎస్సార్సీపి సైకో మూకలు జైలుకెళ్లడానికి సిద్ధం కావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హెచ్చరించారు. ప్రజలు మక్కెలు విరగొట్టి 11సీట్లతో మోకాళ్లపై కూర్చోబెట్టినా వైసీపీ నేతల అరాచకాలు ఆగడంలేదని ధ్వజమెత్తారు. కర్నూలు జిల్లాలో టీడీపీ నేత గిరినాథ్‌ను వైసీపీ సైకో మూకలు దారుణంగా హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. టీడీపీ కార్యాయలంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ.. టీడీపీ కార్యాకర్తలపై లెక్కలేనన్ని దాడులు చేశారని చెప్పారు. టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాదయాత్రపై 22 సార్లు దాడి చేశారని దుయ్యబట్టారు. ఆనాడు వైసీపీకి ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. చెన్నుపాటి గాంధీపై దాడిచేసి కన్ను పోగొట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎర్రగొండపాలెం, నందిగామలో చంద్రబాబు పర్యటనలపై దాడిచేశారన్నారు. తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిపై చాలాసార్లు దాడి చేశారు... అప్పుడు వైసీపీ నేతలకు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? అని నిలదీశారు.

తనపై దాడిచేసి తన బిడ్డను భయపెట్టినప్పుడు వైసీపీ సైకోలకు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తుందని స్పష్టం చేశారు. కూటమి పార్టీలు ప్రజాస్వామ్య పరిరక్షణ కట్టుబడి ఉన్నాయని ఉద్ఘాటించారు. తెలుగుదేశం హింసను ప్రేరేపించదు... చంద్రబాబు ప్రజాస్వామ్య విలువలను తమకు ఎప్పుడూ గుర్తు చేస్తారని వివరించారు. ఏపీలో ఎక్కడా భౌతికదాడులు జరగవు.. వైసీపీ నేతలు భయపడాల్సిన పనిలేదన్నారు. ఐసీపీ సెక్షన్ల పవరేంటో చూపిస్తాం.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టామని వార్నింగ్ ఇచ్చారు. లోకేశ్ రెడ్ బుక్ రియాల్టీ ఏంటో చూపిస్తామని పట్టాభి రామ్ పేర్కొన్నారు.

# కమిషనర్ ఆదేశాలు బేఖాతర్

- పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు
- నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు జారీ
- పరదాల చాటున అదనపు అంతస్తులు



**మల్కాజిగిరి, జూన్ 10 (జనంసాక్షి) :** అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఓవైపు జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ అవేమీ పట్టించుకోకుండా మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కమిషనర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు.జిహెచ్ఎంసి యాప్,వెబ్ సైట్,ఎక్స్ ట్విట్టర్,వాట్సాప్,ఆన్ లైన్,దినపత్రికల కథనాలు, లిఖితపూర్వక ఫిర్యాదులపై ఆన్ లైన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి కార్యాలయంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి,ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తే అధికారులపై ప్రజలకు పూర్తి నమ్మకం వస్తుందని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. మల్కాజిగిరి సర్కిల్ అధికారులు అవేమీ పట్టించుకోకుండా,ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయలు గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.బండ చెరువు పరిసర ప్రాంతాలలో టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు మంజూరు చేసి అదనపు అంతస్తుల నిర్మాణానికి లోపాయి కారి ఒప్పందం కుదుర్చుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని దీంతో శానిటేషన్ సమస్యలు ఎదురవుతాయని స్థానికులు వాపోతున్నారు. గౌతమ్ నగర్,కాకతీయ నగర్ లో సెట్ బ్యాక్‌లు లేకుండా రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణం,పరదాల చాటున పాత భవనాలపై అదనపు అంతస్తులు,రోడ్డును ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై,స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్తే నోటీసులు జారీ చేసి జేబులు నింపుకుంటున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో అధికారులు బిజీ



ఉండడంతో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం, కిందిస్థాయి అధికారుల చేతివాటంతో మల్కాజిగిరి సర్కిల్ లోని ఆరు డివిజన్ లలో అక్రమ నిర్మాణాలు మూడు పువ్వులు ఆరుకాయలుగా వెలుస్తూ టౌన్ ప్లానింగ్ అధికారుల జోబులు నింపుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై ఉన్నతాధికారులు స్పందించకపోవడంతో స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు స్పందించి మల్కాజిగిరిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.



## నూతన మున్సిపల్ నిర్మాణ

# పనులు వేగంగా పూర్తి చేయాలి

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**శంషాబాద్, జూన్ 10 ( జనంసాక్షి ) :** శంషాబాద్ నూతన మున్సిపల్ కార్యాలయ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం అధికారులను ఆదేశించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ నూతన భవనం 14వ వార్డు మినీ ఫంక్షన్ హాల్ పనులను శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా రెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, కమిషనర్ సుమన్ రావులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ మున్సిపల్ నూతన భవన పనులు చివరి దశలో ఉన్నాయని వాటిని త్వరగాతిన పూర్తిచేయాలని సూచించారు. 14వ వార్డు ఇంద్రారెడ్డి కాలనీలో నిర్మాణం చేపడుతున్న మినీ ఫంక్షన్ హాల్ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నిర్మాణం పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
11 జూన్ 2024

# కాళేశ్వరంపై న్యాయ విచారణ కొనసాగుతోంది

- నిర్మాణ సంస్థల ప్రతినిధులను కూడా విచారణకు పిలుస్తాం..
- జస్టిస్ పీసీ ఘోష్



హైదరాబాద్, జూన్ 10 (జనంసాక్షి) : కాళేశ్వరం ప్రాజెక్టుపై చేపడుతున్న న్యాయ విచారణ కొనసాగుతోందని జస్టిస్ పీసీ ఘోష్ తెలిపారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను పరిశీలించామని పేర్కొన్నారు. బ్యారేజీల ఇంజినీర్ల నుంచి వివరాలు తీసుకున్నామని, నిర్మాణ సంస్థల ప్రతినిధులను విచారణకు పిలుస్తామని స్పష్టం చేశారు. లోపాలు ఎక్కడున్నాయో తెలుసుకుంటున్నామని, పూర్తిగా నిర్ధారణకు వచ్చాకే నివేదిక ఇస్తానని వెల్లడించారు. హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం పనిచేసిన ఇంజినీర్లతో ఆయన సమావేశమయ్యారు. విశ్రాంత ఇంజినీర్ ఇన్ ఛీఫ్ మురళీధర్ రావు కూడా పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరయ్యారు. మేడిగడ్డ సహా కాళేశ్వరం ఆనకట్టలకు సంబంధించి లోపాలు ఎక్కడున్నాయో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామని విచారణ కమిషన్ ఛైర్ పర్సన్ జస్టిస్ పీసీ ఘోష్ చెప్పారు. సాంకేతిక అంశాలపై విచారణ తర్వాత ఆర్థిక అంశాలపై దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. విచారణ ప్రక్రియ కొనసాగుతోందని, మూడు ఆనకట్టలను తాను స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు. విచారణ ప్రక్రియలో భాగంగా విశ్రాంత ఈఎన్సీలు మురళీధర్, నల్లా వెంకటేశ్వర్లు, నరేందర్ రెడ్డి, సీఈ చంద్రశేఖర్, ఎస్ఈ బసవరాజు, ఈఈలు యాదగిరి, ఓంకార్ సింగ్ ఇవాళ కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై వారి నుంచి వివరాలు తీసుకున్నారు.

**నిపుణుల కమిటీ కూడా నివేదిక**

డిజైన్లు, నిర్మాణం, నమూనా అధ్యయనాలు, నిర్వహణ, తదితరాల గురించి ఘోష్ తెలుసుకున్నారు. నిర్మాణ సంస్థల ప్రతినిధులను కూడా పిలుస్తానన్నారు. పూర్తిగా నిర్ధారణకు వచ్చాకే నివేదిక ఇస్తానని తెలిపారు. నెలాఖరులోగా గడువు ముగిసే అంశాన్ని ప్రభుత్వం చూసుకుంటుందని జస్టిస్ చెప్పారు. ఆనకట్టలను పరిశీలన చేసిన నిపుణుల కమిటీ కూడా నివేదిక ఇస్తుందని వివరించారు. కమిషన్కు వచ్చిన ఫిర్యాదుల్లో చాల అంశాలు ఉన్నాయని భూసేకరణ, పరిహారం అంశాలను కూడా కొందరు పేర్కొన్నారని వెల్లడించారు. కమిషన్కు సంబంధం లేని అంశాలపై ప్రభుత్వానికి సూచనలు చేస్తామని చెప్పారు. విజిలెన్స్ విభాగం అన్ని వివరాలు ఇచ్చిందని, వాటిని కూడా పరిశీలిస్తానని అన్నారు. కమిషన్ పని కాకపోయినా ప్రజల కోసం తగిన రక్షణ చర్యలు, మరమ్మతులు చేయాలని చెప్పానని అందుకు అనుగుణంగా ఇంజినీర్లు, సంస్థలు పనులు చేస్తున్నాయని జస్టిస్ పీసీ ఘోష్ తెలిపారు.

# డిపెండెంట్‌ల వయో పరిమితి 40 ఏండ్లకు పెంపు

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



సింగరేణి లో డిపెండెంట్ ఎంప్లాయ్ మెంట్ వయో పరిమితి ని ఐదు ఏండ్లు పెంచారు. చాలా కాలంగా కార్మికుల, డిపెండెంట్ల డిమాండ్ మేరకు 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు డిపెండెంట్ ల ఉద్యోగాల వయసు పెంపు కు సంబంధించి సింగరేణి యాజమాన్యం సర్కులర్ జారీ చేసింది. ఎస్టీ లకు సంబంధించి ఈ వయసును 45 ఏండ్లకు పెంచారు. సింగరేణి లోని అన్ని కార్మికసంఘాల వినతి మేరకు రాష్ట్ర ప్రభుత్వం పై నిర్ణయం తీసుకున్నది. సింగరేణి సీఎండీ ఎన్. బలరాం ఆదేశం మేరకు సర్కులర్ ఇచ్చారు. ఈ సర్కులర్ 2018 నుంచి అమలు లోకి వస్తుంది. డిపెండెంట్ లకు ఇది పెద్ద ఊరట గా పేర్కొనవచ్చు! సీఎండీ బలరాం కు కార్మికులు, డిపెండెంట్ లు ధన్యవాదములు తెలిపారు.

# కాటారం యువకునికి పూణేలో జాతీయ సేవా రత్న అవార్డు



కాటారం, జూన్ 10 (జనంసాక్షి) : మహారాష్ట్ర పూణేలో బహుజన సాహిత్య అకాడమీ నిర్వహించిన 4వ వెస్టన్ ఇండియా కాన్ఫరెన్స్ ( 4వ పశ్చిమ భారతదేశ కాన్ఫరెన్స్) కార్యక్రమంలో కాటారం గ్రామ నివాసి, స్వయం కృషి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు కొట్టే సతీష్ జాతీయ సేవా రత్న అవార్డు అందుకు న్నారు. విదేశాలలో ఉన్నత విద్య , స్వదేశంలో గ్రామీణ అభివృద్ధిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సొంత ఊర్లో స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నం దుకు కొట్టే సతీష్ కి జాతీయ సేవా రత్న అవార్డు ఇవ్వడం జరిగిందని నిర్వాహకులు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో పాటమ్మ తోటే ప్రాణం నాకు చదువులమ్మ ఫెమ్ సింగర్ రాంబాబు చేతుల మీదుగా సతీష్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్న తర్వాత తనమీద ఇంకా బాధ్యత పెరిగిందని కొట్టే సతీష్ తెలియజేశారు.

# ఎన్డీయేలో మిత్రపక్షాలకు ప్రాధాన్యం తక్కువే

- అజిత్ పవార్‌కు కేబినేట్ హోదా ఎందకు దక్కలేదు
- ఎంపి సుప్రియా సూలే వ్యాఖ్యలు



ముంబయి, జూన్10 (జనంసాక్షి) : ఎన్‌డిఎలో మిత్ర పక్షాలకు సమాన ప్రాధాన్యత ఉండదని ఎన్‌సిపి (శరద్‌పవార్) ఎంపి సుప్రియా సూలే వ్యాఖ్యానించారు. మోడీ నూతన కేబినెట్‌లో అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపికి చోటు దక్కకపోవడంపై ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. అజిత్‌పవార్‌కు కేబినెట్ హోదా దక్కకపోవడంలో పెద్ద ఆశ్చర్యమేమీ లేదని, గత పదేళ్లుగా తన మిత్రపక్షాల పట్ల బిజెపి వ్యవహరిస్తున్న తీరును తాను గమనించానని అన్నారు. ఎన్‌డిఎ కూటమిలో వారికి సమాన ప్రాతినిథ్యం ఉండదని విమర్శించారు. తన తండ్రి శరద్ పవార్ స్థాపించిన నేషనల్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) వ్యవస్థాపక దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం పూణెలో ఆమె మీడియాతో మాట్లాడారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో ఎన్‌సిపి మిత్రపక్షంగా పనిచేసింది. మన్మోహన్ సింగ్ ప్రభుత్వం శరద్ పవార్ పట్ల విశ్వాసం, ప్రేమ కనబరిచింది. ఆ సమయంలో పార్టీకి ఎనిమిది లేదా తొమ్మిది మంది ఎంపిలు మాత్రమే ఉన్నప్పటికీ ఆయనకు రెండున్నర మంత్రిత్వ శాఖలను కేటాయించారు' అని అన్నారు. కాంగ్రెస్ ఎంపిల సంఖ్యను పట్టించుకోలేదని, మిత్రపక్షాలకు తగిన గౌరవం కల్పించిందని అన్నారు. మహారాష్ట్రలోని గత మహావికాస్ అఘాడీ ప్రభుత్వంలోనూ అందరూ ఒకరినొకరు గౌరవంగా చూసుకున్నారని అన్నారు. తాము ఏ ఫార్ములాకు కట్టుబడలేదని అన్నారు. కానీ ఎన్‌డిఎ కూటమిలో బిజెపి మిత్ర పక్షాలకు సమాన హోదా కల్పించదని ఎద్దేవా చేశారు. ఎన్‌డిఎ మొదటి కేబినెట్ సమావేశంపై స్పందిస్తూ.. మోడీ ప్రభుత్వం రైతులకు పూర్తి రుణ మాఫీ మంజూరు చేయాలని సూచించారు. రైతులపై ఒత్తిడి లేకుండా రుణమాఫీ ప్రకటించాలని, పాలు, ఉల్లి ధరలపై తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

# మోడీ కేబినెట్‌లో చేరడం అదృష్టం

- కేరళ అభివృద్ధికి తనవంతు కృషి
- దుష్ప్రచారాలను నమ్మొద్దన్న మంత్రి సురేశ్ గోపి



న్యూఢిల్లీ, జూన్10 (జనంసాక్షి) : మోడీ కేబినేట్‌లో చేరడం ఓ అదృష్టమని కేరళ బిజెపి నుంచి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నటుడు సురేశ్ గోపి అన్నారు. కొన్ని మీడియా ప్లాట్ ఫామ్స్‌లో తనపై అప్పుడే దుష్ప్రచారాలు మొదలు పెట్టామని అన్నారు. తనపై వస్తున్న తప్పుడు ప్రచారాలను కేంద్రమంత్రి సురేశ్ గోపి ఖండించారు. కేంద్రమంత్రివర్గం నుంచి తాను రిజైన్ చేస్తారంటూ వస్తున్న వార్తలను తప్పు బట్టారు. ప్రధాని మోదీ నేతృత్వంలో కేరళ అభివృద్ధి చేసేందుకు తాము కలిసి కట్టుగా ఉన్నామని ట్వీట్ చేశారు. లోక్ సభ ఎన్నికల్లో కేరళలోని త్రిస్సూర్ ఎంపీగా గెలుపొందారు. దీంతో తొలిసారి మోదీ ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 'కొన్ని మీడియా సంస్థలు తాను కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నానంటూ తప్పుడు వార్తను ప్రచారంలోకి తెచ్చాయి. అది పూర్తిగా అబద్ధం. ప్రధాని మోదీ నాయకత్వంలో కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తాము కృతనిశ్చయంతో ఉన్నాం' అని సురేష్ గోపి తన పోస్టులో తెలిపారు. కాగా కేరళ నుంచి బీజేపీ తొలి లోక్‌సభ ఎంపీగా ఎన్నికైన సురేష్ గోపీ త్రిస్సూర్‌లో 74 వేల ఓట్లతో విజయం సాధించారు. లోక్‌సభ ఎంపీగా ఎన్నికయ్యే ముందు సురేష్ గోపీ 2022 వరకు రాజ్యసభ ఎంపీగా కూడా ఉన్నారు. ఆయన రాజ్యసభకు నామినేట్ అయ్యారు. కేంద్ర మంత్రిగా సురేష్ గోపి ఆదివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానిగా మోదీ మూడోసారి ఆదివారంన ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్డీయేలోని మిత్ర పక్షాలకు 11 మందికి మంత్రి పదవులు దక్కాయి. కేంద్ర మంత్రుల్లో 43 మంది పార్లమెంట్‌లో మూడు పర్యాయాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేసిన వారు కాగా, 39 మంది ఇంతకు ముందు కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నారు. మంత్రి మండలిలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం లభించే విధంగా ఓబీసీ నుంచి 27 మంది, షెడ్యూల్డ్ కులాల నుంచి 10 మంది, షెడ్యూల్డ్ తెగల నుంచి ఐదుగురు కేంద్ర మంత్రులుగా ఎంపికయ్యారు.

# ముగిసిన ఎటెస్ పిజిసెట్ పరీక్ష

హైదరాబాద్, జూన్ 10 (జనంసాక్షి) : టీఎస్ పీజీఈసెట్ -2024 ప్రవేశ పరీక్ష విజయవంతంగా ముగిసింది. హైదరాబాద్, వరంగల్‌లో ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించారు. ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మ్, ఎం ఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మ్ డీ కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం ఈ పరీక్ష నిర్వహించినట్లు కన్వీనర్ పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్షను రెండు సెషన్లలో నిర్వహించారు. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు నిర్వహించిన సెషన్‌లో జియో ఇంజినీరింగ్ అండ్ జియో ఇన్ఫర్మెటిక్స్, ఫార్మసీ కోర్సులకు ప్రవేశ పరీక్ష జరిగింది. ఈ సెషన్‌లో 7,461 మంది అభ్యర్థులకు గానూ 7179 మంది హాజరయ్యారు. 96.22 శాతం మంది పరీక్ష రాశారు. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు నిర్వహించిన రెండో సెషన్‌లో సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ టెక్నాలజీ, ఏరోస్పేస్ ఇంజినీరింగ్ వంటి కోర్సులకు ప్రవేశ పరీక్ష జరిగింది. ఈ సెషన్‌కు 5477 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 4898 మంది హాజరయ్యారు. 89.43 శాతం మంది పరీక్ష రాశారు.

# సజావుగా ధాన్యం కొనుగోళ్లు

- గతం కన్నా మిన్నగా సేకరణ
- హరీష్ రావు పనీపాటలేక విమర్శలు
- మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



హైదరాబాద్, జూన్10 (జనంసాక్షి) : ధాన్యం కొనుగోళ్లలో రేవంత్ ప్రభుత్వం కొత్త రికార్డు సాధించిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. గతాన్ని మించి ధాన్యం కొనుగోళ్లు జరిగాయని అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావుకు పనీపాట లేలని.. అందుకే ప్రభుత్వంపై లేని పోని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సొంత పార్టీలో ఉనికి కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పరిస్థితి ఎందుకు ఇలా అయిందోనని హరీష్ తన మామని నిలదీయాలన్నారు. గాయిగాయి చేయడం హరీష్ మానుకోవాలని హితవు పలికారు. సోమవారం అసెంబ్లీ మీడియా హాల్లో ఆది శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో లబ్ది కోసమే హరీష్ రాజీనామా డ్రామా చేశారని విమర్శలు చేశారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు హరీష్‌కి లేదని చెప్పారు. పనికిమాలిన విషయాలు మానేసి లోక్‌సభ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయిన అంశంపై కేటీఆర్, హరీష్ చర్చించుకోవాలన్నారు. పదవి ఉండాలి, ప్రజల్లో సానుభూతి ఉండాలనే హరీష్ ఆరాటపపడుతున్నారని అన్నారు. తమ ప్రభుత్వంలో 69 లక్షల మంది రైతులకు రైతు బంధు ఇచ్చామని స్పష్టం చేశారు. తన మామ సీఎంగా ఉన్నప్పుడు రైతుబంధు ఎప్పుడు ఇచ్చారో హరీష్ చెప్పాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వెంచర్లకు, కొండలు, గుట్టలకు రైతుబంధు ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. ఆగస్టు 15వ తేదీన మాజీ ఎమ్మెల్యే కావడానికి హరీష్ మానసికంగా సిద్ధంగా ఉండాలని ఆది శ్రీనివాస్ సవాల్ విసిరారు.


# చంద్రబాబు ప్రమాణానికి మోడీ రాక

- స్పష్టత ఇచ్చిన ప్రధాని కార్యాలయం
- అమిత్ షా సహా పలువురు మంత్రులు, సిఎంలు కూడా

అమరావతి, జూన్ 10 (జనంసాక్షి) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 12వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తున్న క్రమంలో ప్రధాని మోడీ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం స్పష్టత ఇచ్చింది. ఈ ప్రమాణ స్వీకారానికి దేశంలోని పలు రంగాలకు చెందిన ప్రముఖులు వస్తున్నట్లు సమాచారం. సీఎం ప్రమాణ స్వీకారానికి సంబంధించి గన్నవరం దగ్గరలోని కేసరపల్లిలో శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఏర్పాట్లను ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెంన్నాయుడు పరిశీలిస్తున్నారు. అయితే చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరవుతారా లేదా అనేది సస్పెన్స్‌గా ఉంది. ఈ సస్పెన్స్‌కు పీఎంఓ తెరదించింది. ప్రధాని మోదీ ఈ కార్యక్రమానికి హాజరవుతారని పీఎంఓ క్లారిటీ ఇచ్చింది. ప్రమాణ స్వీకారానికి మోదీ వస్తున్నారని ఏపీ ప్రభుత్వానికి పీఎంఓ సమాచారం ఇచ్చింది. మాజీ హోంమంత్రి అమిత్ షా కూడా వస్తున్నట్టు చంద్రబాబు పేషీకి అధికారులు సమాచారం ఇచ్చారు. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల హాజరుపై చంద్రబాబు పేషీలోని ఆరా తీస్తునారు. పలువురు కేంద్ర మంత్రులు కూడా ప్రమాణ స్వీకారానికి వస్తామని చంద్రబాబుకు చెప్పినట్టు సమాచారం. గన్నవరం ఎయిర్ పోర్టులో మొత్తం 12 హెలి ప్యాడ్లకు ఏర్పాట్లు చేశారు. ప్రధాని విమానంతో పాటు ఇతరుల విమానాల కోసం కూడా ఎయిర్ పోర్టు ఆథారిటి ఆఫ్ ఇండియా ఏర్పాట్లు చేసింది. వర్షాకాలం కావడంతో ఏర్పాట్లలో జాగ్రత్తగా ఉండాలని సీఎస్ నీరబ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఎయిర్ పోర్టు నుంచి ప్రమాణ స్వీకారోత్సవ వేదికకు వీఐపీల కాన్వాయి వెళ్లే దారిలో పటిష్ట బందోభస్తు ఏర్పాటు చేశారు. ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రమాణ స్వీకార ఏర్పాట్లు, ప్రధాని భద్రత, తదితర విషయాలపై సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ కీలక ఆదేశాలు జారీ చేశారు.

# కేశినేని రాజకీయ సన్యాసం

- రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటన



విజయవాడ, జూన్10 (జనంసాక్షి) : విజయవాడ మాజీ ఎంపీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ట్విట్టర్ లో ప్రకటించారు. రెండుసార్లు ఎంపీగా అవకాశం ఇచ్చిన విజయవాడ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ అభివృద్ధికి ఎంతో కృషి చేశానన్నారు. అయితే ప్రత్యక్ష రాజకీయాల్లో లేకపోయినా విజయవాడను అభివృద్ధి చేసేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. మొన్నటి ఎన్నికల్లో వైకాపా తరఫున పోటీచేసి ఓడిపోయిన కేశినేని నాని రాజకీయ సన్యాసం తీసుకున్నారు. అయితే గతంలో విజయవాడ చరిత్రను పరిశీలిస్తే.. ఎంపీ గా ఓడిపోయిన నేతలు రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఏపీ ఎన్నికల ఫలితాల తరువాత రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని రాజకీయాల నుంచి తప్పుకున్నారు. రాజకీయాలకు రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియా ఎక్స్ ద్వారా ప్రకటించారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా విజయవాడ స్థానం నుంచి పోటీ చేసిన కేశినేని నాని ఓడిపోయారు. టీడీపీ నుంచి బరిలోకి దిగిన సోదరుడు కేశినేని చిన్ని 2 లక్షల 82 వేల 85 ఓట్ల తేడాతో కేశినాని నానిపై ఘన విజయం సాధించారు. టీడీపీ నుంచి రెండు పర్యాయాలు టీడీపీ పార్టీ నుంచి విజయవాడ ఎంపీగా కేశినాని నాని గెలుపొందారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ముందు అప్పటి అధికార పార్టీ వైసీపీలో చేరారు. సిట్టింగ్ ఎంపీకి వైసీపీ విజయవాడ లోక్‌సభ టికెట్ ఇచ్చింది. కానీ రాష్ట్రవ్యాప్తంగా కూటమి హవా కొనసాగడంతో కేశినాని నాని ఎన్నికల్లో ఓటమి చెందారు.

# రాజమండ్రి వద్ద పెరుగుతున్న గోదావరి

- శ్రీశైలంలోకి వచ్చి చేరుతున్న వరద



రాజమండ్రి, జూన్10 (జనంసాక్షి) : రాజమండ్రి వద్ద గోదావరిలో క్రమేపీ నీటిమట్టం పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలోకి నీరు చేరడంతో నీటిమట్టం పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద 13.79 మీటర్లకు నీటిమట్టం చేరింది. గోదావరి డెల్టాలోని మూడు కాలువలకు బ్యారేజ్ నుండి 8వేల క్యూసెక్కుల సాగు నీరు విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టాకు 2 వేల 500, పశ్చిమ డెల్టాకు 4 వేలు, మధ్య డెల్టాకు 15 వందల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఎగువ ప్రాంతాల్లో నుండి వస్తున్న నీరు వ్యవసాయ అవసరాల కోసం కాలువలకు విడుదల చేస్తున్నారు. దీనితో బ్యారేజ్ నుండి సముద్రంలోకి ఒక చుక్క నీరు వదలడం లేదు. సాగునీరు వస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు తెలుగు రాష్ట్రాల్లోని ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి చేరుతోంది. గోదావరితో పాటు కృష్ణా నదిలోనూ వరద పెరుగుతోంది. టీవల కురిసిన వర్షాల వల్ల జలాశయాలకు వరద నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయానికి వరద నీరు స్వల్పంగా ప్రారంభమైంది. ఎగువ పరివాహక ప్రాంతమైన సుంకేసుల జలాశయం నుంచి 4,052 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతోంది. వర్షాల వల్ల ఎగువ ప్రాంతాల నుంచి సుంకేసుల జలాశయంలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండగా.. ఆ నీటిని శ్రీశైలం జలాశయంలోకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయాని ఇన్‌ఫ్లోలో 4,052 క్యూసెక్కులు ఉండగా.. దిగువగా నీటిని విడుదల చేయడం లేదు. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. సోమవారం ఉదయం 6 గంటల సమయానికి 809 అడుగులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 33.7180 టీఎంసీలుగా నమోదైంది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370